ninadam.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

సోమవారం 15.09.2025

సంపుటి : 21 సంచిక : 361

పేజీలు : 12 + 24 వెల : రూ. 6/-

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని

## కేంద్రమే నిర్వహిస్తోంది

కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

ఏర్పాట్లు పరిశీలించిన రాష్ట్ర భాజపా నేతలు

2

హైదరాబాద్‌లో

## భయంకర వర్షం



అస్సాంలో

## భూకంపం

ఉత్తర బెంగాల్, భూటాన్‌లో ప్రకంపనలు



2

ప్రాణం తీసిన

## యూరియా

రోడ్డు ప్రమాదంలో రైతు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు



**మహబూబాబాద్, (నినాదం):** రోడ్డు ప్రమాదంలో ఓ రైతు మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన మహబూబాబాద్ జిల్లాలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. దుబ్బగూడంకు చెందిన ధారావత్ బానోతు లాల్య, వీరన్న యూరియా టోకెన్ల కోసం బొద్దిగొండకు ద్విచక్ర వాహనంపై ➤ 2వ పేజిలో..

# విధేయతత్వం... 'బొమ్మ' వ్యక్తిత్వం





- క్రమశిక్షణకు మారుపేరు
- అంకితభావంలో ఆయనకెవరు సరిరారు
- సమన్వయంలో వారధి
- తెలంగాణ కాంగ్రెస్‌కు సారధి
- కార్యకర్త నుండి పార్టీచీఫ్ స్థాయికి మహేశ్ కుమార్ గౌడ్

*నమ్మకమైన నాయకత్వానికి ఆయనే కేరాఫ్. నిబద్ధతకు నిదర్శనం, పట్టుదలకు తానే ప్రతిరూపం. పనిచేసే పార్టీ దైవంగా, క్రమశిక్షణ, అంకితభావం పునికిపుచ్చుకున్న సైనికుడాయన. ఇచ్చిన బాధ్య తను దీక్షాదక్షతతో నిర్వర్తించి పెద్దల మన్ననలు పొందిన విధేయుడు. అతితక్కువ కాలంలో పార్టీని బలోపేతం చేయడంలో, కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో పాటు, ప్రజల్ని నేరుగా కలవడంలో ఆయన వ్యవహరించిన తీరు ఎంతో అభినందనీయం. అతి సామాన్య కార్యకర్తనుండి పార్టీ చీఫ్ స్థాయికి ఎదిగిన వ్యక్తి. ఆయనే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్. ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా ఆయన పొలిటికల్ ప్రయాణంపై నినాదం ప్రత్యేక కథనం...*

కబిర్ కౌషల్, శేరిలింగంపల్లి ప్రతినిధి(నినాదం):

**బాల్యం, కుటుంబం...**

1966 మే 24న నిజామాబాద్ జిల్లా, భీంఘల్ మండలంలోని రహ్మత్‌నగర్ గ్రామంలో బొమ్మ గంగాధర్ గౌడ్, మన్నమ్మ దంపతులకు మహేష్ కుమార్ జన్మించారు. గ్రామీణ వాతావరణంలో పెరిగిన ఆయన చిన్ననాటి నుండే ప్రజల సమస్యల పట్ల సానుభూతి, సేవాభావం పెంచుకున్నారు. ఈ విలువలే ఆయన రాజకీయ జీవితానికి పునాది అయ్యాయి.

**విద్యార్థి దశలో రాజకీయ ప్రవేశం...**

1990వ దశకంలో విద్యార్థి రాజకీయాల ద్వారా రాజకీయ రంగంలోకి అడుగుపెట్టిన మహేశ్ కుమార్ గౌడ్, నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ ఎస్ యుఐ) లో కీలక స్థానాలను నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఆయన స్ఫూర్తిదాయక నాయకత్వం పార్టీకి బలాన్ని ఇచ్చింది.

**కాంగ్రెస్‌లో ఎదుగుదల...**

ఎన్ఎస్‌యుఐ నుండి కాంగ్రెస్ పార్టీలో విస్తృత స్థాయిలో పనిచేస్తూ, ఆయన పిసిసి కార్యదర్శి, ప్రధాన కార్యదర్శి, వర్కింగ్ ప్రెసిడెంట్ వంటి పదవులను చేపట్టారు. ప్రతి స్థాయిలోనూ క్రమశిక్షణ, బాధ్యత, నిబద్ధతతో పని చేసి, సహచర నాయకుల విశ్వాసాన్ని సంపాదించారు. చివరికి,టిపిసిసి అధ్యక్షుడిగా ఎంపిక కావడం ఆయనకు దక్కిన గొప్ప గుర్తింపు.

**పార్టీ చీఫ్‌గా ఏడాదికాలం...**

2024లో బాధ్యతలు చేపట్టినప్పుడు కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఒక కీలక సమయం. ఆ సమయంలో ఆయన ప్రధానంగా పార్టీకి గ్రాస్రూట్ స్థాయిలో బలం చేకూర్చడం, వర్గాల మధ్య ఐక్యతను నెలకొల్పడం, వెనుకబడిన వర్గాల సమస్యలను ప్రాధాన్యతగా తీసు కోవడం, సామాజిక న్యాయాన్ని ప్రోత్సహించడం, పాదయాత్రలు, ప్రజాసమా వేశాలు, వీరులను, స్వతంత్ర సమరయోధులను, పార్టీకి ఎనలేని సేవలందించి అమరులైన శ్రేణులను స్మరించే కార్యక్రమాల ద్వారా ప్రజలతో నేరుగా కలవడం వంటి విషయాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వీటన్నిటి ద్వారా ఏఐసిసి పెద్దల ప్రశంసలను అందుకున్నారు. ➤ 2వ పేజిలో..




టిపిసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ అభిప్రాయం ప్రకారం, ఇది కేవలం అధికార పోరాటం కాదు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ప్రపంచానికి ఆదర్శ దేశంగా నిలపడం ప్రధాన ఉద్దేశ్యం. ఈ మహత్తర లక్ష్యాన్ని సాధించగల దూరదృష్టి, సామర్థ్యం, శక్తి కేవలం కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉంది అని ఆయన నమ్మకం.

**కౌసల్ సమీర్:** చైర్మన్, అఖిల భారత అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కేకేసి)తెలంగాణ

## అమానుషం....

కొడుకును చంపేసి మూట కట్టి మూసీలో పడేసిన తండ్రి



**మహేశ్వరం (నినాదం):** అనారోగ్యంతో ఉన్న కొడుకుకు వైద్యం చేయించాల్సిన తండ్రే అతని పాలిట కాలయము డయ్యాడు. కన్నపాశాన్ని మరచి దారుణంగా చంపి.. మూటగట్టి మూసీ నదిలో పడేశాడు. హైదరాబాద్ నగరంలోని పాతబస్తీ - బండ్లగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది ఈ దారుణ ఘటన.

2

## మరో పోరాటం తప్పదు

- 13 లక్షల విద్యార్థుల భవిష్యత్ అగమ్య గోచరంగా మారింది
- రెండేళ్లుగా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి
- కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి వచ్చినా ఈ ప్రభుత్వానికి సిగ్గులేదు
- సీఎం రేవంత్ రెడ్డికి మాజీ మంత్రి, నేత హరీశ్‌రావు వార్నింగ్



**హైదరాబాద్, (నినాదం):** రెండేళ్లుగా రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని విద్యాసంస్థల యాజమాన్యాలు మొత్తుకుం టున్నా రేవంత్ సర్కా రు మొద్దు నిద్ర నటిస్తుండటం సిగ్గుచేటు అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు విమర్శించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై పోరుబాట అంటూ పీడీఎస్‌యూ రూపొందించిన బిగ్‌డిబేట్ పోస్టర్‌ను హైదరాబాద్‌లోని తన నివాసంలో హరీశ్‌రావు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ➤ 2వ పేజిలో..

## వలసలకు వ్యతిరేకంగా లండన్‌లో నిరసన

పోరాడకపోతే చావు తప్పదంటూ ఎలాన్ మస్క్ వార్నింగ్



**హైదరాబాద్, (నినాదం):** వలసలకు వ్యతిరేకంగా లండన్‌లో తాజాగా జరిగిన భారీ ర్యాలీలో వర్చువల్‌గా ప్రసంగించిన టెక్ ఆంత్రప్రెన్యూర్ ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరగబడి పోరాడకపోతే మరణం తప్పదని ర్యాలీకి వచ్చిన వారిని ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. యునైట్ ది కింగ్‌డమ్ ➤ 2వ పేజిలో..

రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్

## భాగస్వాములు కావాలి



- మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ ఆర్థికాభివృద్ధి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించారు
- ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, మోక్షగుండం విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకోవాలి
- మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదే: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- జూబ్లీహిల్స్‌లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : సీఎం

**హైదరాబాద్, (నినాదం) :** తమ మేధోశక్తితో మానవ మనుగడకు ఎన్నో ఫలాలను అందించిన ఘనత ఇంజనీర్లదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమవారం ఇంజనీర్స్ డే సందర్భంగా దేశాభివృద్ధిలో కీలక ➤ 2వ పేజిలో..



2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద

## ఆర్థిక వ్యవస్థగా భారత్

మంత్రి సత్యకుమార్

**అమరావతి, నినాదం:**ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2030 నాటికి భారత్ ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆదివారం విశాఖపట్నంలో ➤ 5వ పేజిలో..

## ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?



భారత్, పాక్ మ్యాచ్‌పై అసదుద్దీన్ ఆగ్రహం

**హైదరాబాద్,(నినాదం):** ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది ప్రాణాల కంటే డబ్బు విలువైనదా? అని ప్రశ్నించారు. పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడటానికి భారత్ జట్టును ➤ 2వ పేజిలో..

మా కుమారుడిది

## ముమ్మాటికీ హత్యే..!

- పక్కా స్కెచ్‌తోనే చెన్నై తీసుకెళ్లి హతమార్చారు.. ➤ 5 లో..
- ప్రేమించాడని నెపంతోనే యువతి కుటుంబ సభ్యులు ఘాతుకం
- తమ కుమారుడి మృతిపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలి
- మృతుడు నవీన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల డిమాండ్

వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో

## రాజకీయ విభేదాలు

ఆమెలా పూటకో పార్టీ మారితే 5సార్లు ఎమ్మెల్యే అయ్యేవాడిని : నాయిని ధ్వజం

నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టం కొద్దీ ఎమ్మెల్యేగా గెలిచారు : మంత్రి కొండా



**వరంగల్ (నినాదం):**వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో రాజకీయ విభేదాలు భగ్గుమంటున్నాయి. మంత్రి కొండా సురేఖ, తూర్పు నియోజక వర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య మొదలైన మాటల యుద్ధం రోజురోజుకీ ముదురుతోంది. అదృష్టం కొద్దీ నాయిని రాజేందర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచారని కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలపై ఆయన మండిపడ్డారు. కొండా సురేఖలా పూటకో పార్టీ మారితే నేను కూడా ఐదు సార్లు ఎమ్మెల్యే అయ్యేవాడినని సెటైర్లు వేశారు. ఈ మేరకు ఒక వీడియోను రిలీజ్ చేశారు. ➤ 2వ పేజిలో..

తిరుపతిలో అత్యాధునిక

## బస్ స్టేషన్ నిర్మాణం

ప్రణాళికలు సిద్ధం చేయాలి :ఏపీ సీఎం చంద్రబాబు



**అమరావతి, (నినాదం):**రాష్ట్రంలో అన్ని బస్‌స్టేషన్లు ఆధునికీకరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఏపీ సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. రోజురోజుకు పెరుగుతోన్న యాత్రికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని తిరుపతిలో అత్యాధునిక బస్‌స్టేషన్ నిర్మించాలని ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో ఆకట్టుకునేలా ఉండాలని, భవిష్యత్‌లో అన్నీ ఎలక్ట్రిక్ బస్సులే నడపనున్న నేపథ్యంలో ప్రతి బస్సుకు ఛార్జింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. దీనికి మొత్తం 5 మోడల్స్‌ను చంద్రబాబు పరిశీలించారు. వీటిని మరింత అభివృద్ధి చేసేందుకు స్టేక్ హోల్డర్లతో సమావేశం నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉండవల్లి క్యాంపు కార్యాలయంలో నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, ఏపీఎస్ఆర్టీసీ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. తిరుపతిలో నూతనంగా నిర్మించే బస్ స్టేషన్‌లో సుమారు 150 బస్సులు ఒకేసారి నిలిపి ఉంచేలా బస్ బే ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. హెలిప్యాడ్ సౌకర్యంతోపాటు రోప్ వే, కమర్షియల్ కాంప్లెక్స్‌లు, మాల్స్, మల్టీప్లెక్స్‌లతో డిజైన్లు రూపొందించాలన్నారు. రెండు బస్ ఎంట్రీలు, ఎగ్జిట్ వేలు ఏర్పాటు చేయాలని చెప్పారు. సోలార్ రూఫ్ టాప్‌తో సొంత విద్యుత్ అవసరాలను తీర్చుకునేలా చూడాలన్నారు. మొత్తం 13 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించతలపెట్టిన ఈ బస్ స్టేషన్ కనీసం లక్ష మంది యాత్రికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా నిర్మాణం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

## కోల్‌కతా చేరిన మోదీ

కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్‌ను ప్రారంభించనున్న ప్రధాని



**కోల్‌కతా:**మిజోరం, మణిపూర్, అస్సాంలో రెండ్రోజుల పర్యటన ముగించుకున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆదివారం రాత్రి కోల్‌కతా చేరుకున్నారు. ఆయనకు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. కోల్‌కతాలో రెండ్రోజుల పాటు 2

## చంద్రబాబుకు మోసం వెన్నతో పెట్టిన విద్య



మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి

**తాడేపల్లి, నినాదం:** వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ పనులను ప్రారంభిస్తే.. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయంపై మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేసారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ చంద్రబాబుకి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను మో సం చేస్తూ వాళ్ల ఆశలపై నీళ్లు చల్లుతూనే ఉన్నా దని మండిపడ్డారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు, మంత్రులు చెబుతున్న అబద్దాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలు, మేధావులు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సామాజిక బాధ్యతగా ➤ 5 లో..

# అమానుషం...

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహమ్మద్ అక్బర్ అనే వ్యక్తి తన భార్య సనాబేగం, ఇద్దరు కొడుకులతో బండ్లగూడలోని నూరి నగర్లో నివాసం ఉంటున్నాడు. చిన్నకొడుకు అనాస్ అనారోగ్యంతో బాధపడుతుండగా.. కొంతకాలంగా నీలోఫర్ లో వైద్యం చేయిస్తున్నారు. భార్యభర్తల మధ్య తరచూ కొడుకు అనారోగ్యం గురించి గొడవలు జరుగుతుండేవి. పండ్ల వ్యాపారం చేస్తున్న అక్బర్ సెప్టెంబర్ 12న బాలుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తీసుకెళ్లాడు. అదేరోజు రాత్రి భార్య నైట్ డ్యూటీకి వెళ్లగా.. అక్బర్ తన కొడుకుని దిండుపెట్టి ఊపిరాడకుండా చేసి చంపేశాడు. అనంతరం ఒక సంచిలో మృతదేహాన్ని కుక్కి.. బైక్ పై తీసుకెళ్లి నయాపూల్ బ్రిడ్జి పైనుంచి మూసీనదిలో విసిరేశాడు. శనివారం ఉదయం ఇంటికొచ్చిన భార్య చిన్నకొడుకు కనిపించకపోవడంతో కంగారు పడింది. చుట్టుపక్కల ఉన్న బంధువులకు విషయం తెలియగా పిల్లాడి ఆచూకీ కోసం వెతికారు. ఎక్కడా జాడ తెలియకపోవడంతో అక్బర్ పై అనుమానంతో నిలదీశారు. పోలీసులకు కంప్లైంట్ ఇవ్వగా.. తమదైన శైలిలో అక్బర్ ను విచారించారు. కొడుకును చంపి మూసీనదిలో విసిరేసినట్లు చెప్పడంతో హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది మూసీలో గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అక్బర్ ను అరెస్ట్ చేశారు. అనారోగ్యంతో ఉన్న కొడుకుని వైద్యం చేయించి కాపాడుకోవాల్సిందిపోయి ఇంతటి దారుణానికి పాల్పడుతాడా అంటూ.. అక్బర్ ను బంధువులు తిట్టిపోస్తున్నారు.

# ప్రాణం తీసిన యూరియా

బయలుదేరారు. ఈ క్రమంలో గూడూరు నుంచి మహబూబాబాద్‌కు వెళ్లే జాతీయ రహదారిపై జగన్ నాయకుల గూడెం స్టేజి వద్ద బొలేరో వాహనం ఢీ కొట్టడంతో లాల్య అక్కడికక్కడే మృతి చెందగా వెంకన్నకు తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రుడిని హాస్పిటల్‌కు తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివారలు తెలియాల్సి ఉంది.

# అస్సాంలో భూకంపం

**గౌహతి, (నినాదం):** అస్సాంలో భూకంపం సంభవించింది. ఆదివారం సాయంత్రం 4:41 గంటలకు 5.8 తీవ్రతతో భూమి కంపించింది. రాజధాని గౌహతిపైనా ప్రభావం చూపింది. దీంతో భవనాల్లో నిసించే జనం భయంతో బయటకు పరుగులుతీశారు. అస్సాంలోని ఉదల్గురి జిల్లాలో భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం ఏర్పడినట్లు చెప్పారు. గౌహతితోపాటు ఉత్తర బెంగాల్, భూటాన్‌లో భూ ప్రకంపనలు సంభవించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం నమోదు కాలేదని తెలిపారు. కాగా, దేశంలో తరచుగా భూకంపాలు సంభవించే ప్రాంతాల్లో అస్సాం కూడా ఉన్నది. యురేషియన్ ప్లేట్ కింద భారత ప్లేట్ కలయిక వల్ల ఘర్షణ సంభవించే ప్రమాద జోన్ 5లో ఇది ఉన్నది. సెప్టెంబర్ 2న కూడా అస్సాంలోని సోనిత్‌పూర్‌లో 3.5 తీవ్రతతో భూకంపం సంభవించింది.

### వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో

# రాజకీయ విభేదాలు

మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మధ్య భద్రకాళి ఆలయ పాలకమండలి కమిటీ చిచ్చు రేపింది. ఈ నేపథ్యంలో కొండా సురేఖ వ్యవహార శైలిపై నాయిని రాజేందర్ రెడ్డి మండిపడ్డారు. తాము ఏది చేసినా నడుస్తోందని కొండా సురేఖ అనుకుంటున్నారని ధ్వజమెత్తారు. స్థానిక ఎమ్మెల్యేకు సమాచారం ఇవ్వకుండా భద్రకాళి ఆలయ పాలకమండలిని ఎలా నియమిస్తారని ప్రశ్నించారు. దేవాదాయ శాఖకు మంత్రి అయినంత మాత్రాన ఏదైనా చేయొచ్చా అని నిలదీశారు. అయినా నా నియోజకవర్గంలో ఆమె పెత్తనమేంటని అని ప్రశ్నించారు. మంత్రి కొండా సురేఖ ఇదే పద్ధతి అవలంబిస్తే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. అంతా మంత్రి చేశాక స్థానికంగా తాను ఉన్నది దేనికని, తన ఓపికకు పరీక్ష పెట్టవద్దని హెచ్చరించారు. ఈ విషయంలో కొండా సురేఖపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్‌కు ఫిర్యాదు చేశారు. నాయిని వ్యాఖ్యలపై కొండా సురేఖ కూడా అంతే ఘాటుగా స్పందించారు. పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిపై సంచలన వ్యాఖ్యలు చేశారు. నాయిని రాజేందర్ రెడ్డి అదృష్టం కొద్దీ ఎమ్మెల్యేగా గెలిచారని అన్నారు. నాయిని రాజేందర్ రెడ్డిపై తాను వ్యాఖ్యలు చేయదలచుకోలేదని వ్యాఖ్యానించారు. అయినా తనకన్నా ముందు ఎమ్మెల్యే కావాలనుకున్న వ్యక్తి ఇప్పుడు అయ్యాడని విమర్శించారు. దేవాదాయ శాఖ మంత్రి హోదాలో గుడిలో ఇద్దరు ధర్మకర్తలను భర్తీ చేసే స్వేచ్ఛ తనకు లేకపోవడం బాధాకరమని అన్నారు. ఆ భర్తీ చేసిన పోస్టులు కూడా అధిష్ఠానం పంపించిన పేర్లే అని ఆమె వివరించారు. నాయిని రాజేందర్ రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలోనే నాయిని మరోసారి కొండా సురేఖపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇలా ఇద్దరి మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది.

# ప్రాణాల కంటే డబ్బు విలువైనదా?

అనుమతించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం ఒక కార్యక్రమంలో పాల్గొన్న అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రదాడిలో జరిగిన ప్రాణ నష్టం కంటే ఆర్థిక లాభాలు ముఖ్యమా? అని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. 'అస్సాం ముఖ్యమంత్రి, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి, మిగతా వారందరికీ (బీజేపీ నేతలకు) నా ప్రశ్న ఏమంటే, పహల్గామ్‌లో 26 మంది పౌరులను మతం అడిగి కాల్చి చంపిన పాకిస్థాన్‌తో క్రికెట్ మ్యాచ్ ఆడ కుండా తిరస్కరించే అధికారం మీకు లేదా?' అని నిలదీశారు. కాగా, పహ ల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ మ్యాచ్ ద్వారా సంపాదించిన డబ్బు విలువైనదా? అని అసదుద్దీన్ ఒవైసీ ప్రశ్నించారు. 'ప్రధానమంత్రిని మేం అడుగుతున్నాం. రక్తం, నీరు కలిసి ప్రవహించలేవని, ఉగ్రవాదం, చర్చలు కలిసి జరుగవని మీరు చెప్పారు. ఒక క్రికెట్ మ్యాచ్ నుంచి బీసీసీఐకి ఎంత డబ్బు వస్తుంది. రూ. 2000 కోట్లా, రూ. 3000 కోట్లా? మన 26 మంది పౌరుల ప్రాణాల కంటే ఈ డబ్బు విలువ ఎక్కువా?' అని నిలదీశారు. 26 మంది బాధిత కుటుంబాల వెంట తాము నిన్న ఉన్నామని, రేపు కూడా ఉంటామని అన్నారు.

# హైదరాబాద్‌లో భయంకర వర్షం

**హైదరాబాద్, (నినాదం) :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో భయంకరమైన వర్షం కురిసింది. ఆదివారం రాత్రి కురిసిన కుండపోత వర్షానికి నగరం అతలాకుతలమైంది. నగరంలోని పలు ప్రాం తాలు జలమయం అయ్యాయి. రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోయాయి. పలు చోట్ల భారీగా ట్రాఫిక్‌జామ్ ఏర్పడింది. షేక్‌పేట, మణికొండ, నార్సింగి, గచ్చి బౌలి, నానక్‌రామ్‌గూడ, రాయ్‌దుర్గ్, టోలీచౌకీ, మెహిదీపట్నం, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, శేరిలిం గంపల్లి, నాంపల్లి, అబిడ్స్, గోషామహల్, కూకట్‌పల్లి, అమీర్‌పేట్, సనత్‌నగర్, మాదాపూర్, హైటెక్‌సిటీ, బేగంపేట్, సికింద్రాబాద్, తార్నాక, రాంనగర్, నాచారం, అంబర్‌పేట్, దిల్‌సుఖ్‌నగర్, ఎల్‌బీనగర్, హయత్‌నగర్, సంతోష్ నగర్, చార్మినార్, ఉప్పుగూడ, జియగూడతో పాటు తదితర ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. రాత్రి 8 గంటల వరకు అందించిన సమాచారం మేరకు మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్‌లో 5.53 సె.మీ., నేరేడ్‌మెట్‌లో 5, బండ్లగూడలో 4.75, మల్లాపూర్‌లో 4.2, నాచారంలో 4.13, ఉప్పల్ చిలుకానగర్‌లో 3.85 సె.మీ. వర్షపాతం నమోదైంది.

### రాష్ట్ర అభివృద్ధిలో ఇంజనీర్స్

# భాగస్వాములు కావాలి



పాత్ర పోషిస్తున్న ఇంజనీర్లందరికీ రేవంత్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినమైన (సోమవారం)సెప్టెంబర్ 15ను పురస్కరించుకొని, ఆయన జ్ఞాపకార్థం ఇంజనీర్స్ డే జరుపుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. మోక్షగుండం విశ్వేశ్వరయ్య దేశ ఆర్థికాభి వృద్ధి, భారతావని ప్రగతికి బలమైన పునాదులు నిర్మించారని సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. విశ్వేశ్వరయ్య ఇంజినీరుగా, దార్శనికుడిగా, విద్యాప్రదాతగా, నిపుణుడిగా, పారిశ్రామిక ప్రగతి చోదకుడిగా ప్రత్యేకతను చాటారన్నారు. అత్యుత్తమ ఇంజనీరింగ్ సాంకేతికతతో వివిధ రంగాలలో ఆయన చేసిన కృషి భారతదేశ ఇంజనీరింగ్ రంగానికి ఆదర్శంగా నిలిచాయని సీఎం చెప్పారు. మూసీ వరదల నుంచి హైదరాబాద్ నగరాన్ని రక్షించేందుకు జల నియంత్రణ ప్రణాళికలు రూపొందించారని గుర్తు చేశారు. ఇంకా ఎన్నో గొప్ప నిర్మాణాలు చేపట్టటంలో ప్రత్యేక చొరవ చూపించారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఇంజనీరింగ్ విద్యార్థులు, సాంకేతిక నిపుణులు, పరిశోధకులందరూ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఆయన స్ఫూర్తితో రాష్ట్రాభివృద్ధిలో ఇంజనీర్స్ తమ వంతు పాత్ర పోషించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని డివిజన్ల ఇన్‌ఛార్జిలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నిక గెలుపు కోసం క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై ఆయన చర్చించారు. పార్టీ అభ్యర్థి విజయం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని సీఎం సూచించారు. పోలింగ్ బూత్‌ల వారీగా ప్రచార ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. "నియోజకవర్గంలో సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందన్న భరోసా కల్పించాలి. కాంగ్రెస్‌తోనే జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతుంది. అభ్యర్థి ఎంపిక విషయం ఏఐసీసీ చూసుకుంటుంది. పార్టీ గెలుపు కోసం పనిచేయాల్సిన గురుతర బాధ్యత మీపైనే ఉంది. మీ పనితీరుతో పాటు క్షేత్రస్థాయి పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటున్నా. జూబ్లీహిల్స్‌లో పార్టీ గెలుపే లక్ష్యంగా సమన్వయంతో పనిచేయాలి" సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వర రావు, వివేక్ వెంకటస్వామి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

HINDUJA HOUSING FINANCE

**హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

హెడ్ ఆఫీస్: "నెం. 167-169", 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015.

**అనుబంధము-IV** **స్వాధీనత ప్రకటన** **(స్థిరాస్తి కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధన 2002లోని నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలు వినియోగించుకుంటూ **హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్)** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకముదారు దిగువ తెలిపిన రుణగ్రహీత(లు)/హామీదారు(లు)కు డిమాండ్ నోటీసును(లు) జారీచేసి, బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుంచి 60 రోజులలోపుగా తిరిగి చెల్లించమని వారిని కోరడమైనది. సదరు రుణగ్రహీత బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత(లు)కు/హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజానీకానికి తెలిజేయడమైనది. మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతకు సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8) నిబంధనలు గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. కావున ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌గా వారికి చెందవలసినబకాయి మొత్తం మరియు వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం | స్వాధీనతా తేది |
|---|---|---|---|
| 1 | **1. శ్రీమతి జయమ్మ పల్లెరుగయాల (రుణగ్రహీత),** నివాసం: ఇంటి నెం. 14-126, హరిజన బస్తి, కిష్టాపురం, హనుమాన్ దేవాలయం వెనుక, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, హైదరాబాద్, తెలంగాణ-501401. **రుణ ఖాతా నెం. AP/HDB/TRKP/A000000019.** | 20-05-2025 రూ. 8,03,160/- | 10-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ యొక్క హామ్లేట్ మున్సిపాలిటీ మరియు గ్రా॥ మరియు మం॥, కిష్టాపూర్ గ్రా॥లోని గ్రామ కంఠం వద్ద 149.96 చ॥గ॥ల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన ఆర్‌సిసి భవనము విస్తీర్ణము 650 చ॥అ॥లు గల ఇంటి నెం. 14-250/23 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఖాళీ ప్రదేశం, తూర్పు: మంజుల ఇల్లు, పడమర: 15'0 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 2 | **1. శ్రీ బాల స్వామి నాతి (రుణగ్రహీత), 2. శ్రీమతి రేణుక చీమకండ్ల (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: 4-142, గోకారం, వలిగొండ మం॥, రూరల్, వలిగొండ, తెలంగాణ, ఇండియా-508252. **రుణ ఖాతా నెం. AP/HDB/LBNG/A000000641.** | 20-05-2025 రూ. 8,56,164/- | 11-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** జె.పి.పి. యాదాద్రి భువనగిరి మరియు ఎం.పి.పి. వలిగొండ, జి.పి. గోకారం, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామన్నపేట, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మం॥, గోకారం గ్రా॥ వద్ద 210.00 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 175.56 చ॥మీ॥ల విస్తీర్ణములోని అసెస్‌మెంట్ నెం. 676 (ఇప్పుడు ఖాళీ ప్రదేశం ఆకారంలో ఉంది) మరియు ప్లాన్‌తో జతచేయబడిన శిథిలమైన ఇంటి నెం. 4-142 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: దేశపాక కిరణ్ ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: దేశపాక ముత్తయ్య ఇల్లు. | | |
| 3 | **1. శ్రీ రమేష్ మైతారి తండ్రి నర్సయ్య (రుణగ్రహీత), 2. శ్రీమతి విట్టా బాయి మైతారి (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 2-32, సిర్గాపూర్ గ్రా॥ & మం॥, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-502287. **రుణ ఖాతా నెం. AP/HDB/SGRD/A000000133.** | 24-02-2025 రూ. 7,98,735/- | 12-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** జిల్లా రిజిస్ట్రార్ సంగారెడ్డి మరియు ఎస్ఆర్ఓ నారాయణ్‌ఖేడ్ పరిధిలో, ఇండియా-502287, తెలంగాణ, నారాయణ్‌ఖేడ్, సంగారెడ్డి, సిర్గాపూర్ గ్రా॥ & మం॥ వద్ద బిల్టప్ ఏరియా (ఆర్.సి.సి.) 360 చ॥అ॥లు లేదా 40 చ॥గ॥లు లేదా 33.44 చ॥మీ॥లు, ఖాళీ ప్రదేశం ఏరియా 515 చ॥అ॥లు లేదా 57.22 చ॥గ॥లు లేదా 47.84 చ॥మీ॥లు మొత్తం ఏరియా విస్తీర్ణము 875 చ॥అ॥లు లేదా 97.22 చ॥గ॥లు లేదా 81.28 చ॥మీ॥లు గల ఇంటి నెం. 2-32 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: 3 అడుగుల సేరి & బి. రాములు ఇల్లు, తూర్పు: 3 అడుగుల సేరి & ఎం. రాజు ఇల్లు, పడమర: సిసి రోడ్డు. | | |
| 4 | **1. జున్నేరు బాల్‌రాజ్ (రుణగ్రహీత), 2. ఎం. జున్నారు నవీన (సహ-రుణగ్రహీత),** ఇరువురి నివాసం: ఇంటి నెం. 3-15/2, రాయిలాపూర్, గిమాపూర్, కె.వి. రంగారెడ్డి, రూరల్, రంగారెడ్డి, తెలంగాణ, ఇండియా-501401. **రుణ ఖాతా నెం. AP/HDB/SGRD/A000000113.** | 30-07-2024 రూ. 8,97,779/- | 10-09-2025 |
| | **సెక్యూర్డ్ ఆస్తి వివరణ (స్థిరాస్తి):** తెలంగాణ, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, మేడ్చల్ మం॥, రాయిలాపూర్ గ్రా॥ వద్ద 108 చ॥గ॥లు లేదా 90.30 చ॥మీ॥ల విస్తీర్ణము గల గ్రామకంఠం బిల్టప్ ఏరియా 969 చ॥అ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి రూఫ్ (జి+1) కలిగి ఇంటి నెం. 1-16/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కాలకుంట నర్సింహ ఇల్లు, దక్షిణం: పిట్ల నర్సింహ ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: వాటర్ ట్యాంకు. | | |

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేది: 15.09.2025, సం/- (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

# విధేయతత్వం...'బొమ్మ' వ్యక్తిత్వం



**విజయ రహస్యం...**

మహేశ్ కుమార్ గౌడ్ క్రమశిక్షణ, అంకితభావం, కట్టుబాటు" అనే విజయ మంత్రం ఆయన జీవితమంతా ఆచరణలో పెట్టిన విలువలు. ఇవే ఆయ నకు ప్రతి దశలో విజయాన్ని తెచ్చిపెట్టాయి. పార్టీ కార్యకర్తలు, సహచరులు ఆయనను ఇలాంటి లక్షణాలకే ఎక్కువగా గుర్తిస్తారు.

**సీఎం రేవంత్ రెడ్డితో జోడీ...**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పార్టీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ కలిసి కాంగ్రెస్ పార్టీకి బలమైన స్థిరత్వాన్ని తెచ్చారు. ఒకవైపు రేవంత్ రెడ్డి పాలనలో ఉత్సాహం, మరోవైపు గౌడ్ పార్టీ బలోపేత చర్యలు రెండూ కలిపి కాంగ్రెస్‌ను మరింత బలపరిచాయి. మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం దీనికి గొప్ప ఉదాహరణగా నిలిచింది.

**24/7 సేవాభావం...**

మహేశ్ కుమార్ గౌడ్ రాజకీయమంటే పదవులు కాదు, ప్రజల పట్ల సేవ. సమస్యలు వినడం, పరిష్కారం చూపించడం, సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొనడం, పల్లెల్లో ప్రజలతో మమేకం కావడం వంటి జీవన శైలి అనుసరించే వ్యక్తి. ఈ కారణంగానే ఆయనను పార్టీ కార్యకర్తలు ఎంతో అభిమా నంతో చూస్తారు.

**భవిష్యత్ దిశ...**

కాగా పార్టీ ఛీఫ్‌గా ఏడాది పూర్తయిన దరిమిలా తెలంగాణ కాంగ్రెస్‌ను మరింత బలపరిచే బాధ్యత ఆయన భుజాలపై ఉంది. గ్రామాల నుండి పట్టణాల వరకు పార్టీని వ్యాప్తి చేయడంలో ఆయన కృషి ప్రధాన పాత్ర పోషించనుంది. రహ్మత్‌నగర్ గ్రామం నుండి గాంధీభవన్ వరకు సాగిన ఆయన ప్రయాణం, విద్యార్థి నాయకునిగా మొదలైన పయనం,పార్టీ అధ్యక్ష పదవి వరకు చేరుకోవడం ఆయన నిబద్ధతకు నిదర్శనం.

**సఫలమైనసమన్వయం...**

జై బాపు, జై భీమ్,జై సంవిధాన్,సంవిధాన్ బచావో ర్యాలీ, జనహిత పాదయాత్ర మొదలగు ఈ కార్య క్రమాలు ఆయన విజయవంతమైన నిర్వహణా నైపుణ్యానికి మాత్రమే కాకుండా, పార్టీ కార్యకర్తల్లో ఐక్యత, ఉత్సాహం కలిగించే చారిత్రాత్మక క్షణాలుగా నిలిచాయి. ముఖ్యంగా జనహిత పాదయాత్రలో ప్రతి అడుగు ప్రజల సమస్యలను నేరుగా వినడమే కాకుండా, వాటి పరిష్కారం కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబాటును ప్రజల ముందుంచింది.

**ప్రధానలక్ష్యం...**

సామాజిక న్యాయం పట్ల కట్టుబాటు, తెలంగాణలో ఓబిసిల కోసం 42 శాతం రిజర్వేషన్ల అమలు చేయడంలో బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ కృషి ప్రశంసనీయం. వెనుకబడిన వర్గాల హక్కులు, అవకాశాలు, అభివృద్ధి కోసం ఆయన నిరంతరం పోరాడుతూ వచ్చారు. ఈ రిజర్వేషన్ అమలు కోసం కావాల్సిన అన్ని చర్యలను అత్యంత కృతనిశ్చయంతో చేపట్టారు. ప్రజల మద్దతు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఈ సంకల్పం ఖచ్చితంగా నెరవేరుతుందనేది ఆయన గాఢ విశ్వాసం. అదేవిధంగా మహేష్ కుమార్ నాయకత్వంలో తెలంగాణలో సామాజిక న్యాయ సాధన మరింత బలపడుతుందనే నమ్మకం ప్రజల్లోనూ పెరుగుతోంది. తెలంగాణే కాదు, దేశవ్యాప్తంగానూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాలని, దేశ రాజకీయాల్లో మళ్లీ కాంగ్రెస్ ఆధిపత్యం ఏర్పడి రాహుల్ గాంధీ భారత ప్రధానమంత్రిగా అవతరించాలని బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్ లక్ష్యంగా చేసుకున్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోనే భారత్ నిజమైన ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, సమానత్వం, అభివృద్ధి దిశగా ప్రయాణిస్తుందని, అందుకే తెలంగాణ నుండి కేంద్రం వరకు కాంగ్రెస్ పార్టీ బలపడాలని, ఆ దిశగా తాను ప్రతి క్షణం శ్రమిస్తానని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేస్తున్నారు.

# ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రమే నిర్వహిస్తోంది

**హైదరాబాద్, (నినాదం) :** హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫొటో ప్రదర్శనను తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత ఐదేళ్లుగా విమోచన దినోత్సవాన్ని కేంద్రం నిర్వహిస్తోందన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆనాడు ప్రజలు పోరాడారని గుర్తు చేశారు. రజాకార్ల హింసాకాండపై ప్రజలు తిరుగుబాటు చేశారు.. అప్పటి ప్రజల ఇబ్బందులు, పోరాటాలు తెలిపేలా ఫొటో ప్రదర్శన ఏర్పాటు చేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర సాంస్కృతికశాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఈనెల 17న ఉత్సవాలను అధికారికంగా నిర్వహించనున్నారు. ముఖ్య అతిథులుగా కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో పాటు పలువురు కేంద్ర మంత్రులు, మహారాష్ట్రకు చెందిన మంత్రులు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను రాష్ట్ర భాజపా నేతలు పరిశీలించారు.

# మరో పోరాటం తప్పదు

బీఈడీ, ఎంబీఏ, ఎంసీఏ, ఇంజినీరింగ్ విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 13 లక్షల విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిందని అన్నారు. సెమిస్టర్ పరీక్షలు కూడా వాయిదా వేసే పరిస్థితి వస్తుంటే విద్యాశాఖ మంత్రిగా కూడా ఉన్న ముఖ్యమంత్రి ఏం చేస్తున్నట్లు అని నిలదీశారు. సోమవారం నుంచి నిరసనలు, నిరాహార దీక్షలు, నిరవధిక బంద్‌లు చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ ఎందుకు నోరు మెదపడం లేదని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు నిలదీశారు. 'అల్లరి చేయొద్దు' అని ఆర్థిక మంత్రి సుద్దులు చెప్పినంత మాత్రాన యాజమాన్యాలు, విద్యార్థుల గోడు తీరదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, ఫీజు రీయింబర్స్ ఇవ్వడానికి లేని డబ్బులు ముఖ్యమంత్రి కమిషన్ల ప్రాజెక్టులకు ఎలా వస్తున్నాయి? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు డీఏలు ఇవ్వమంటే 'నన్ను కోసుకొని తిన్న పైసలు లేవు' అని చెప్పిన ముఖ్యమంత్రి లక్షల కోట్ల టెండర్లు ఎలా పిలుస్తున్నాడు? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీకి 20వేల కోట్ల టెండర్లు.. ఒకవైపు కాళేశ్వరం కూలింది అంటూనే మల్లన్న సాగర్ నుంచి మూసిలో గోదావరి నీళ్లు పోసేందుకు 7000 కోట్ల టెండర్లు.. జిహెచ్ఎంసిలో హై లెవెల్ బ్రిడ్జిలు, ఫ్లైఓవర్లు నిర్మించేందుకు మరో ఏడు వేల కోట్ల టెండర్లు.. ఫ్యూచర్ సిటీలో ఆరు లైన్ల రోడ్డు కోసం 5 వేల కోట్ల టెండర్లు.. హెచ్ఎండిఏ లో 10,000 కోట్ల టెండర్లు.. ఆర్ అండ్ బి లో 16 వేల కోట్ల టెండర్లు.. గురుకులాలను గాలికి వదిలి, 25 వేల కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు టెండర్లు.. కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ 4400 కోట్ల టెండర్లు.. మూసీ సుందరీకరణకు లక్ష యాభై వేల కోట్ల టెండర్లు పిలిచారని హరీశ్‌రావు తెలిపారు. కమీషన్లు దండుకునేందుకు రెండున్నర లక్షల కోట్లకు టెండర్లు పిలుస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి.. విద్యార్థుల చదువు పట్ల నీకు శ్రద్ధ లేదా? విద్యా సంస్థలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల పట్ల ఆలోచన లేదా? అని నిలదీశారు. ఫీజు రీయంబర్స్మెంట్ విషయమై బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తే విడతల వారీగా బకాయిలు విడుదల చేస్తామని, ఏ ఏడాదికి ఆ ఏడాది క్లియర్ చేస్తామని చెప్పిన ప్రభుత్వం సిగ్గులేకుండా మాట తప్పిందని హరీశ్‌రావు మండిపడ్డారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద నోట్ల రద్దు, కరోనా వంటి ఆర్థిక మాంద్యాల్లోనూ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆపలేదని గుర్తుచేశారు. తొమ్మిదిన్నరేళ్ల కేసీఆర్పా లనలో 20 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించారని తెలిపారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక పరిస్థితులు తారుమారయ్యాయని అన్నారు. పెద్దమొత్తంలో ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో విద్యాసంస్థలు నడిపించలేని పరిస్థితి వచ్చిందని తెలిపారు.. ఇప్పటికే రాష్ట్రంలో సగానికి సగం జూనియర్ కాలేజీలు, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయని అన్నారు. బిల్లులు కట్టకపోవడంతో కరెంట్, వాటర్ కనెక్షన్లు కట్ చేస్తున్నారని.. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేక యాజమాన్యాలు ముఖం చాటేస్తున్నాయని తెలిపారు. ఒకవైపు ఫీజు రీయింబర్స్మెంట్ రాక, మరోవైపు ఫీజు బకాయిలు పేరుకు పోవడంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి నెలకొందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. సర్టిఫికెట్ల కోసం విద్యార్థులు కోర్టుల చుట్టూ తిరగాల్సిన దుస్థితి వచ్చిందని అన్నారు. చేతగాని విధానాల వల్ల రాష్ట్రంలో విద్యావ్యవస్థ కుప్పకూలుతుంటే రేవంత్ రెడ్డి మాత్రం అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వ పాఠశాలల్లో రెండు లక్షల మంది విద్యార్థులు పెరిగారని రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధం మాట్లాడారని మండిపడ్డారు. వాస్తవం ఏమిటంటే.. యూడైస్ రిపోర్ట్ ప్రకారం, ఈ విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో 47 వేల మంది పిల్లలు తగ్గారని వివరించారు. ఒకవైపు కేసీఆర్ పై కక్షతో గురుకు లాలను, మరోవైపు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా ఉన్నత విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిప డ్డారు. రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాల యంలో కాంట్రా క్టర్లు ధర్నా చేసే స్థితి వచ్చినా ఈ ప్రభుత్వానికి సిగ్గులేదని విమర్శించారు. బడా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించి, కమీషన్లు పొంద దంపై ఉన్న చిత్తశుద్ధి ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించడం పై లేదని అన్నారు. ఈ ప్రభుత్వానికి కమీషన్లు దండుకోవడంపై ఉన్న ధ్యాస, విద్యా కమిషన్ ఇచ్చిన రిపోర్టు పై లేదని మండిపడ్డారు. ఇంత జరుగు తుంటే విద్యా కమిషన్ చేష్టలు అడిగి చూస్తుండడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వలసలకు వ్యతిరేకంగా లండన్‌లో నిరసన

పేరిట ఈ ర్యాలీ జరిగింది. ఉత్తర అమెరికా, ఐరోపాకు చెందిన పలువురు వలసల వ్యతిరేకవాదులు ఈ ర్యాలీలో పాల్గొని నిరసనకారులను ఉద్దేశించి ప్రసంగించారు. బ్రిటన్‌కు చెందిన కార్యకర్త టామీ రాబిన్సన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ర్యాలీలో ఏకంగా 1.5 లక్షల మంది పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎలాన్ మస్క్ మాట్లాడుతూ.. 'మీరు చాలా మౌలికమైన సమస్యను ఎదుర్కొంటున్నారు. వామపక్షాలు అంటేనే హత్యల పార్టీలు. వాళ్లు ఓ మరణాన్ని వేడుకలా చూస్తున్నారు. మీరు హింసకు వ్యతిరేకమైనా హింసాత్మక ఘటనల బారినపడక తప్పదు. మీరు తిరగబడకపోతే ప్రాణాలు పోగొట్టుకుంటారు' అని మస్క్ హెచ్చరించారు. మస్క్‌తోపాటు ఫ్రాన్స్‌కు చెందిన ఎరిక్ జెమ్మోర్, జర్మనీ(ఏఎఫ్‌డీ)కి చెందిన వలస విధానాల వ్యతిరేకి పీటర్ బైస్ట్రోన్ కూడా ఈ ర్యాలీలో ప్రసంగించారు. అమెరికాలో చార్లీ కిర్క్ హత్య గురించి ప్రస్తావించారు. ఐరోపాలో తెల్లజాతీయులను ఇతర దేశాల నుంచి వలసొచ్చిన వారు భర్తీ చేస్తున్నారన్న వాదనను ప్రముఖంగా ప్రస్తావించారు. ఈ పరిణామాలపై అక్కడి విశ్లేషకులు కీలక వ్యాఖ్యలు చేశారు. వలసలను వ్యతిరేకిస్తూ ఈ స్థాయిలో ర్యాలీలో పాల్గొనడం ఇదే తొలిసారని అన్నారు.

# ర్యాలీలతో లండన్ ఉద్రిక్తం..

### ఆందోళనకారులు, పోలీసుల మధ్య ఘర్షణలు

**లండన్ :** లండన్ నగరం ఉద్రిక్తతలకు వేదికగా మారింది. వేలమంది నగర వీధుల్లోకి వచ్చి తమ నిరసనల ను తెలియజేశారు. ఒకవైపు వలసదారులపై వ్యతిరేకతను వ్యక్తంచేస్తూ ఆందోళనలు జరుగగా.. మరోవైపు జాత్యహంకారాన్ని ఖండిస్తూ 'స్టాండప్ టు రేసిజమ్' అనే నినాదంతో మరో ర్యాలీ జరిగింది. ఈ రెండు ర్యాలీల నేపథ్యంలో శాంతిభద్రతలను కాపాడేందుకు పోలీసులు భారీఎత్తున మోహరించారు. అయినప్పటికీ ర్యాలీలు హింసాత్మకంగా మారడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తమైంది. లండన్ వీధుల్లో వలసదారుల వ్యతిరేక ర్యాలీలో వేలమంది పాల్గొన్నారు. వలసలవల్ల తమ దేశంలో ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయని, సామాజిక సమస్యలు పెరుగుతున్నాయని వారు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ నిరసనకారులు తమ డిమాండ్లను గట్టిగా వినిపించడానికి నినాదాలు చేస్తూ ప్లకార్డులు పట్టుకుని నగరంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ తీశారు. కానీ ఈ ర్యాలీలో కొంతమంది నిరసనకారులు హద్దులు దాటడంతో హింసాత్మకంగా మారింది. పోలీసులపై వాటర్ బాటిళ్లు, రాళ్లు రువ్వారు. దాంతో పోలీసులు 26 మందిని అదుపులోకి తీసుకున్నారు. అదే సమయంలో నగరంలో మరో నిరసన ర్యాలీ కూడా జరిగింది. స్టాండ్ అప్ టు రేసిజమ్ అనే సంస్థ నాయకత్వంలో జాత్యహంకారానికి వ్యతిరేకంగా 5 వేల మంది ర్యాలీలో పాల్గొన్నారు. సమాజంలో సమానత్వం, ఐక్యతను ప్రోత్సహించాలని నిరసనకారులు కోరారు. వివిధ జాతులు, సంస్కృతుల ప్రజలు ఒకే దేశంలో సామరస్యంగా జీవించాలని పిలుపునిచ్చారు. శాంతియుతంగా తమ నిరసనను తెలియజేశారు. ప్లకార్డులు, బ్యానర్‌లు పట్టుకుని, నినాదాలు చేస్తూ, జాత్యహంకార వివక్షను ఖండిస్తూ ముందుకు నడిచారు.

# కోల్‌కతా చేరిన మోదీ

జరుగనున్న 16వ కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్-2025ను ప్రధానమంత్రి సోమవారం నాడు ప్రారంభించనున్నారు. 'అసోంలో ఈరోజు పర్యటన ముగియగానే కోల్‌కతా చేరుకున్నా. సోమవారం నాడు ఇక్కడ జరిగే కంబైన్డ్ కమాండర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొంటా. ఆ తర్వాత బిహార్‌లోని పూర్ణియా వెళ్తాను. ఎయిర్‌పోర్ట్ నూతన టెర్మినల్ బిల్డింగ్‌ను ప్రారంభించనున్నాను. దీనితోపాటు రూ.36,000 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభిస్తా' అని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. ప్రధాని మోదీ కోల్‌కతా రాకపై కేంద్ర మంత్రి సుకాంత మజుందార్ మాట్లాడుతూ, మోదీ ఎప్పుడు కోల్‌కతా వచ్చినా ప్రజల్లో కొత్త ఉత్సాహం తొణికిసలాడుతుందని, ఈరోజు అదే ఉత్సాహం ప్రజలు, కార్యకర్తల్లో కనిపించిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరిన్నిసార్లు ప్రధాని ఇక్కడ పర్యటిస్తారని తాము ఆశిస్తున్నట్టు చెప్పారు.

### మాడ్రిడ్‌లో చర్చల వేళ అమెరికాపై

# దర్యాప్తులు షురూ చేసిన చైనా

**హైదరాబాద్, (నినాదం):** అమెరికా రెండు అంశాల్లో తప్పుడు విధానాలు అవలంభిస్తోందని ఆరోపిస్తూ చైనా ఒకేసారి రెండు దర్యాప్తులు మొదలు పెట్టింది. స్పెయిన్‌లోని మాడ్రిడ్‌లో రెండు దేశాల మధ్య చర్చలు మొదలుకానున్న వేళ ఇది జరగడం గమనార్హం. మాడ్రిడ్ సమావేశంలో జాతీయ భద్రత, టిక్‌టాక్ సోషల్ మీడియా యాజమాన్య హక్కుల వంటివి చర్చకు రానున్నాయి. అమెరికా సెమీకండక్టర్లను లక్ష్యంగా చేసుకుని చైనా ఈ దర్యాప్తులు చేపట్టింది. కొన్ని ఐసీ చిప్స్‌లో అమెరికాపై యాంటీ డంపింగ్ ఇన్వెస్టిగేషన్‌ను మొదలుపెట్టింది. వీటిని అమెరికాలోని టెక్సాస్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఆన్ చిప్స్ సంస్థలు తయారు చేస్తుంటాయి. చైనాలో తయారైన సెమీకండక్టర్లపై అమెరికా వివక్ష చూపుతోందంటూ మరో దర్యాప్తును చేపట్టింది. ఆదివారం మాడ్రిడ్‌లో చైనా వైస్ ప్రీమియర్ లిఫెంగ్, అమెరికా ట్రెజరీ సెక్రెటరీ స్కాట్ బెస్సెంట్ భేటీ కానున్నారు. అమెరికా ఎగుమతి నియంత్రణలు, టారిఫ్‌లు వంటి వాటిని ఈ సందర్భంగా చైనా బలంగా ప్రస్తావించే అవకాశం ఉంది. శుక్రవారం అమెరికా ప్రభుత్వం 23 సంస్థలను ఆంక్షల పరిధిలోని జాబితాలో చేర్చడంతో చైనా ప్రతీకారంగా ఈ నిర్ణయం తీసుకుంది. వీటిల్లో చైనా చిప్స్ తయారీ సంస్థ ఎస్ఎమ్ఐసీ కూడా ఉంది.

## కబడ్డీ టోర్నమెంట్ ప్రాంగణంలో వైద్య సేవలు



భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (నినాదం) : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మాణిక్యపూర్ లో ఆదివారం జరిగిన కబడ్డీ టోర్నమెంట్ ప్రాంగణంలో డిఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య ఆదేశాల మేరకు డిప్యూటీ ఇంచార్జి శ్రీనివాస్ మెడికల్ ఆఫీసర్ రెహమాన్ సూచనలతో టోర్నమెంట్ జరుగు ప్రదేశంలో 108 అంబులెన్స్ ను సమకూర్చి క్రీడా ప్రాంగణంలో వైద్య సేవలు అందించడం జరిగింది ఈ టోర్నమెంట్లో 108 అంబులెన్స్ సిబ్బంది ,వంగర హాస్పిటల్ స్టాఫ్ వారి సేవలు అందించినారు.వారి యొక్క సేవలకు ధన్యవాదాలు తెలుపుతూ గ్రామస్తులు క్రీడాకారులు మరియు టోర్నమెంట్ నిర్వాహకులు 108 సేవలను అభినందించినారు ఈ వైద్య శిబిరంలో వంగర ఆసుపత్రి వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు ముల్కనూర్ 108 స్టాఫ్ ఈఎంటి రవి పైలట్ సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్న హస్తంలా ఆదుకుంటున్న సీఎం సహాయ నిధి

పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, (ప్రతినిధి, (నినాదం) : ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని, అనారోగ్యంతో గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. ఆదివారం శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా 47 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.20,74,500 ఆర్థిక సహాయానికి సంబంధించిన చెక్కులను పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ తో కలిసి బాధిత కుటుంబాలకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని అన్నారు. ప్రజాప్రభుత్వం పేదల పక్షపాతి అని అన్నారు. పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తున్నది. ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పేద మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రిలో చికిత్సలు, ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వం అండగా నిలుస్తూ ఆర్థిక సాయం అందిస్తున్నదని అన్నారు. దీనిలో భాగంగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు ఎన్నో వందలాది కుటుంబాలను సీఎం సహాయ నిధి ద్వారా ఆదుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వైద్య చికిత్సకు సహకారం అందించిన అరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని బాధితుల కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, నాయినేని చంద్రకాంత్ రావు, మారబోయిన రాజు యాదవ్, కాపూరి అనిల్, చిరుమర్రి రాజు, అష్రఫ్, క్రాంతి, అల్లం మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన మహోన్నత వ్యక్తి "ప్రవక్త మహమ్మద్.

ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం) : ప్రవక్త మహమ్మద్ జయంతి సందర్భంగా జగద్గిరిగుట్ట డివిజన్ మగ్దూం నగర్ లో నిర్వహించిన మిలాద్-ఉల్-నబీ వేడుకలకు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి శాంతి, ప్రేమ, మానవత్వాన్ని మార్గనిర్దేశనం చేసిన గొప్ప బోధకులు "ప్రవక్త మహమ్మద్" అని అన్నారు. అనంతరం వేడుకలను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ర్యాలీని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, బిఆర్ఎస్ మైనారిటీ విభాగం అధ్యక్షులు ఎండీ.అజం, సయ్యద్ సాజిద్, మక్బూల్ అలీ, మహమూద్, సోహైల్, ఇబ్రహీం, అన్వర్, సల్మాన్, ఖదీర్, తాహేర్, శౌకత్ అలీ, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.



HINDUJA HOUSING FINANCE

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, అన్నా సలై, సైదాపేట్, చెన్నై-600015.
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

### డిమాండ్ నోటీసు

మీరు, క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని/లను హెచ్‌హెచ్ఎఫ్ఎల్ వారికి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందియున్నారు. ఆ రుణములు మీరు తిరిగి చెల్లించడములో విఫలమైనారు. మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులో తెలిపిన బకాయిలు తిరిగి చెల్లించమని కోరుతూ, ఆఖరిగా తెలిపిన చిరునామాలకు పంపిన నోటీసులు బట్వాడ కాకుండా తిరిగి వచ్చినవి అందువల్ల ఈ విషయములు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1) తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా దీనితో ప్రచురించబడుతున్నాయి.
సెక్షన్ 13(2) క్రింద పంపబడిన రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, బకాయిలు, డిమాండ్ నోటీసు మరియు దాని క్రింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు పేరు/రుణ ఖాతా నెం./రుణ మొత్తం/బ్రాంచ్ | ఎన్‌పిఎ తేది | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | 1. శ్రీమతి యాసాని లక్ష్మి భర్త వెంకటన్న ....రుణగ్రహీత, 2. శ్రీ యాసాని లింగస్వామి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-28/4, దురాజ్‌పల్లి, చివ్వేమ్ల, సూర్యాపేట, తెలంగాణ, ఇండియా-508213. రూ. 2600000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000049. | 04-08-2025 | 01/09/2025 08/08/2025 నాటికి రూ. 25,57,686/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ, సూర్యాపేట, చివ్వేమ్ల మం॥, ధూరాజ్‌పల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 309లో 285 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 2-42 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వల్లపట్ల లింగయ్య ఇల్లు, దక్షిణం: మొండికత్తి జానయ్య ఇల్లు, తూర్పు: 50 అడుగుల రోడ్డు, పడమర: దాసరి లక్ష్మి. | | |
| 2 | 1. శ్రీ బి. వెంకట్ రెడ్డి తండ్రి నారాయణ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి బి. శారద భర్త వెంకట్ రెడ్డి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 27-1/2-1, ఫ్లాట్ నెం. 1/బి, శివ సాయి గేట్ నెం. 1, బైరాగిగూడ గ్రా॥, గండిపేట, హైదరాబాద్-500091. రూ. 1800000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/DMGD/A000000033. | 04-08-2025 | 26/08/2025 23/08/2025 నాటికి రూ. 21,22,084/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్, గండిపేట, బండ్లగూడ జాగీర్ గ్రా॥ & మున్సిపాలిటీ, బైరాగిగూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 12 & 16లలో 2500 చ॥గ॥లలో 36.74 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటాతో నిర్మించడిన పద్మావతి హైట్స్ అను కాంప్లెక్స్ భవనములో మొత్తం ప్లింత్ ఏరియా 535 చ॥అ॥లతో పాటు కమాన్ ఏరియాలు కలుపుకొని ఎల్‌బిజి లోని 3వ అంతస్తు ఫ్లాట్ నెం. 301 యావదాస్తి. ఫ్లాట్ సరిహద్దులు, ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: 40 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: ఫ్లాట్ నెం. 101, దక్షిణం: ప్రభుత్వ భూమి, తూర్పు: ఖాళీ ప్రదేశం, తూర్పు: ప్రభుత్వ భూమి, పడమర: కారిడార్ & ఫ్లాట్ నెం. 308, పడమర: పవర్ వెల్ఫేర్ సొసైటీ భూమి. | | |
| 3 | 1. శ్రీ బొబ్బ సురేందర్ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి బొబ్బ మౌనిక భర్త బొబ్బ సురేందర్ రెడ్డి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-38, ఆర్‌ఆర్ కాలనీ, చిల్కూర్, హుజూర్‌నగర్, తెలంగాణ, ఇండియా-508206. రూ. 1000000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000359. | 04-08-2025 | 08/08/2025 23/08/2025 నాటికి రూ. 9,93,030/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌ఆర్‌ఓ కోదాడ రిజిస్ట్రేషన్ పరిధిలో తెలంగాణ, సూర్యాపేట జిల్లా, చిల్కూర్ టౌన్ & మం॥ వద్ద 258 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆస్తి ఇంటి నెం. 4-38 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొండ పుల్లయ్య ఇల్లు, దక్షిణం: జిపి రోడ్డు, తూర్పు: సూరగాని సైదులు ఇల్లు, పడమర: మిట్టకంటి వెంకట్ రెడ్డి ఇల్లు. | | |
| 4 | 1. శ్రీమతి బంటు రూప భర్త మహేష్ ....రుణగ్రహీత, 2. శ్రీ బంటు మహేష్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-99/1, బాదలాపురం, మిర్యాలగూడ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ, ఇండియా -508207. రూ. 6,50,000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000335. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 6,45,882/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ టౌన్ & మం॥, అలగడపలోని బదలాపురం హామ్లెట్ గ్రా॥, బ్లాక్ నెం. 3 వద్ద సర్వే నెం. 656లో 121 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆస్తి ఇంటి నెం. 3-99/1 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సోమిరెడ్డి వెంకట్ రెడ్డి భూమి, దక్షిణం: నల్లమేకల వెంకులు భూమి, తూర్పు: రాచూరు శ్రీనివాస్ ఇల్లు, పడమర: 18 అడుగుల రోడ్డు. | | |
| 5 | 1. శ్రీ కొత్తోజు భీష్మాచారి ....రుణగ్రహీత, 2. శ్రీమతి కొత్తోజు నాగమణి భర్త భీష్మాచారి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 7-38, నకిరేకల్ టౌన్ & మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ, ఇండియా -508211. రూ. 2800000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000251. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 23,34,312/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ, నల్గొండ జిల్లా, నకిరేకల్ మున్సిపాలిటీ & టౌన్, బ్లాక్ నెం. 1, మల్లికార్జున స్కూల్ ఎదురుగా, కొండ వెంకన్న బజార్ ఏరియా వద్ద 223.3 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-13/ఎ ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జనగం యాదయ్య ఇల్లు, దక్షిణం: ఏనుగు అలివేలు ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: 25 అడుగుల రోడ్డు. | | |
| 6 | 1. శ్రీ ఉప్పునూరి వెంకట్ రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి ఉప్పునూరి నాగమణి భర్త వెంకట్ రెడ్డి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-79, లక్ష్మవరం, అనంతగిరి, కోదాడ, తెలంగాణ, ఇండియా-508206. రూ. 3000000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000231. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 29,59,093/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడ మున్సిపాలిటీ & టౌన్, బ్లాక్ నెం. 19, తమ్మరమండపాలెం రెవెన్యూ వద్ద సర్వే నెం. 457/ఎఎ4 & 5లో 39.72 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 68 భాగము లో నిర్మించబడిన గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 69, దక్షిణం: ప్లాట్ నెం. 68 భాగము, తూర్పు: 24 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెంలు. 90, 91 & 92. | | |
| 7 | 1. శ్రీ షేక్ జమాల్ పాష ....రుణగ్రహీత, 2. శ్రీమతి షేక్ అబ్దుల్ రహీమ్, 3. శ్రీమతి షేక్ జాని బేగం ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-161/1, చిలుకూరు, కొత్త బజార్, కోదాడ, సూర్యాపేట జిల్లా, తెలంగాణ, ఇండియా-508206. రూ. 1300000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SRPT/A000000185. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 12,64,806/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508206, తెలంగాణ, సూర్యాపేట జిల్లా, కోదాడ, చిలుకూర్ గ్రా॥ & మం॥ వద్ద 253 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-168/1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొడారి శ్రీను ఇల్లు, దక్షిణం: మొగల్ జానిమియా ఇల్లు, తూర్పు: కె. నాగేశ్వర రావ్ ప్లాటు, పడమర: జిపి రోడ్డు. | | |
| 8 | 1. శ్రీ బాల్ నారాయణ మాదల ....రుణగ్రహీత, 2. శ్రీమతి కౌసల్య మాదల ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-10/5/ఎ/1, ఉయ్యాలవాడ శివారు, నాగర్‌కర్నూల్ టౌన్ మరియు జిల్లా, తెలంగాణ, ఇండియా-509209. రూ. 1500000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000605. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 20,39,325/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509209, తెలంగాణ, నాగర్‌కర్నూల్ టౌన్ & జిల్లా, ఉయ్యాలవాడ జిపి మరియు శివారు వద్ద సర్వే నెం. 60/ఎఎ1లో 89.72 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 3లోని ఇంటి నెం. 6-10/5/ఎ/1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ప్లాట్లు, దక్షిణం: 30 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 2, పడమర: ప్లాట్ నెం. 4. | | |
| 9 | 1. శ్రీమతి కళావతి ఎం ....రుణగ్రహీత, 2. శ్రీ రామేశ్వర్ రెడ్డి మొల ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-216/1, బసవేశ్వర కాలనీ, మక్తల్ టౌన్, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా-509208. రూ. 1100000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000417. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 10,02,544/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509208, తెలంగాణ, నారాయణ్‌పేట్ జిల్లా, మక్తల్ జిపి మరియు శివారు మరియు టౌన్, బసవేశ్వర కాలనీ వద్ద సర్వే నెం. 40, ప్లాట్ నెం. 208/2లో 100 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 4-216/1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 208/1, దక్షిణం: ప్లాట్ నెం. 189, తూర్పు: ప్లాట్ నెం. 207, పడమర: 15 అడుగుల రోడ్డు. | | |
| 10 | 1. శ్రీ లద్దే దత్తు ....రుణగ్రహీత, 2. శ్రీమతి రేణుక లద్దే ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-7-43/ఇ/6, సాయి నగర్, ముసక్ మహల్, అత్తాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500048. రూ. 1900000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000290. | 04-08-2025 | 26/08/2025 08/08/2025 నాటికి రూ. 18,60,941/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తెలంగాణ రాష్ట్రం-500048, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్, అత్తాపూర్, ముషక్ మహల్, సాయి నగర్ వద్ద సర్వే నెం. 106/ఎఎ మరియు 110లో 89 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 4-7-43/ఇ/6 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: టి. కాంతా రెడ్డి ఇల్లు, దక్షిణం: జి. రూపవతి ప్లాటు, తూర్పు: 15 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 15 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 11 | 1. శ్రీ రాజు కట్టెల తండ్రి నర్సింహ ....రుణగ్రహీత, 2. శ్రీమతి జ్యోతి కట్టెల భర్త రాజు ....సహ-రుణగ్రహీత, నివాసం: 4-58, మొండిగౌరెల్లి గ్రా॥, యాచారం మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా-501509. రూ. 500000/-. రుణ దరఖాస్తు నెం. AP/VNS/VNSM/A000000064. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 5,05,468/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501509, తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఇబ్రహీంపట్నం, రంగారెడ్డి జిల్లా, యాచారం మం॥, మొండిగౌరేపల్లి రెవెన్యూ గ్రా॥ వద్ద 100 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 83.61 చ॥మీ॥ల విస్తీర్ణము (380 చ॥అ॥ల ఆర్.సి.సి. ప్లింత్ ఏరియాతో కలుపుకొని)లోని ఇంటి నెం. 4-58 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: టి. చంద్రయ్య ఇల్లు, దక్షిణం: కె. సోమయ్య ఇల్లు, తూర్పు: రోడ్డు, పడమర: కె. లాజర్ ఇల్లు. | | |
| 12 | 1. శ్రీ బొంగురాల సరేందర్ చారి ....రుణగ్రహీత, 2. శ్రీ బొంగురాల అనిరూడ్ చారి, 3. శ్రీమతి బొంగురాల పద్మ ....సహ-రుణగ్రహీత, నివాసం: 1-6-212/65/5/ఎ, ముషీరాబాద్, సికింద్రాబాద్; హనుమాన్ దేవాలయం దగ్గర, తెలంగాణ, ఇండియా-500020. రూ. 990000/-. రుణ దరఖాస్తు నెం. AP/KPL/KMPL/A000000081. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 9,38,289/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-500020, తెలంగాణ, హైదరాబాద్, ముషీరాబాద్, అంబేద్కర్ నగర్, అజమాబాద్ వద్ద 82.6 చ॥గ॥లు లేదా 69.05 చ॥మీ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ మున్సిపల్ నెం. 1-7-1022/25/2/1 (పిటిఐఎన్: 1150106087) ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 10 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ఆస్తి, తూర్పు: ఇంటి నెం. 1-7-1022/9/17/30/ఎ, పడమర: ఇంటి నెం. 1-7-1022/25/2. | | |
| 13 | 1. శ్రీ రవి సన్నె ....రుణగ్రహీత, 2. శ్రీమతి రాణి సన్నె ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-1, కొక్కొండ గ్రా॥, ములుగు మం॥, మెదక్ జిల్లా, తెలంగాణ, ఇండియా-502336. రూ. 850000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/TRKP/A000000010. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 8,67,123/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-502336, తెలంగాణ, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ - సంగారెడ్డి, సబ్ జిల్లా గజ్వేల్, సిద్దిపేట జిల్లా, ములుగు మం॥, కొక్కొండ గ్రా॥, మొత్తం భూమి ఏరియా 278.00, ఇంటి నెం. 4-1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సన్నె పెద్ద మల్లయ్య ఇల్లు, దక్షిణం: సన్నె ఎల్లయ్య ఇల్లు, తూర్పు: బద్రి పుష్పమ్మ భూమి, పడమర: 11అడుగుల సిసి రోడ్డు. | | |
| 14 | 1. శ్రీ మొహమ్మద్ ఖాజామియా ....రుణగ్రహీత, 2. శ్రీమతి హీన కౌసెర్, 3. శ్రీ గాజుల యూసుఫుద్దీన్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-6-19/1, పిటాల్ బసె కాలనీ, మెదక్ టౌన్ మరియు మెదక్ జిల్లా, తెలంగాణ, ఇండియా-502110. రూ. 2600000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SGRD/A000000002. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 25,02,487/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-502110, తెలంగాణ, సినిమ్యాక్స్ థియేటర్ దగ్గర, మెదక్ టౌన్, మం॥ మరియు జిల్లా, ఫతేనగర్ లొకాలిటీ వద్ద మొత్తం 211 చ॥గ॥లలో 78.24 చ॥గ॥లు కలిగిన ఖాళీ స్థలంలో ఆర్‌సిసి బిల్టప్ ఏరియా 194.88, 132.76 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి భవనము మున్సిపల్ నెం. 1-4-66/ఎ/10/5/2 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇతరుల ఇల్లు, దక్షిణం: ప్యాసేజ్ మరియు వీరయ్య ఇల్లు, తూర్పు: పి. రాజయ్య ఇల్లు, పడమర: మోహన్ ఇల్లు. | | |
| 15 | 1. శ్రీ రాజు పల్లవి ....రుణగ్రహీత, 2. శ్రీమతి మాధురి బొడసు ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 7-107, సింహపురి కాలనీ, నాగారం, కీసర మం॥, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ-500083. రూ. 1600000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SCDB/A000000224. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 15,80,366/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, కీసర మం॥, నాగారం మున్సిపాలిటీ క్రింద, నాగారం వద్ద "సత్యనారాయణ కాలనీ ఫేజ్-1" లోని సర్వే నెంలు. 131 మరియు 132 లలో 48.33 చ॥గ॥లు లేదా 40.40 చ॥మీ॥ల (96.66 చ॥గ॥లలోనిది) (ప్లింత్ ఏరియా 1290.0 చ॥అ॥లు, ఆర్‌సిసి గ్రౌండ్ ఫ్లోర్ 430.0 చ॥అ॥లు, మొదటి అంతస్తు 430.0 చ॥అ॥లు మరియు రెండవ అంతస్తు 430.0 చ॥అ॥లు) విస్తీర్ణము గల నివాస ఇండిపెండెంట్ ఇంటి నెం. 24/ఎ భాగము (తూర్పు వైపు) ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్యాసేజ్, దక్షిణం: ప్లాట్ నెం. 24, తూర్పు: ప్లాట్ నెం. 60, పడమర: ప్లాట్ నెం. 24/ఎ పడమటి వైపు భాగము. | | |
| 16 | 1. శ్రీ సాయి కుమార్ పుల్లగుల్ల ....రుణగ్రహీత, 2. శ్రీమతి స్వాతి పుల్లగల్ల, 3. శ్రీమతి కళావతి పుల్లగుల్ల ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-7-647/20, శాస్త్రి నగర్, రాంనగర్, హైదరాబాద్, తెలంగాణ-500020. రూ. 2646000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/SCDB/A000000089. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 25,03,899/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: హైదరాబాద్, రాంనగర్, శాస్త్రి నగర్ వద్ద 39.00 చ॥గ॥లు లేదా 32.65 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి భాగములోని మున్సిపల్ నెం. 1-7-647/ఎ ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 1-7-647/22/సి, దక్షిణం: 10 అడుగుల వెడల్పు లేన్, తూర్పు: కళావతికి కేటాయించిన ఇంటి నెం. 1-7-647/ఎలో భాగము, పడమర: పొరుగువారి ఇల్లు. | | |
| 17 | 1. శ్రీ కాలకొండ శేఖర్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి కాలకొండెల్లమ్మ భర్త నాగయ్య, 3. శ్రీ కాలకొండ శివ కృష్ణ, ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-55, బొర్రాయిపాలెం, త్రిపురారం, మిర్యాలగూడ, నల్గొండ జిల్లా, తెలంగాణ, ఇండియా - 508355. రూ. 525000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000309. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 5,24,910/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508355, తెలంగాణ, నల్గొండ జిల్లా, మిర్యాలగూడ, త్రిపురారం మం॥, బొర్రాయిపాలెం గ్రా॥, బ్లాక్ నెం. 01 వద్ద 112 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్‌తో 258 చ॥అ॥ల ప్లింత్ ఏరియాగల ఇంటి నెం. 1-5 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: కలకొండ భద్రమ్మ ఇల్లు, తూర్పు: కలకొండ బ్రహ్మం నివాస ఇల్లు, పడమర: సిసి రోడ్డు. | | |
| 18 | 1. శ్రీమతి ధనావత్ శారద భర్త కృష్ణ ....రుణగ్రహీత, 2. శ్రీ ధనావత్ కృష్ణ తండ్రి కాల్య ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 1-93, తూర్పు తాండ, తిమ్మాపురం గ్రా॥, మామరచర్ల మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ, ఇండియా - 508207. రూ. 700000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000281. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 6,91,780/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508207, తెలంగాణ, నల్గొండ జిల్లా రిజిస్ట్రార్, మిర్యాలగూడ సబ్ రిజిస్ట్రార్, దామరచర్ల మండల పరిషత్, దామరచర్ల రెవెన్యూ మం॥, తిమ్మాపురం గ్రామ రెవెన్యూ, తూర్పు తాండ గ్రామ పంచాయతీ, 288 చ॥గ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్‌తో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 253 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల డోర్ నెం. 1-93 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గ్రామపంచాయతీ రోడ్డు, దక్షిణం: ధనావత్ బాలు నివాస ఇల్లు, తూర్పు: గ్రామ పంచాయతీ రోడ్డు, పడమర: గ్రామ పంచాయతీ రోడ్డు. | | |
| 19 | 1. శ్రీ నేరల్ల రమేష్ తండ్రి మధరు ....రుణగ్రహీత, 2. శ్రీమతి నేరల్ల స్వాతి భర్త రమేష్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-41/108, రెడ్డి కాలనీ, పెద్దపురం, నాంపల్లి మం॥, నల్గొండ జిల్లా, తెలంగాణ - 508373. రూ. 500000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/NLGD/A000000257. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 4,89,720/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508373, తెలంగాణ, రిజిస్ట్రార్ జిల్లా నల్గొండ, సబ్ రిజిస్ట్రార్ దేవరకొండ, జిల్లా పరిషత్ నల్గొండ, మండల పరిషత్ నాంపల్లి, గ్రామపంచాయతీ పెద్దాపురం, ప్లాన్ ప్రకారం మొత్తం 101.33 చ॥గ॥లు = 84.75 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 1-2/120 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: గుర్రాల దశరథం ఇల్లు, దక్షిణం: 24 అడుగుల వెడల్పు ఇంటర్నల్ రోడ్డు, తూర్పు: మాధరు ఖాళీ భూమి, పడమర: ఇంటర్నల్ రోడ్డు. | | |
| 20 | 1. శ్రీ రాజు గౌరిగె ....రుణగ్రహీత, 2. శ్రీమతి హరిలత గౌరిగె ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-26, లేమూర్ గ్రా॥, కందుకూర్ మం॥, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ - 501359. రూ. 1350000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000478. | 04-08-2025 | 19/08/2025 08/08/2025 నాటికి రూ. 13,76,137/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-501359, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, కందుకూర్ మం॥, లేమూర్ రెవెన్యూ గ్రా॥ & జి.పి. వద్ద సర్వే నెంలు. 351/ఎ/1, 352/2/1/1/1, 2 లలో 198 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం.11లో నిర్మించబడిన 1575 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 5-190 (కొత్తది), 3-16 (పాతది) ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: దక్షిణం: 30 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: 20 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 10. | | |
| 21 | 1. శ్రీ బసి రెడ్డి కొట్టం తండ్రి అనంత రెడ్డి ....రుణగ్రహీత, 2. శ్రీమతి లక్ష్మి దేవి కె ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-44, నిడ్జింత గ్రా॥, మద్దూర్ మం॥, నారాయణ్‌పేట్, తెలంగాణ, ఇండియా - 509411. రూ. 870000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000881. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 8,38,059/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509411, తెలంగాణ, నారాయణ్‌పేట జిల్లా, మద్దూర్ మం॥, నిడ్జింత గ్రా॥ వద్ద మొత్తం ప్లాట్ ఏరియా 210.33 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 6-44 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొమ్మూరు నర్సిమ్లు మరియు సాకలి అంబదాసు ల యొక్క ఇల్లులు, దక్షిణం: మద్దూర్ నుండి మహబూబ్‌నగర్ రోడ్డు, తూర్పు: ఎల్. కొండారెడ్డి మరియు సాకలి అంజిలప్ప ల యొక్క ఇల్లులు, పడమర: చెన్నూరు కృష్ణా రెడ్డి ఖాళీ స్థలం. | | |
| 22 | 1. శ్రీ ఆంజనేయులు సాకలి తండ్రి కాశప్ప ....రుణగ్రహీత, 2. శ్రీమతి భార్గవి చాకలి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-81/1, నిడ్జింత గ్రా॥, మద్దూర్ మం॥, నారాయణ్‌పేట్, తెలంగాణ, ఇండియా - 509411. రూ. 1000000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000880. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 9,63,215/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509411, రిజిస్ట్రేషన్ జిల్లా నారాయణపేట, నారాయణపేట జిల్లా, మద్దూర్ మం॥, నిడ్జింత గ్రా॥ వద్ద మొత్తం ప్లాట్ ఏరియా 269.11 చ॥గ॥ల విస్తీర్ణములోని గ్రౌండ్ ఫ్లోర్ ఇంటి నెం. 2-81/1 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: వడ్డె కిష్టప్ప ఇల్లు, దక్షిణం: జాజపురం కాశన్న ఇల్లు, తూర్పు: చాకలి బాలమ్మ ఇల్లు, పడమర: సిసి రోడ్డు. | | |
| 23 | 1. శ్రీమతి అశ్విని లగచెర్ల ....రుణగ్రహీత, 2. శ్రీ శ్రీనివాస్ గౌడ్ లగచెర్ల తండ్రి బాల్‌రాజ్ గౌడ్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-44, కొత్తపల్లి, కోస్గి మం॥, మహబూబ్‌నగర్, తెలంగాణ, ఇండియా - 509350. రూ. 750000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/MBNR/A000000548. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 6,28,376/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ జిల్లా నారాయణపేట, ఇండియా-509350, తెలంగాణ, నారాయణపేట జిల్లా, కోస్గి మం॥, కొత్తపల్లి గ్రా॥, 50.11 చ॥గ॥ల విస్తీర్ణములోని 451 చ॥అ॥ల గ్రౌండ్ ఫ్లోర్, 246 చ॥అ॥ల మొదటి అంతస్తు గల పాత ఇంటి నెం. 1-119, కొత్త ఇంటి నెం. 2-44 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఆశప్ప ఇల్లు మరియు దారి, దక్షిణం: 8 అడుగుల సొంత ఖాళీ భూమి, తూర్పు: శేరి చాకలి చంద్రమ్మ ఇల్లు, పడమర: 8 అడుగుల సొంత ఖాళీ భూమి మరియు రోడ్డు. | | |
| 24 | 1. శ్రీ విశ్వనాథ్ పోలెపాక ....రుణగ్రహీత, 2. శ్రీమతి విజయ పోలెపల్లి, 3. శ్రీమతి అంజమ్మ పోలెపల్లి భర్త ప్రహ్లాద్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 3-98, అమ్మనబోలు గ్రా॥, మోతకొండూర్ మం॥, యాదాద్రి భువనగిరి జిల్లా, తెలంగాణ, ఇండియా - 508101. రూ. 795000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000794. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 8,14,889/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508101, తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదగిరిగుట్ట క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, మోతకొండూర్ మం॥, అమ్మనబోలె గ్రా॥ వద్ద 170 చ॥గ॥లు లేదా 142.13 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా 358 చ॥అ॥లు గల గృహము జి.పి. నెం. 3-98 (అసెస్‌మెంట్ నెం. 484) ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 12 అడుగుల వెడల్పు రోడ్డు, దక్షిణం: కె. నరేందర్ ఇల్లు, తూర్పు: 12 అడుగుల వెడల్పు రోడ్డు, పడమర: 12 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 25 | 1. కుమారి సరస్వతి సోలాపురం ....రుణగ్రహీత, 2. శ్రీ నారాయణ సోలాపురం, 3. శ్రీ మల్లికార్జున్ సోలాపురం ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-47/33, వార్డు నెం. 2, ఫలక్‌నూమా కాలనీ, జెడ్‌పిహెచ్ స్కూల్ నారాయణపూర్, యాదాద్రి జిల్లా, తెలంగాణ, ఇండియా - 508253. రూ. 1020000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000476. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 9,38,700/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508253, తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్ క్రింద, యాదాద్రి భువనగిరి, గ్రామపంచాయతీ నారాయణపూర్ మం॥ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, నారాయణపూర్ మం॥, నారాయణపూర్ గ్రా॥ వద్ద సర్వే నెం. 115లో 168.66 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 140.99 చ॥మీ॥ల విస్తీర్ణములోని ఇటుక గోడలు మరియు ఆర్‌సిసి రూఫ్‌తో 566.40 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో నిర్మించబడిన (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ ప్లాట్‌తో కలుపుకొని) ఇంటి నెం. 2-47/33, అసెస్‌మెంట్ నెం. 320786800476 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: లేన్ మరియు ప్రభుత్వ హై స్కూల్, దక్షిణం: లేన్ మరియు సూరేపల్లి నరహరి ఇల్లు, తూర్పు: చిలివేరు నర్సింహ ఇల్లు మరియు లేన్, పడమర: 18 అడుగుల వెడల్పు రోడ్డు. | | |
| 26 | 1. శ్రీ రమేష్ చింతల ....రుణగ్రహీత, 2. శ్రీమతి చింతల స్వప్న ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-3/2, పెద్దకందుకూర్, యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508286. రూ. 960000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/LBNG/A000000470. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 9,15,435/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-508286, తెలంగాణ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదగిరిగుట్ట అధికారి పరిధి క్రింద, తెలంగాణ రాష్ట్రం, యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మం॥, పెద్దకందుకూర్ గ్రా॥ వద్ద గ్రామకంఠంలోని 168 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 140.448 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి రూఫ్‌తో 351 చ॥అ॥ల ప్లింత్ ఏరియా గల ఇంటి నెం. 2-178/1, అసెస్‌మెంట్ నెం. 420 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొన్నె నరేష్ & ఇతరుల ఇల్లు, దక్షిణం: సూర్యభూమి వెంచర్, తూర్పు: బి. రాములు భూమి, పడమర: 25 వెడల్పు రోడ్డు. | | |
| 27 | 1. శ్రీ మోహన్ రాథోడ్ @ మోహన్ నాయక్ తండ్రి తుల్జా నాయక్ ....రుణగ్రహీత, 2. శ్రీమతి పద్మమ్మ నేనావత్ ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 2-79, పిసి తాండ, కోస్గి మం॥, నారాయణ్‌పేట్ జిల్లా, తెలంగాణ, ఇండియా - 509339. రూ. 900000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/KOSG/A000000089. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 9,19,514/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఎస్‌ఆర్‌ఓ కోస్గి రిజిస్ట్రేషన్ పరిధి, ఇండియా-509339, తెలంగాణ, నారాయణపేట జిల్లా, కోస్గి మం॥, ముస్రియ గ్రా॥ వద్ద సర్వే నెం. 260/ఎ/2లోని ప్లాట్ ఏరియా 242 చ॥గ॥లలోని గృహము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఖాళీ భూమి, దక్షిణం: రాములు నాయక్, తూర్పు: గోపాల్, పడమర: రోడ్డు. | | |
| 28 | 1. శ్రీ సతీష్ కుమార్ బొబ్బిలి ....రుణగ్రహీత, 2. శ్రీమతి ప్రత్యూష బొబ్బిలి ....సహ-రుణగ్రహీత, నివాసం: ఫ్లాట్ నెం. కె 207, సాకెత్ శ్రీయం కాంప్లెక్స్, కాప్రా, అమ్మవారి దేవాలయం దగ్గర, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా - 500062. రూ. 2800000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000938. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 27,33,085/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-503001, తెలంగాణ, రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు నిజామాబాద్ మున్సిపాలిటీ పరిధి, నిజామాబాద్ శివారు, న్యాల్‌కల్ రోడ్, వివేకానంద నగర్, బ్లాక్ నెం. 10, వార్డు నెం. 3 వద్ద సర్వే నెం. 696లో 113.33 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 25 భాగములో నిర్మించబడిన ఖాళీ స్థలంలోని ఆర్‌సిసి రూఫ్ ఇంటి మున్సిపల్ నెం. 3-10-407, పిటి నెం. 1046006486 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 24, దక్షిణం: 15 అడుగుల వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 25 తూర్పు భాగము, పడమర: మున్నూరుకాపు సంగం ప్లాట్ నెం. 11. | | |
| 29 | 1. శ్రీ శేకరయ్య వసుపుల తండ్రి రామయ్య ....రుణగ్రహీత, 2. శ్రీమతి జ్యోతి వసుపుల ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 6-95/ఎ7, బాలానగర్ గ్రా॥ & మం॥, మమబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ - 509202. రూ. 800000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000865. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 7,86,031/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509202, తెలంగాణ, జడ్చర్ల వద్ద ఎస్‌ఆర్‌ఓ మహబూబ్‌నగర్ జిల్లా, బాలానగర్ మం॥, కేతిరెడ్డిపల్లె గ్రా॥ మరియు గ్రామ పంచాయతీ వద్ద మొత్తం 229.83 చ॥గ॥లు 192.16 చ॥మీ॥ల విస్తీర్ణములో ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియా746 టిన్ ప్లింత్ ఏరియా 110 చ॥అ॥లు గల ఇంటి నెం. 2-77/ఎ1, అసెస్‌మెంట్ నెం. 701 ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సిసి రోడ్డు, దక్షిణం: ఇతరుల ఖాళీ ప్రదేశం, తూర్పు: యాదయ్య ఖాళీ ప్రదేశం, పడమర: వెంకటయ్య & యాదయ్య ఖాళీ ప్రదేశం. | | |
| 30 | 1. శ్రీ సంజీవ తుమ్మల ....రుణగ్రహీత, 2. శ్రీమతి అలివేలు తుమ్మల ....సహ-రుణగ్రహీత, నివాసం: ఇంటి నెం. 4-53/2, పాల్మాకుల గ్రా॥, శంషాబాద్ మం॥, కెవి రంగారెడ్డి జిల్లా, తెలంగాణ, ఇండియా - 509325. రూ. 1000000/-. రుణ దరఖాస్తు నెం. AP/HDB/HYDB/A000000690. | 04-08-2025 | 14/08/2025 08/08/2025 నాటికి రూ. 10,04,939/- |
| | ఇంటరెస్ట్ కి సంబంధించిన సెక్యూర్డ్ ఆస్తి వివరణ: ఇండియా-509325, తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, శంషాబాద్ మం॥, పాల్మాకుల గ్రా॥ మరియు గ్రామపంచాయతీ వద్ద 115.00 చ॥గ॥లు లేదా 96.23 చ॥మీ॥ల విస్తీర్ణములోని కూల్చివేసిన ఇంటి నెం. 4-51/భాగము ఆస్తి యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: తుమ్మల జంగయ్య ఇల్లు, దక్షిణం: తుమ్మల కుమార్ ఖాళీ ప్లాటు, తూర్పు: 12 అడుగుల వెడల్పు సిసి రోడ్డు, పడమర: కూల్చివేసిన ఇంటి నెం. 4-51/భాగము. | | |

పైన పేర్కొన్న రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడింది. విఫలమైన యెడల సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ నుండి నోటీసు జారీ చేసిన 60 రోజుల గడువు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

తేది: 15.09.2025,
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్,

సం/- అధీకృత అధికారి,
హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# విద్యా వ్యవస్థపై స్కాలర్షిప్ ఎఫెక్ట్

70 శాతం వరకు మూసివేసిన బడ్జెట్ డిగ్రీ, ఇంటర్ కాలేజీలు

అదే బాటలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు

బకాయిల విడుదలపై ఏకమైన అన్ని విద్యాసంస్థల యాజమాన్యాలు

నేటి నుంచి కాలేజీలు నిరవధిక బంద్



కోదాడ, సెప్టెంబర్ 14 (నినాదం): ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ దెబ్బకు విద్యా సంస్థల్ని మూసి వేసే దశకు చేరుకున్నాయి.! ఇప్పటికే రాష్ట్రంలో 70% వరకు బడ్జెట్ ఇంటర్, డిగ్రీ కాలేజీలు మూతపడ్డాయి. అదే బాటలో ఇంజనీరింగ్, ఫార్మసీ కాలేజీలు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నత విద్యా వ్యవస్థ ప్రమాదపు అంచునా పడిపోతే, గత 3 సంవత్సరాల నుండి ఫీజు రియింబర్స్ మెంట్, స్కాలర్షిప్ బకాయిలు 8000 కోట్ల వరకు ఉన్నాయి. ఈ ఏడాదిలో కేవలం 10 వేల కోట్ల వరకు అంచనా. కేవలం ఎస్సి నిధులు 40 శాతం వరకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇంకా పెండింగ్ 60 శాతం వరకు ఉన్నాయి.. కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సర్టిఫికెట్స్ కొరకు కాలేజీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న పరిస్థితి? ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితులలో యాజమాన్యాలు ఉన్నాయి . స్కాలర్షిప్ స్కీమ్ తో పేద, మధ్య తరగతి విద్యార్థులు నాణ్యమైన విద్యను ప్రైవేట్ కాలేజీలలో పొందుతున్నారు. విద్యార్థులు ఆ స్కీమును ఉపయోగించుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించారు. ప్రస్తుతం పెండింగ్ బకాయిలు విడుదల కాకపోవడంతో 30 సంవత్సరాల నుండి నడుస్తున్న కాలేజీలు మూతపడ్డాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో తీసుకుంటే డిగ్రీ, ఇంటర్ కాలేజీలకు పెండింగ్ బకాయిలు 200 కోట్లు ఉన్నాయి. వీటిలో బోకస్ వచ్చినవి 150 కోట్ల పై మాటే... చేసేదేమి లేక 120 డిగ్రీ కాలేజీలు మూసివేశారు. పరిస్థితి ఇలానే ఉంటే భవిష్యత్తులో ప్రైవేట్ కాలేజీల ఉనికే కష్టమే .

**నేటి నుండి నుండి కాలేజీలు నిరవధిక బంద్:**
నేటి నుండి నుండి ఇంజనీరింగ్, ఫార్మసీ విద్యాసంస్థలు బంద్ ప్రకటించాయి. ఏప్రిల్ నెలలో డిగ్రీ యాజమాన్యాలు కళాశాలలు బంద్ కొనసాగించారు. రాష్ట్రంలో అన్ని కాలేజీలకు తాళాలు కూడా వేశారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ హామీ మేరకు విరమించుకున్నారు. కాని నిధులు విడుదల కాకపోవడంతో మరోసారి బంద్ కు సిద్ధమవుతున్నారు.

### మూడుసార్లు హామీ ఇచ్చిన ప్రభుత్వం..

ఎం.సైదారావు, ప్రైవేట్ కాలేజీ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు



ప్రభుత్వం పెండింగ్ బకాయిలు విడుదలపై ఇప్పటివరకు మూడు సార్లు హామీ ఇచ్చింది. కాని ఇంతవరకు నిధులు విడుదల చేయలేదు. 15 నుండి నిరవధిక బంద్ కొనసాగిస్తాం. బకాయిలు విడుదల చేస్తేనే కాలేజీలు నడపడం జరుగుతుంది.

# మండలంలో అక్రమ నిర్మాణాలను వెలికితీయాలి

రాంజీ కుంటను పూర్తి సర్వే నిర్వహించాలి...

కాలువలో పూడికతీత చేపట్టాలి...

జనసేన మండల అధ్యక్షుడు షేక్ రెహమాన్



దమ్మపేట, సెప్టెంబర్ 14(నినాదం) : మండల కేంద్రంలో ఇటీవల కురుస్తున్న చిన్నపాటి వర్షానికే ప్రధాన రహదారి చెరువులను తలపిస్తుంది. అంతేకాకుండా మండలంలో పలు కాలనీలలో వరద నీరు ఇంటిలోకి చేరి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దింతో గ్రామస్థులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో అధికారుల అనాలోచిత ప్రణాళికలు, ముందుచూపు లేకుండా భారీ భవనాలకు అనుమతులు ఇవ్వడంపై దమ్మపేట జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రెహమాన్ ఒక ప్రకటన లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలో పలు గ్రామాల్లో వర్షాలకు అంతర్గత రహదా రులు దెబ్బతిన్నప్పటికీ వెంటనే మరమత్తులు చేపట్టాల్సిన అధికారులు ఎలాంటి చలనం లేకుండా నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం పట్ల అసహనం వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికే నీటమునుగుతున్న మండల కేంద్రంలోని గాయత్రి నగర్ తోపాటు ప్రధాన రహదారి దుస్థితిపై విచారం వ్యక్తం చేశారు. గాయత్రినగర్ తోపాటు పట్టణ ప్రధాన రహదారిపై నీరు చేరటం ప్రజలు ఇబ్బందులకు గురి కావడానికి ప్రధాన కారణం స్థానిక అధికారులే అని అయన అన్నారు. గాయత్రినగర్ తోపాటు రాంజీ కుంట చుట్టుప్రక్కల ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయన్నారు . అధికారులు పంచాయితీ నిబంధనలకు విరుద్ధంగా భారీ భవనాలు నిర్మిస్తున్న పట్టించుకోవటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే గత అయిదేళ్లుగా పట్టణ కేంద్రంలో అడ్డగోలుగా అనుమతులిచ్చిన అధికారుల అవినీతిని దానికి సహకరించిన నాయకుల చిట్టా బహిర్గతం చేసామని హెచ్చరించారు. వెంటనే రాంజీ కుంట పూడికతీత పనులు చేపట్టాలని, ఎగువనుండి వస్తున్న వరదనీరు సులువుగా వెళ్లే విధంగా కాలువ పూడిక తీయాలని అలాగే రాంజీ కుంట వరద కాలువకు సంబందించిన ఆక్రమలను గుర్తించి పూర్తిస్థాయి లో ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పనుల భూసేకరణ..

# త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### అధికారులతో సమీక్షించిన కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్14 (నినాదం):** జాతీయ రహదారుల నిర్మాణ పనులు వేగంగా పూర్తవడానికి మిగులు భూసేకరణ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అధికారులతో జాతీయ రహదారుల నిర్మాణ పురోగతి పై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఖమ్మం-దేవరపల్లి, నాగపూర్-అమరావతి జాతీయ రహదారుల నిర్మాణం నిర్ణీత సమయంలోగా పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. ఖమ్మం-దేవరపల్లి రహదారికి ధాంసలాపురం వద్ద ఎంట్రీ, ఎక్జిట్ పాయింట్ కొరకు 6.22 ఎకరాల భూసేకరణ చేయాలన్నారు. ఇందులో 3.16 ఎకరాలకు ఇప్పటికే అవార్డ్ పాస్ చేసినట్లు, మిగతా 3.06 ఎకరాలకు భూసేకరణ కు చర్యలు వేగవంతం చేయాలన్నారు. మేజర్ బ్రిడ్జి, వియుపిలు ఈ నవంబర్ లోగా, ఆర్ఓబి డిసెంబర్ లోగా పూర్తి చేయాలన్నారు. కొదుమూరు వద్ద 400 కెవి ఇహెచ్ టి షిఫ్టింగ్ పనులు రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమావేశమై పూర్తిచేయాలన్నారు. నాగపూర్-అమరావతి ప్యాకేజి-1మరియు 2 భూసేకరణ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అక్టోబర్ లోగా పరిహార చెల్లింపులు పూర్తిచేసి, భూమిని స్వాధీనం చేసుకోవాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో ప్రక్రియ సజావుగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఎన్ హెచ్ఏఐ పిడి లు రామాంజనేయ రెడ్డి, దివ్య, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు ఆర్థికసాయం



**పాలేరు, సెప్టెంబర్.14( నినాదం):** తిరుమలాయపాలెం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ తిరుమలాయపాలెం మండల పరిధిలో ఆగస్టు 1వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వరకు మరణించిన కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆదివారం ఆర్థిక సాయం అందజేసింది. తిరుమలాయపాలెం, పిండిప్రోలు, తెట్టెలపాడు, కేశవాపురం, అజ్మీర్ తండా, హైదర్ సాయిపేట, జోగులపాడు, చంద్రు తండా, పాతర్లపాడు, దమ్మాయిగూడెం, ఏలూవారిగూడెం, బీరోలు, బచ్చోడు, బచ్చోడు తండా, జూపేడ, సోలీపురం, కాకరవాయి, సుద్దవాగు తండా, రఘునాధపాలెం, హస్నాబాద్, సుబ్లేడు, ఇస్లావత్ తండా, మహ్మదాపురం, మేడిదపల్లి, తాళ్లచెర్వు, ఎర్రగడ్డ, కొక్కిరేణి గ్రామాల్లోని 70 కుటుంబాలకు ఈ సాయం అందజేయబడింది.కష్టకాలంలో పేదలకు అండగా నిలిచే ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో పర్యటించిన కందాళ



**పాలేరు, సెప్టెంబర్.14( నినాదం):** కూసుమంచి మండలం పలు కుటుంబాల్ని ఓదార్చి మనోధార్యాన్ని కల్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్,రెడ్డి,చౌటపల్లి,గ్రామం నూకల సాయి కిరణ్ జక్కేపల్లి గ్రామం సామ కృష్ణారెడ్డి, కొత్త భూపాల్ రెడ్డి ఇటీవల కాలంలో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి మరియు అనారోగ్యంతో బాధపడుతున్న దేవునితండా,బానోత్ రాందాస్,పెరికసింగారం గ్రామంలో ఆవుల మురళి, తిప్పాని భుజంగారెడ్డి కుటుంబాలను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించిన పాలేరు మాజీ శాసనసభ్యులు కందళ ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య, కార్యదర్శి ఆసిఫ్ పాషా,మాజీ డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్ మాజీ జెడ్పిటిసి రామచంద్రనాయక్,జిల్లా నాయకులు మల్లీడి వెంకన్న,సొసైటీ చైర్మన్లు వాసంశెట్టి వెంకటేశ్వర్లు, నల్లబోలు చంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీలు బజ్జూరి రామ్ రెడ్డి, జర్పుల బాలాజీ నాయక్ కందుల వెంకట్ నారాయణ,మాజీ సర్పంచులు బానోత్ కిషన్ నాయక్,బానోత్ బిక్షం నాయక్,జక్కుల వెంకటేశ్వర్లు,లింగయ్య, పడిశాల గోపి,సోషల్ మీడియా అధ్యక్షుడు బాలకృష్ణ యూత్ ప్రెసిడెంట్ తంగేళ్ల బుచ్చిబాబు గ్రామ శాఖ అధ్యక్షులు మహిళా అధ్యక్షురాలు తిప్పాని అలివేలమ్మ,.పాపిరెడ్డి , శీలం శంకర్,దాసరి బాలకృష్ణ,వడ్త్యా సాయి,బానోత్ శ్రీను నాయక్,పాలతీయ రామ్మూర్తి,ప్రభాకర్ రెడ్డి , వడ్త్యా సైదులు,కొమ్ము వెంకటేశ్వర్లు,సంద్ర బజారు, కొత్త లక్ష్మారెడ్డి,తేజావతు శ్రీను,బులికొండ శ్రీకాంత్ బక్కతట్ల అప్పారావు మండల నాయకులు ఉడుగు వెంకటేశ్వర్లు యాదగిరి, బులికొండ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి బొక్క నరసింహారెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,అంజిరెడ్డి ,జూకూరి జానకి రాములు ,భారీ రమేష్,సతీష్, నాగయ్య,కోటి,బానోత్ చోటే,బానోత్ సుదీర్,వడ్త్యా రాజేష్,ఉదయ్,వడ్త్యా రవి, ప్రసాద్,ఆయా గ్రామాలలో నాయకులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రశాంతంగా లైసెన్స్ సర్వేయర్

## సప్లిమెంటరీ పరీక్షలు

### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్14(నినాదం):** జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆదివారం స్థానిక ఎస్ఆర్&బిజీఎన్ఆర్ కళాశాలలో ఇట్టి పరీక్షలు చేపట్టినట్లు తెలిపారు. ఉదయం సెషన్‌లో చేపట్టిన థియరీ పరీక్షకు 129 మంది అభ్యర్థులకు గాను 128 మంది అభ్యర్థులు హాజరు కాగా, ఒకరు గైర్హాజరు అయినట్లు, మధ్యాహ్నం నిర్వహించిన ప్లాటింగ్ పరీక్షకు 205 మంది అభ్యర్థులకు గాను 202 మంది హాజరుకాగా, ముగ్గురు గైర్హాజరు అయినట్లు కలెక్టర్ తెలిపారు. పరీక్షల నిర్వహణ పర్యవేక్షణ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి శ్రీనివాసులు, సిపిఓ ఎ. శ్రీనివాస్ లు చేపట్టారని కలెక్టర్ అన్నారు.

## జియో థర్మల్ ప్రాజెక్ట్ పరిశీలించిన ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్





**మణుగూరు, సెప్టెంబర్ 15 (నినాదం):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరుగ్రామంలో జియో థర్మల్ ప్రాజెక్టును సింగరేణి ఆధ్వర్యంలో నిర్మించేందుకు ఆ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆదివారం స్థల సేకరణను పరిశీలించారు. ప్రస్తుత ఉత్పత్తి సామర్థ్యం 20 కిలో వాట్స్ విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యంకు అవకాశాలు ఉండే విధంగా పరిశీలించారు. దీనికి సంబంధించిన అధికారులతో సమాలోచనలు జరిపి జియో థర్మం ప్లాంట్ ఉత్పత్తి వ్యయం పెంచుతూ సింగరేణికి అనుసంధానంగా ఏర్పాటు చేసే విధంగా పరిశోధనలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలోనే కాకుండా జియో థర్మల్ ప్లాంట్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి ద్వారా అధిక ఆదాయం సమకూర్చే విధంగా సింగరేణి కాలరీస్ సంస్థ కొత్త ప్రతిపాదన సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. సింగరేణి విస్తరణలో భాగంగా అనేక సంఘ సామాజిక సేవలో భాగంగా సంబంధిత గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలపై కూడా దృష్టి సారించింది. తద్వారా విద్యుత్ ఉత్పత్తితో కూడా సింగరేణి ఆదాయాన్ని పెంపొందించుకునేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు డైరెక్టర్ తెలిపారు. అనంతరం డైరెక్టర్ ప్లానింగ్ శ్రీ కొప్పుల వెంకటేశ్వర్లు మరియు సంబంధిత అధికారులతో సీఎం దుర్గం రామ్ చందర్ ఓసి టు గనిని యు పాయింట్ ద్వారా బొగ్గు ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలగకుండా ఓపెన్ కాస్ట్ గనులలో చేరే వర్షపు నీరును బయటికి పంపే విధంగా ముందస్తు చర్యలు చేపట్టి దానికి సరిపడే మోటార్ కండిషన్లో ఉండేలా సంబంధితఇంజనీర్ అధికారులకు బాధ్యతలు అప్పగించి నిరంతరం పర్యవేక్షించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు ఆయన పేర్కొన్నారు. బొగ్గు రవాణాకు సంబంధించి ఎలాంటి ఆటంకాలు లేకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా జిఎం దుర్గం రామ్ చందర్ డి కనకయ్య ఎక్స్ప్లోరేషన్ శ్రీనివాస్ ఏజీఎం పంకజ్ డీజిఎం రాజకుమార్ ఏరియా ఇంజనీర్ శ్రీనివాస్ ఇన్చార్జి ప్లాంట్ ఆఫీసర్ వీరభద్రరావు శ్రీనివాసరావు ఆర్ అండ్ డి జనరల్ మేనేజర్ ఇంజనీర్ వీరభద్రుడు ఓఎన్జిసి డైరెక్టర్ ఆఫ్ జనరల్ సునీల్ కుమార్ జనరల్ మేనేజర్ ఎస్ ఎస్ మాయ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన మల్లిబాబు యాదవ్



**ఖమ్మం, సెప్టెంబర్ 14(నినాదం):** సెంటర్ ఫర్ సైట్, విజయవాడ వారి ఆధ్వర్యంలో కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో డా: హరి ప్రసాద్ నేతృత్వంలో ఉచిత కంటి వైద్య ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ఆరోగ్య శిబిరాన్ని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ప్రారంభించి, కంటి పరీక్షలు చేయించుకున్నారు. దాదాపు 200 మంది ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ మానవ శరీరంలో కండ్లు ప్రధాన అవయవాలని, కళ్ల ను అశ్రద్ధ చేయకూడదని, మనం ఏ పని చేసినా కళ్ళు లేనిది చేయలేమని, ముఖ్యంగా షుగర్ వ్యాధి పీడితులు తరచుగా డాక్టర్ల వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకుని, వారి సలహా మేరకు మందులు గాని, కళ్ళజోడు గాని వాడాలని సూచించారు. ముఖ్యంగా ఆహార విషయంలో శ్రద్ధ వహించాలని, ఆకుకూరలు తినడం వల్ల కంటి ఆరోగ్యం మెరుగవుతుందని తెలిపారు. ఆరోగ్య శిబిరంలో వందల మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించిన డాక్టర్లకు మరియు వారి సిబ్బందిని అభినందించి, ధన్యవాదాలు తెలుపుకున్నారు. డా. హరి ప్రసాద్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు కళ్ళను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, బయటకు వెళ్లి ఇంట్లోకి వచ్చిన వెంటనే కళ్ళను చన్నీటితో శుభ్రం చేసుకోవాలని, ముఖ్యంగా యువకులు సెల్ ఫోన్ల ను ఎక్కువగా చూడకూడదని, అవసరమైన మేరకే ఉపయోగించుకోవాలని, కంటిలో అతి సున్నితమైన రెటీనా పొర దెబ్బతినే అవకాశం ఉందని దీర్ఘకాలిక కంటి సమస్యలు వచ్చే అవకాశం ఉందని, చాలా జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజేష్, మారుతి, సుదీర్ భానోతు నరసింహ నాయక్, శీలం పుల్లయ్య చల్ల మల్లయ్య, మేకల మల్లికార్జున్, పాటిబండ్ల ప్రసాదు జక్కంపూడి వెంకటేశ్వర్లు, మామిళ్ళ చిన్న నరసయ్య గుండ్ల వెంకన్న, బత్తుల వెంకన్న,రాయల నారాయణ మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# మా స్థలాలకు రక్షణ కల్పించండి

### దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### విలేకరుల సమావేశంలో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్14 (నినాదం):** ఖమ్మం శ్రీనివాస్ నగర్ లో టైలరింగ్ వర్కర్స్ యూనియన్ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల స్థలాలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ హామీ మేరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని టైలరింగ్ వర్కర్స్ యూనియన్ మాజీ అధ్యక్షులు ఆవుల నాగేశ్వరరావు కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆవుల నాగేశ్వరరావు, యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. ఖమ్మం నగరంలోని శ్రీనివాస్ నగర్ కు చెందిన టైలరింగ్ వర్కర్స్ కు 303, 304 సర్వే నెంబర్లలో 108 మందికి అప్పటి అర్బన్ ఎమ్మార్వో పట్టాలు ఇచ్చారని తెలిపారు. అట్టి స్థలములో ఇండ్లు నిర్మించుకోవడానికి ఎలక్ట్రిసిటీ కానీ, రోడ్లు కానీ, వాటర్ సౌకర్యం కాని లేకపోవడంవల్ల కొంత ఆలస్యమైందన్నారు. అయినప్పటికీ కొంతమంది ఎంతో ఖర్చుచేసి 30 ఇండ్లు, 80 బేస్మెంట్స్ నిర్మించుకున్నారని తెలిపారు. ఇళ్ల స్థలాలకు ఎటువంటి సంబంధంలేని అమృతం శ్రీనివాస్ అర్ధరాత్రి ప్రోక్లైన్లతో కట్టిన ఇండ్లు, బేస్మెంట్స్ అన్ని కూల్చివేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అది స్థలంలో అర్ధరాత్రి మట్టి పోశారని వాపోయారు. అదేవిధంగా మళ్ళీ నిర్మించుకున్న ఇండ్లను కూడా కూల్చివేశారని తెలిపారు. పోలీస్, రెవిన్యూ అధికారులకు పదే పదే ఫిర్యాదు చేసిన కాలయాపన చేస్తున్నారే తప్ప పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అమృతం శ్రీనివాస్ కు చెందిన కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు హల్ చల్ చేస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయమై ఇందిరమ్మ ఇండ్ల కోసం మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళామని సహాయం చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమగ్ర విచారణచేసి ప్రభుత్వం ఇచ్చిన లే-అవుట్ మ్యాప్ కు ఆధారంగా హద్దులు నిర్ణయించి మా ఇళ్ల స్థలాలు మాకు అప్పగించి న్యాయం చేయాలని వారు వేడుకున్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిహెచ్.ఎం సుశీల, వి. నరసింహారావు, రచ్చ రామారావు, ఎం.ఎస్ కుమార్, కళావతి, వి. వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## టీజీఈ హైట్స్ ప్రాజెక్టును విజయవంతం చేయండి

### టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 14(నినాదం):** ఈ రోజు పోలేపల్లిలోని రాజీవ్ స్వగృహ సముదాయం నందు ప్రభుత్వ ఉద్యోగుల హౌస్ బిల్డింగ్ సొసైటీకి టెండర్ దక్కినందుకు పత్రిక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఖమ్మం జిల్లా మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు సహకారంతో ప్రభుత్వ ఉద్యోగులకు అతి తక్కువ ధరలో గృహ సదుపాయం కల్పించాలని సదుద్దేశంతో ఈ ప్రాజెక్టును సాధించుకున్నామని కావున ఈ అవకాశాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులు మరియు పోలీస్ డిపార్ట్మెంట్ వారు హొంగార్డులు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. హైదరాబాదులో ఉన్న ఐ రైజ్డ్ బిల్డింగ్స్ కు సరి సమానంగా ఈ ప్రాజెక్టును ఒక మోడల్ ప్రాజెక్టుగా రూపొందించి సంవత్సరంలోపే పూర్తి చేసి ఉద్యోగులకు అందుబాటులోకి తీసుకువస్తామని, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ద్వారా ఈ రాజీవ్ స్వగృహ సముదాయాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులైన ఉపాధ్యాయులు, పెన్షనర్స్ ,గెజిటెడ్, నాన్ గెజిటెడ్, పంచాయతీరాజ్, రెవిన్యూ, శాఖలతో పాటు పోలీస్ శాఖ వారు కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని దానితోపాటు సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగులైన ఎల్ఐసి, బ్యాంకింగ్, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, కె.టి.పి.ఎస్, జెన్కో, ఎఫ్.సి.ఐ కి చెందిన అన్ని రంగాల ఉద్యోగులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని తెలంగాణ రాష్ట్రంలోనే ప్రత్యేక ఒరవడి కలిగిన ఖమ్మం జిల్లాలో ఉద్యోగ కమ్యూనిటీ అంతా ఒకే ప్రాంతంలో ఉండే విధంగా ఈ ప్రాజెక్టును రూపొందించి ఆదర్శవంతంగా ఉండేలా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఎస్బిఐ రిలేషన్ షిప్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ ఎస్బిఐ బ్యాంకు లోన్ ఎలిజిబిలిటీ ఉన్నా వారందరికీ లోన్ ఇస్తామని,హౌసింగ్ లోన్ కు సంబంధించి సందేహాలు కి వివరణ ఇచ్చారు .ఈ రోజు 26 మంది ఎన్రోల్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదేన శ్రీనివాస్ , టీజీ ఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, టీజీవో హౌస్ బిల్డింగ్ సొసైటీ సెక్రటరీ విజయ్ కుమార్, శేష్ ప్రసాద్, రాంబాబు, పుష్ప రాజ్, మాధవరావు,వేల్పుల శ్రీను,వెంకటేశ్వర్లు, టిఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్, ఎస్ .జైపాల్ విజయకుమార్,ఎర్ర రమేష్, తాళ్లూరి శ్రీకాంత్,పెద్దినేని రాధాకృష్ణ, పి ఆర్ టి యు జిల్లా మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వీర తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే

### సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్



**పాలేరు. సెప్టెంబర్. 14( నినాదం):** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో గజ్జల వెంకటయ్య భవనములు సిపిఎం మండల జనరల్ బాడీ సమావేశం కొత్తపల్లి వెంకన్న అధ్యక్షతన జరిగింది ఈ యొక్క సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ పాల్గొని ప్రసంగించారు బండి రమేష్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి వారసులు నిజమైన వారు కమ్యూనిస్టులని వారి ఆధ్వర్యంలో సాగిన పోరాటంలో నాలుగువేల గ్రామాలను విముక్తి చేసి గ్రామ రాజ్యాలు స్థాపించారని నాలుగు లక్షల ఎకరాలను పేదలకు భూమి పంచారని దొరలపై దండెత్తి ఆత్మగౌరవాన్ని చాటిన మహోత్తర పోరాటమని ఆ యొక్క పోరాటంలో పాల్గొనని వారు ఈరోజు మేము వారసులని చెప్పుకోవటం సిగ్గుచేటని ఏనాడు బిజెపి గానీ దాని అనుబంధ సంస్థలు కూడా యొక్క ఉద్యమంలో పాల్గొనలేదని ఈ యొక్క పోరాటాన్ని హిందూ ముస్లిం పోరాటంగా అభివర్ణించటం దారుణం అని ఆనాడు సాయిధ పోరాటంలో ముగ్ధం మొహిద్దిన్ షోయబుల్లాఖాన్ అనేకమంది ముస్లిం యోధులు పాల్గొన్నారు ఇది వర్గ పోరాటంగా జరిగింది తప్ప హిందూ ముస్లిం పోరాటం కాదని త్వరలో గడగడలాడించిన మహొత్తర పోరాటమని దొరలకు పేదవాడికి జరిగిన వర్గ పోరాటమని ఇది హిందూ ముస్లిం పోరాటం చూపటం అన్యాయమని ఆయన అన్నారు ఈ యొక్క సందర్భంగా ఈ నెల 17వ తారీకు సాయంత్రం వీర తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభ ఖమ్మం భక్తురామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ యొక్క సభకు ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా పార్టీ ప్రధాన కార్యదర్శి ఎంఏ బేబీ పాల్గొంటున్నారని ఈ యొక్క సభలో పెద్ద ఎత్తున ప్రజలు కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ యొక్క కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ డి బసీరుద్దీన్ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను తుళ్లూరు నాగేశ్వరరావు దాసరి మహేందర్ వర్షపు వీరన్న బింగి రమేష్ బండారి సైదులు వెంకటేష్ రావుల విజయ్పాల్ రెడ్డి సోమనబోయిన అంజి దొడ్డలింగస్వామి కొమ్ము నాగేశ్వరరావు బానోత్ బాలు పల్లి రమేష్ తంగేళ్ల రమేష్ దొండేటి నిర్మల్ రోడ్ ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు గాదె వరుణ్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు అన్ని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేలకొండపల్లిలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే



**పాలేరు, సెప్టెంబర్.14( నినాదం):** నేలకొండపల్లి మండలం పైనంపల్లి గ్రామానికి చెందిన ఆళ్ల శ్రీనివాసరావు - రాజేశ్వరి కుమార్తె కావ్య వెడ్స్ యశ్వంత్ నూతన దంపతు లను పుష్పగుచ్చం ఇచ్చి అక్షింతలు వేసి ఆశీర్వదించిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అనంతరం అదే గ్రామానికి చెందిన మల్లెల ఉపేంద్ర చారి శైలజల దంపతుల కుమార్తె నూతన పట్టువస్త్రాల కార్యక్రమానికి హాజరై చిన్నారులను శ్రావణి,భువన్ సాయిలను అక్షింతలు వేసి చిన్నారులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు వున్నం బ్రహ్మయ్య బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, అనగాని నరసింహా రావు శాఖమూరి సతీష్, కమదాన ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం డివిజన్ నూతన కమిటీ ఎన్నిక

- అధ్యక్షుడిగా కూచిపూడి నరేష్, కార్యదర్శిగా రావులపాటి నాగరాజు ఏకగ్రీవ ఎన్నిక




**ఖమ్మం,సెప్టెంబర్ 14(నినాదం):** డి.వై.ఎఫ్.ఐ నూతన ఖమ్మం డివిజన్ అధ్యక్షుడిగా కూచిపూడి.నరేష్,కార్యదర్శిగా రావులపాటి.నాగరాజులతో పాటు ఉపాధ్యక్షులుగానూతన డివిజన్ కమిటీ 27 మందితో ,12 మంది ఆఫీస్ బేరర్స్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల రమేష్,బొడ్డు.మధు తెలిపారు.డివిజన్ ఉపాధ్యక్షులు గాయత్రా సాయి, యాట.రాజేష్, దొంతేబోయిన.వినోద్, షేక్.షరీఫ్,పొట్ల.హర్షవర్ధన్, సహాయ కార్యదర్శులుగా యం.డి. రెహమాన్, కొర్లపాటి.రాజేష్, బుద్ధి.సాయి, డివిజన్ కమిటీ సభ్యులుగా యం.డి పాషా, ధన్వన్ బిక్షం, దాసరి.గణేష్, వడానపు.ఉపేందర్, దాసరి.వాసుదేవరాజ్, సల్ల.మహేష్, భూమా.మల్లిఖార్జున్,బత్తుల. లక్ష్మణ్,షేక్.అబ్దుల్,దొంతు.గణేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు కూచిపూడి.నరేష్, రావులపాటి.నాగరాజు లు మాట్లాడుతూ ఖమ్మం యువకిషోరాలు సత్తెనపల్లి.రామకృష్ణ, నర్రా.రమేష్,యర్రా.శ్రీకాంత్ ల స్ఫూర్తితో ఖమ్మంలో బలమైన డి.వై.ఎఫ్.ఐ యువజనోద్యమంనీ నిర్మిస్తామని వారు తెలిపారు.

# చంద్రబాబుకు మోసం వెన్నతో పెట్టిన విద్య

### మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి




**తాడేపల్లి, నినాదం:** వైఎస్ జగన్ హయాంలో రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీ పనులను ప్రారంభిస్తే.. కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటీకరణ చేయాలన్న నిర్ణయంపై మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి ఆగ్రహం వ్యక్తం చేసారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన ప్రతిసారీ చంద్రబాబుకి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలను మోసం చేస్తూ వాళ్ల ఆశలపై నీళ్లు చల్లుతూనే ఉన్నాడని మండిపడ్డారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల విషయంలో చంద్రబాబు, మంత్రులు చెబుతున్న అబద్దాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలు, మేధావులు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం సామాజిక బాధ్యతగా పేదవాడికి అందించాల్సిన విద్య, వైద్యాన్ని ఎప్పటికప్పుడు విజయవంతంగా పక్కదారి పట్టించడం చంద్రబాబుకు అలవాటు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పేదల దగ్గర నుంచి యూజర్ ఛార్జీల పేరిట ముక్కు పిండి వసూలు చేయడమే తప్ప వారికి నాణ్యమైన వైద్యాన్ని ఉచితంగా అందించాలన్న ఆలోచన చంద్రబాబుకు ఏనాడూ లేదు. పేదవాడు ఎప్పుడూ పేదరికంలోనే ఉండాలని.... మేం మాత్రం పెత్తనం చేయాలన్న ధోరణి చంద్రబాబుకు పుట్టుకతో వచ్చింది. ఎన్నిసార్లు అధికారంలోకి వచ్చినా చంద్రబాబుది కుక్కతోక వంకర బుద్ధి. ఎన్నికల ముందు ప్రజల నుంచి ఓట్లు దండుకోవడం కోసం కళ్లార్పకుండా ప్రజలకు అబద్దపు హామీలివ్వడం బాబుకు వెన్నతో పెట్టిన విద్య.

**వైఎస్ జగన్ చారిత్రాత్మక నిర్ణయం**

ప్రభుత్వ మెడికల్ కాలేజీల ఏర్పాటు అనేది వైయస్.జగన్ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం. మేధావులు, విజ్ఞులు కూడా దీనిపై ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలో 11 మెడికల్ కాలేజీలు ఉంటే... 2019-24 తర్వాత వైయస్.జగన్ హయాంలో నీతిఆయోగ్ గైడ్ లైన్స్ ప్రకారం ప్రతి పార్లమెంటు నియోజకవర్గానికి ఒక మెడికల్ కాలేజీ ఉండాలన్న ప్రతిపాదనను అందిపుచ్చుకుని ఏకంగా 17 కొత్త మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. ఆ రోజు వైయస్.జగన్ గారు తీసుకున్న నిర్ణయం మాకందరికీ ఆశ్చర్యం కలిగించింది. ఇదే విషయాన్ని ఆయనతో ప్రస్తావిస్తే... ఏటా మనం ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ. 3వేల కోట్లు ఖర్చుపెడుతున్నాం, దానితో పోల్చుకుంటే వీటి నిర్మాణం కష్టం కాదని చెప్పారు. మరోవైపు కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితులను మనం చూశాం. రాష్ట్ర విభజన తర్వాత అత్యాధునిక వైద్యం అందించే ఆసుపత్రులు హైదరాబాద్ లో ఉండిపోయాయి. అలాంటి పరిస్థితుల్లో మనం చెన్నై, బెంగుళూరులో కూడా ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందే అవకాశం కల్పించాం. కానీ శాశ్వతంగా మన రాష్ట్రంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందేలా తయారు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకోవడానికి ఇదే మంచి సమయం అని ఏకంగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటుకు నిర్ణయించారు.

**అయినా సొంత మీడియాలో తప్పుడు రాతలు..**

ప్రతి ప్రభుత్వ బోధనాసుపత్రి పరిధిలో 500 పడకల ఆసుపత్రి, మెడికల్, నర్సింగ్, పారా మెడికల్ కాలేజీలన్నింటినీ ఒకే గొడుగు కింద తీసుకొచ్చి అత్యుత్తమ వైద్య విద్యను, వైద్యాన్ని అందించే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు. ఇంత గొప్ప పనిని ప్రశంసించకపోగా.. తమ చేతిలో మీడియా ఉందని తప్పుడు రాతలు రాస్తూ, తప్పుడు ప్రచారంతో విద్యావంతులను సైతం తప్పుదారి పట్టిస్తున్నారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 50 శాతం సీట్లను కొంత రుసుముతో పేమెంట్ కోటా తరహాలో చేసి ఆ వచ్చిన మొత్తాన్ని ఆయా కాలేజీల నిర్వహణ, అభివృద్ధికి ఉపయోగించాలని ప్రతిపాదన చేస్తే... ఆ రోజు ఎన్నికల ముందు పవన్ కళ్యాణ్, లోకేష్ లు దానిపైన కూడా తీవ్ర విమర్శలు చేశారు. తాము అధికారంలోకి వస్తే...ఆ విధానాన్ని రద్దు చేస్తాం.. పేదల సీట్లు అమ్ముకుంటారా అంటూ పెద్ద, పెద్ద మాటలు మాట్లాడారు. ఇవాళ అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం కాలేజీలనే ప్రైవేటుకు ధారాదత్తం చేస్తామనడం ఎంతవరకు సమంజసం. వాస్తవానికి ఇవాల ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఉన్న ప్రవైటు ఆసుపత్రులన్నీ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నియంత్రణలో పనిచేయాలి. కానీ వాటిని మనం ఏ మేరకు కంట్రోల్ చేయగలుగుతున్నామన్న విషయం అందిరికీ తెలిసిందే. అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ రంగంలో ఉన్న వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేస్తామనడం దారుణం.

**ఇవిగో మెడికల్ కాలేజీలు..**


వైఎస్ జగన్ ప్రభుత్వ నేతృత్వంలో ఏకంగా 17 మెడికల్ కాలేజీల కోసం అనుమతిలు తెచ్చి, స్థల సేకరణ పూర్తి చేయడంతో పాటు పనులు కూడా మొదలుపెట్టారు. వీటిలో 7 కాలేజీల నిర్మాణాన్ని పూర్తి చేయగా.. 5 మెడికల్ కాలేజీల్లో తరగతులు కూడా ప్రారంభమయ్యాయి. మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత పులివెందుల మెడికల్ కాలేజీకి 50 సీట్లు వస్తే.. వద్దని ఎంసిఐ కు లేఖ రాశారు. మౌలిక సదుపాయాలు, మెడికల్ ఎక్విప్ మెంట్, సాంకేతిక పరిజ్ఞానం విషయంలో ప్రైవేటు మెడికల్ కాలేజీలకు కూడా అందని విధంగా వైఎస్ జగన్ హయాంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను నిర్మించారు. బాధ్యత గల ప్రభుత్వంగా మిగిలిన మెడికల్ కాలేజీల నిర్మాణాలను పూర్తి చేయాల్సింది పోయి, వాటిని ప్రైవేటు పరం చేయడానికి... చంద్రబాబు సహా మంత్రులు మాట్లాడుతున్న పచ్చి అబద్దాలు చూస్తుంటే అసహ్యం కలుగుతోంది. బాపట్లలో మెడికల్ కాలేజీ గురించి కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతూ.. చెరువులో కడుతున్నారని చెబుతున్నారు. నువ్వు చెబుతున్న ఐకానిక్ టవర్ నిర్మాణం నీటిలో మునిగిపోతే.. నీటిని తోడడానికే కోట్లు ఖర్చు పెడుతున్నారు. రాజధాని నిర్మాణం కోసం వేలాది ఎకరాలు కేటాయించి.. ఆ రైతులను గాలికొదిలి, మరలా మరో 40 వేల ఎకరాలు అవసరం అని చెబుతున్నారు. అంతా మాటల కనికట్టు తప్ప చేతల్లో ఏమీ కనిపించడం లేదు. ఈ నేపధ్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఒక్కటే విషయం స్పష్టం చేస్తున్నాం. ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై వాస్తవాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి మీరే నిజాలు నిగ్గు తేల్చాలని కోన రఘుపతి ప్రజలకు, మేధావులకు విజ్ఞప్తి చేశారు. ప్రజా ఆస్తిని ప్రజలే కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంచలన నిర్ణయం



**అమరావతి, నినాదం:** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సంచలన నిర్ణయం తీసుకుంది. తొలిసారి తమ జట్టుకు ఓ విదేశీయుడిని హెడ్ కోచ్‌గా నియమించింది. 2025-26 సీజన్‌కు పురుషుల సీనియర్ జట్టు హెడ్ కోచ్‌గా న్యూజిలాండ్‌కు చెందిన గ్యారీ స్టెడ్ ఎంపిక చేయబడ్డాడు. స్టెడ్ 2021లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ గెలిచిన న్యూజిలాండ్‌కు హెడ్ కోచ్‌గా పని చేశాడు. ఆ ఎడిషన్ ఫైనల్లో న్యూజిలాండ్ భారత్‌ను ఓడించి టెస్ట్ ఛాంపియన్‌గా అవతరించింది. 53 ఏళ్ల స్టెడ్ తన కోచింగ్ ప్రయాణంలో న్యూజిలాండ్‌ను వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో పాటు 2019 వన్డే వరల్డ్‌కప్, 2021 టీ20 వరల్డ్‌కప్, 2025 ఛాంపియన్స్ ట్రోఫీలో ఫైనల్స్‌కు చేర్చాడు. స్టెడ్ ఆధ్వర్యంలో న్యూజిలాండ్ గతేడాది భారత్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. 268 అంతర్జాతీయ మ్యాచ్‌లకు కోచ్‌గా వ్యవహరించిన స్టెడ్.. ఆంధ్ర క్రికెట్‌ను ఏమేరకు ముందుకు తీసుకెళ్తాడో చూడాలి. ఏసీఏలో భాగం కావడంపై స్టెడ్ స్పందిస్తూ.. ఇక్కడి క్రికెట్ పట్ల ఉన్న అభిమానం అద్భుతంగా ఉంది. ACA అభివృద్ధి పట్ల చూపుతున్న నిబద్ధత నాకు ఎంతో ప్రేరణనిచ్చింది. ఆటగాళ్లతో కలిసి పని చేయడం కోసం ఎదురు చూస్తున్నానని అన్నాడు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌కు పని చేయనున్న తొలి విదేశీ కోచ్ స్టెడ్. గతంలో చాలామంది ఫారిన్ కోచ్‌లు భారత దేశవాలీ జట్టకు కోచ్‌లుగా వ్యవహరించారు. మైఖేల్ బెవాన్ ఒడిషాకు, లాన్స్ క్లూసెనర్ త్రిపురకు, డేవ్ వాట్‌మోర్ కేరళ, బరోడా జట్లకు.. ఇంతికాబ్ ఆలం పంజాబ్‌కు, డారెన్ హొల్డర్, షాన్ విలియమ్స్, డెర్మాట్ రీవ్ మహారాష్ట్ర జట్టుకు వేర్వేరే దఫాల్లో కోచ్‌లుగా పని చేశారు.

## స్పా ముసుగులో గుట్టుగా వ్యభిచారం



**విశాఖపట్నం, నినాదం:** గాజువాక లోని ఒక స్పా సెంటర్‌పై గాజువాక పోలీసులు, సిటీ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది శనివారం దాడి చేశారు. అందులో గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న వ్యభిచారాన్ని రట్టు చేశారు. పాతగాజువాకలోని సీఎంఆర్ సెంట్రల్‌కు సమీపంలోని ఎస్ఎస్ థాయ్ స్పా సెంటర్‌లో వ్యభిచారం జరుగుతుందన్న సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ సిబ్బంది గాజువాక పోలీసులతో కలిసి దాడి చేశారు. అక్కడ వ్యభిచారం జరుగుతుండటంతో స్పా సెంటర్ నిర్వాహకురాలు సహా ఒక విటుడిని అరెస్టు, ఐదుగురు బాధితులను అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్టు గాజువాక సీఐ పార్థసారధి తెలిపారు. జోన్-2 టాస్క్‌ఫోర్స్ సీఐ అప్పలనాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ దాడిలో ఎస్ఐ భరత్, సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేల్‌కు తరలిపోయిన కంపెనీ

### మంత్రి ఆనం ఫైర్



**నెల్లూరు, నినాదం:** నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేయాల్సిన కంపెనీ కడప జిల్లా బద్వేల్‌కు తరలిపోయిన విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఈ వ్యవహారం తాజాగా తెరపైకి వచ్చింది. వైసీపీ నేతలపై టీడీపీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల్లూరు జిల్లాకు కూటమి ప్రభుత్వంలో తాగు, సాగు నీరు అందించలేకపోతున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శలు చేస్తున్నారు. ఇందుకు టీడీపీ నాయకులు సైతం స్ట్రాంగ్ కౌంటర్లు ఇస్తున్నారు. గత ప్రభుత్వంలో జరిగిన తప్పులను ఎత్తి చూపుతూ విమర్శలు కురిపిస్తున్నారు. తాజాగా నంద్యాల జిల్లా సోమశిల ప్రాజెక్టు రెండు క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని పెన్నా నదిలోకి మంత్రి ఆనం విడుదల చేశారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. మాజీ మంత్రి మేకపాటి రాజమోహన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కృష్ణాపురం దగ్గర నవోదయ స్కూలు ఏర్పాటుకు భూమి ఇచ్చి వైసీపీ నేతలు మూడింతల ప్రభుత్వ భూమిని తీసుకున్నారని ఆరోపించారు. నియోకవర్గంలో చెరువులను చెడగొట్టి రైతులకు నీరు లేకుండా చేశారని మండిపడ్డారు. రైతుల హక్కులను హరించే చట్టాన్ని తీసుకొచ్చి వారిని నాశనం చేశారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టాలను రద్దు చేశామని తెలిపారు. గత 20 ఏళ్లలో ఉదయగిరి, మర్రిపాడు మండలాలకు మేకపాటి కుటుంబం గుక్కెడు నీళ్లు ఇవ్వలేకపోయిందని విమర్శించారు. సోమశిల హైలెవల్ కెనాల్ పనుల్లో జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని చెప్పారు.

# మా కుమారుడిది ముమ్మాటికీ హత్యే.!

### పక్కా స్కెచ్‌తోనే చెన్నై తీసుకెళ్లి హతమార్చారు..

### ప్రేమించాడని నెపంతోనే యువతి కుటుంబ సభ్యులు ఘాతుకం

### తమ కుమారుడి మృతిపై నిష్పాక్షికంగా విచారణ చేపట్టాలి

### మృతుడు నవీన్ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యుల డిమాండ్



**దేవరాపల్లి, నినాదం:** తమ కుమారుడు ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని, ఇది ముమ్మాటికే హత్యేనని దేవరాపల్లి మండలం కాశీపురానికి చెందిన డెక్క నవీన్ తల్లిదండ్రులు చెబుతున్నారు. డెక్క నవీన్(23) చెన్నైలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంగతి తెలిసిందే. స్నేహితులతో కలిసి తీర్థయాత్రకు వెళ్లిన తమ కుమారుడు నవీన్ మేడ మీద నుంచి కింద పడి చనిపోయాడంటూ ఓ యువతి ఫోన్ నుంచి మరో యువకుడు ఫోన్ చేసి చెప్పడం పట్ల వారు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. తమ కుమారుడు ప్రేమించిన రాంబిల్లి మండలం వెంకటాపురానికి చెందిన యువతితో పాటు ఆమె తల్లి, వారి బంధవులు పథకం ప్రకారం తమ కుమారుడిని తీర్థ యాత్ర పేరుతో తీసుకెళ్లి హతమార్చారని మృతుడి తల్లిదండ్రులు రాంబాబు, విజయ, చెల్లెలు రేష్మ ఆరోపించారు. నవీన్ మృతిపై నిష్పాక్షికంగా విచారణ చేసి దోషుల్ని కఠినంగా శిక్షించాలంటూ వారు డిమాండ్ చేశారు. ప్రేమిస్తే ఇంత దారుణంగా హతమారుస్తారా అంటూ గుండెలవిసేలా రోదించారు. తమకు న్యాయం జరిగేంత వరకు న్యాయ పోరాటం చేస్తామన్నారు. హోంమంత్రిని, ఎస్పీని, ఎమ్మెల్యేను కలిసి తమ కుమారుడి మృతిపై విచారణ చేసి న్యాయం చేయమని కోరతామని శనివారం విలేకర్లకు మృతుడి తల్లిదండ్రులు తెలిపారు.

**బతుకుతెరువు కోసం అచ్యుతాపురం వలస**

కాశీపురానికి చెందిన నవీన్ కుటుంబం సుమారు 12 సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం అచ్యుతాపురం మండలం చినపూడి గ్రామానికి వలస వెళ్లారు. నవీన్ తండ్రి రాంబాబు అక్కడ ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ పిల్లలను చదివిస్తున్నారు. ఇంటర్, ఐటీఐ చదివిన నవీన్ అథ్లెటిక్స్‌లో జాతీయ స్థాయి క్రీడాకారుడిగా ఎదిగి రాణిస్తున్నాడు.

అతను చదువుకునే సమయంలో తనతో చదివిన అదే ప్రాంతానికి చెందిన ఓ యువతితో స్నేహం ఏర్పడింది. అది ప్రేమగా మారింది. ఆమె మరో రాష్ట్రంలో చదువుతుండగా, నవీన్ రెండు నెలల కిందట తమ కుటుంబం నివాసం ఉంటున్న ప్రాంతంలోని ఓ ప్రైవేటు కంపెనీలో చిరు ఉద్యోగంలో చేరాడు. ఈ క్రమంలో స్నేహితులతో కలిసి తీర్థయాత్రలకు వెళుతున్నానంటూ నవీన్ తన తల్లికి చెప్పి ఈ నెల 8వ తేదీ ఉదయం 5.30 గంటల ప్రాంతంలో ఇంటి నుంచి బయలుదేరి వెళ్లాడు. ఎప్పటికప్పుడు తల్లికి ఫోన్ చేసేవాడు. 10న ఉదయం 11 గంటల ప్రాంతంలో అరుణాచలం ఆలయానికి వెళ్లిన నవీన్ తన తల్లితో అక్కడి నుంచే వీడియో కాల్ చేసి మాట్లాడాడు. అదే రోజు రాత్రి 9.30 గంటల ప్రాంతంలో నవీన్‌కి తల్లి విజయ ఫోన్ చేయగా, చెన్నై వెళ్తున్నామంటూ చెప్పాడు. ఈ నెల 11న (గురువారం) ఉదయం తన కుమారుడు ప్రేమిస్తున్న యువతి ఫోన్‌తో మరో యువకుడు మాట్లాడుతూ నవీన్ మేడపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని తల్లి విజయకు చెప్పారు.

**కాశీపురంలో విషాదఛాయలు**

నవీన్ మృతితో స్వగ్రామం కాశీపురంలో విషాదఛాయలు అలముకున్నాయి. చెన్నై నుంచి నవీన్ మృతదేహాన్ని శనివారం ఉదయం కాశీపురానికి తీసుకువచ్చారు. ఆనందపురం నుంచి నవీన్ స్నేహితులు, కుటుంబ సభ్యులు బైక్ ర్యాలీతో స్వగ్రామం తీసుకువచ్చారు. కుమారుడి మృతదేహాన్ని చూసి తల్లిదండ్రులు భోరున విలపించిన తీరు అందర్నీ కంటనీరు పెట్టించింది. తమలాంటి కడుపు కోత మరెవ్వరికి రాకూడదంటూ మృతుడి తల్లి రోదించింది. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, అశ్రునయనాల మధ్య కాశీపురం శ్మశానవాటికలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు.

**చెన్నైలో కేసు నమోదు**

నవీన్ మృతిపై అతని మేనమామ నాళం వాసు చెన్నైలోని కె-10 కొయంబేడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం మృతదేహానికి పంచనామా, పోస్టుమార్టం పూర్తి చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు. పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా హత్య, ఆత్మహత్య అని నిర్ధారణకు వస్తామని పోలీసులు చెప్పినట్లు సమాచారం.

# 2030 నాటికి ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్

### మంత్రి సత్యకుమార్



**అమరావతి, నినాదం :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2030 నాటికి భారత్ ను ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దుతారని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ఆదివారం విశాఖపట్నంలో నిర్వహించిన సారథ్యం బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. డబుల్ ఇంజిన్ సర్కార్ తో ఏపీని అభివృద్ధి చేస్తూ.. ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. కేంద్రం, రాష్ట్రంలో సమర్థవంతమైన నాయకులు పరిపాలిస్తున్నారని, రాష్ట్రంలో బీజేపీని భౌగోళికంగా విస్తరించేలా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. బీజేపీ అభివృద్ధిని కాంక్షించే పార్టీ అన్నారు. వెంటిలేటర్ పై ఉన్న ఆంధ్రప్రదేశ్ ను మళ్లీ అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రధాని మోదీ ఎంతో సహకారం అందించారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అనేక పథకాలు అమలు చేస్తోందని, ఇప్పటి వరకూ 10 కేంద్ర సంస్థలు రాష్ట్రానికి వచ్చాయని తెలిపారు. మోదీ చొరవతోనే దివాలా తీసిన రాష్ట్రం గాడిన పడిందన్నారు. బీజేపీ జెండా, అజెండా ప్రజల్లో మమేకం కావాలని మంత్రిసత్యకుమార్ పిలుపునిచ్చారు. కాగా.. సారథ్యం సభకు బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా హాజరవ్వగా.. బీజేపీ నేత మాధవ్ ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అరకు కాఫీ, ఏటికొప్పాక బొమ్మలు, పొందూరు ఖాదీ కళాకృతులు, ఇతర స్టాల్స్ ను నడ్డా సందర్శించారు. సారథ్యం టేబుల్ బుక్ ను జేపీ నడ్డా విడుదల చేయగా, ఆయన్ను మాధవ్ గజమాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

## జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం 'కూటమి'కి ఉందా?



**తాడేపల్లి, నినాదం :** ఏపీలో ఎమ్మెల్యేల దౌర్జన్యాలు పరాకాష్టకు చేరాయని వైఎస్సార్‌సీపీ నేత టీజేఆర్ సుధాకర్‌బాబు మండిపడ్డారు. ఆదివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ శ్రేణులపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి పాలనలో దళితులపై దారుణంగా దాడులు జరుగుతున్నాయి. కృష్ణా జిల్లాలో ఓ ఆర్ఎంపీపై జనసేన నేతలు దాడి చేశారని సుధాకర్‌బాబు నిప్పులు చెరిగారు. "గతంలో వైఎస్ జగన్ పట్ల లోకేష్, పవన్ అసభ్యంగా మాట్లాడారు. వైఎస్ జగన్ పట్ల అసభ్యంగా మాట్లాడిన లోకేష్, పవన్‌పై ఎందుకు చర్యల తీసుకోలేదు. వైఎస్ జగన్ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం కూటమి నేతలకు ఉందా" అంటూ సుధాకర్‌బాబు నిలదీశారు. "చంద్రబాబు మాటలకు.. చేతలకు పొంతన ఉండదు. ఎస్పీల సమావేశంలో చంద్రబాబు మాటలు ఆశ్చర్యాన్ని కలిగించాయి. టీడీపీ ఎమ్మెల్యేలు చెప్పినట్లు చేయాలని ఎస్పీలకు సూచించారు. చంద్రబాబు అధికారంలో ఉన్న సమయంలో జరిగిన ఘటనలు చూస్తుంటే రాష్ట్రంలో అశాంతి కనిపిస్తుంది. ఆయన అసమర్థ పాలన గురించి జనం మాట్లాడుకోకుండా డైవర్షన్స్ చేస్తుంటారు. అభూత కల్పనలతో ప్రజలను ఏమార్చే ప్రయత్నం చేస్తూనే ఉంటారు. వాళ్లకు అనుకూలమైన పోలీసులకే పోస్టింగులు ఇస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించింది. ..రెడ్‌బుక్ రాజ్యాంగంలో మీరు రాసుకున్న పేర్లకు లేని ఆధారాలు సృష్టించి కేసులు పెడుతున్నారు. పవన్‌పై ఒక్క మాట జారిన వ్యక్తిపై కేసులు పెట్టారు. మోకాళ్లపై కూర్చోబెట్టి కొట్టారు. గతంలో పవన్ మాట్లాడిన మాటలకు ఆయనపై ఎన్ని కేసులు పెట్టాలి. వాడు, వీడు.. యూస్ లెస్ ఫెలో అని మాట్లాడిన లోకేష్ పై ఎందుకు కేసులు పెట్టలేదు. మీ ప్రభుత్వంపై ప్రతీ ఒక్కరికీ నమ్మకం పోయింది. బాధితులపై తిరుగు కేసులు పెడుతున్న మీరు పోలీసులను కూర్చోబెట్టుకుని ఏం చెప్తారు" అంటూ సుధాకర్‌బాబు ప్రశ్నించారు.


## బీజేపీలో చేరిన మాజీ ఎమ్మెల్సీ పోతుల సునీత దంపతులు



**అమరావతి, నినాదం :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల్లో చేరికలు పెరిగాయి. గతంలో వైసీపీ పార్టీ నుంచి గెలిచిన వారు, ఓడిపోయిన వారి.. ఆ పార్టీకి రాజీనామా చేసి.. కూటమిలోని పార్టీలలో చేరిపోతున్నారు. ఈ క్రమంలో వైసీపీ నుంచి ఎమమ్మెల్సీగా గెలిచిన పోతుల సునిత దంపతులు ఈ రోజు బీజేపీలో చేరారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా సమక్షంలో వారు పార్టీలో చేరగా వారికి నడ్డా పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. కాగా పోతుల సునీత 2017లో టీడీపీ నుంచి మొదటి సారి ఎమ్మెల్సీగా గెలవగా.. 2019లో చీరాల నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు ప్రయత్నించారు. అయితే టీడీపీ టికెట్ ఇవ్వక పోవడంతో 2020లో రాజీనామా చేసి.. నాటి అధికార వైసీపీలో చేరింది. అనంతరం ఆమె ఎమ్మెల్సీగా పోటీ చేసి గెలవగా.. సంవత్సరం కిందట.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసీపీకి, తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసింది. అయితే మొదట ఆమె తిరిగి టీడీపీ పార్టీలో చేరనున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, చివరికి బీజేపీలో చేరి పోయారు.

# ప్రధాని మోడీ గుండెల్లో ఏపీ ఉంది

### జేపీ నడ్డా కీలక వ్యాఖ్యలు



**అమరావతి, నినాదం :** ప్రధాని మోడీ గుండెల్లో ఆంధ్రప్రదేశ్ ఉందని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ చేపట్టిన 'సారథ్యం యాత్ర' ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన పాల్గొన్నారు. ఏపీ ప్రజల గుండెల్లో మోడీ ఉన్నారని జేపీ నడ్డా తెలిపారు. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఏపీ ప్రగతి పథకంలో ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. మోడీ పాలనలో అభివృద్ధి పథంలో దేశం దూసుకుపోతుందని, ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. 2014కు ముందు దేశంలో వారసత్వ రాజకీయాలు నడచాయని, దాని వల్ల అవినీతి పేట్రేగిపోయిందన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో 12 ఏళ్లుగా దేశం అభివృద్ధిలో వెనక్కి చూడటం లేదన్నారు. త్వరలోనే భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని జేపీ నడ్డా తెలిపారు.

## వరుస సెలవుల ఎఫెక్ట్..

### తిరుమలలో భారీగా పెరిగిన భక్తుల రద్దీ



**తిరుమల, నినాదం :** కలియుగ ప్రత్యక్ష దైవం అయిన తిరుమల తిరుపతి వేంకటేశ్వర స్వామి ఆలయం లో భక్తుల రద్దీ కొనసాగుతోంది. శుక్రవారం వరకు సాధారణంగా ఉన్న రద్దీ.. శని, ఆదివారం వరుస సెలవులు రావడంతో.. ఒక్కసారిగా తాకిడి పెరిగి పోయింది. దీంతో ఆదివారం తెల్లవారుజామున శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. దీంతో ప్రస్తుతం తిరుమల కొండపై ఉన్న అన్ని కంపార్ట్మెంట్లు నిండిపోయి.. కృష్ణతేజ గెస్ట్ హౌస్ వరకు క్యూ లైన్లలో భక్తులు వేచి ఉన్నారు. ఈ క్రమంలో టోకెన్ ఉన్న భక్తులకు శ్రీవారి దర్శనానికి 5 గంటల సమయం పడుతుండగా.. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనానికి 24 గంటల సమయం పడుతున్నట్లు టీటీడీ అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే శనివారం తిరుమల శ్రీవారిని 82149 భక్తులు దర్శించుకోగా.. 3.85 కోట్ల హుండీ ఆదాయం వచ్చినట్లు టీటీడీ ప్రకటించింది.

## ఆ విషయంలో ఎన్టీఆర్ చాలా కృషి చేశారు


### రాజ్యసభ డిప్యూటీ చైర్మన్



**తిరుపతి, నినాదం :** తిరుపతిలో నిర్వహించిన జాతీయ మహిళా సాధికారిత సదస్సులో ఎన్టీఆర్ పేరు ప్రస్తావనకు వచ్చింది. స్వయంగా రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ సింగ్ గుర్తు చేశారు. మహిళా సాధికారితకు నందమూరి తారకరావు ఎంతో కృషి చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్‌కు ప్రణామాలు అంటూ సభను హరివంశ్ నారాయణ సింగ్ ఉత్తేజపరిచారు. అభివృద్ధి చెందిన దేశాల్లో మహిళలకు ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు. మహిళ సాధికారత కోసం ప్రధాని మోడీ చాలా కార్యక్రమాలు నిర్వహించారన్నారు. బీహార్ ఎన్నికల్లో తొలిసారిగా మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించామని చెప్పారు. జన్ ధన్ యోజనలో మహిళలకు సగానికి పైగా ఖాతాలున్నాయన్నారు. టెక్నాలజీ హబ్‌గా ఉమ్మడి ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు తీర్చిదిద్దారని గుర్తు చేశారు. ఏపీలోనే తొలిసారిగా నైపుణ్య గణనను చేపట్టారన్నారు. శ్రీసిటీలో మహిళా ఉద్యోగులు సగానికిపైగా ఉన్నారని హరివంశ్ సింగ్ పేర్కొన్నారు.

## ఒక్క రోజులో సాధ్యం కాదు

### మహిళా సాధికారతపై స్పీకర్ సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, నినాదం :** ఒక్క రోజులో మహిళా సాధికారత సాధ్యం కాదని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాసంచలన వ్యాఖ్యలు చేశారు. తిరుపతిలో జాతీయ మహిళా సాధికారత సదస్సు జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న ఆయన మహిళలకు గౌరవం ఇవ్వాలని, అది మన సంప్రదాయమని చెప్పారు. దేశంలో ఆధ్యాత్మిక, సామాజిక ఉద్యమాల్లో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్య పోరాటంలోనూ కీలకంగా వ్యవహరించారని గుర్తు చేశారు. మహిళల భాగస్వామ్యం లేకుండా ఏ దేశమూ అభివృద్ధి చెందలేదన్నారు. సామాజిక బంధాలను ఛేదించుకుని చాలా ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించారని తెలిపారు. మహిళల కోసం రాజ్యాంగంలో చాలా నిబంధనలు రూపొందించబడ్డాయన్నారు. ప్రపంచంలోనే ముఖ్యంగా దేశంగా భారత దేశం అవతరించడానికి కారణం మహిళని స్పీకర్ పేర్కొన్నారు. మహిళా నాయకత్వం కొన్ని శతాబద్ధాలకు ముందే మొదలైందని, చాలా రంగాల్లో అగ్రస్థానంలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుత రాష్ట్రపతి ముర్ము ఆదివాసీ నేపథ్యం నుంచి వచ్చారని తెలిపారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నామని స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యం-జీవన విధానమా?

# పాలనా విధానమా?




ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 15న అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని జరుపు కుంటారు. ప్రజాస్వామ్యం అనేది కేవలం ఒక పాలనా విధానం మాత్రమే కాదు, అది మానవ హక్కులను, స్వేచ్ఛను, సమానత్వాన్ని, గౌరవాన్ని కాపాడే జీవన విధానం. ఈ దినోత్సవాన్ని ఏర్పాటు చేయడం వెనుక ఉద్దేశం ప్రజాస్వామ్య సూత్రాలను, విలువలను ప్రోత్సహించడం, ప్రజాస్వామ్య ప్రభుత్వాల ప్రాముఖ్యతను గుర్తు చేయడం. 2007 డిసెంబర్ 8న ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రత్యేక తీర్మానం ఆమోదించి ఈ దినోత్సవానికి అధికారిక గుర్తింపు ఇచ్చింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం ప్రపంచ దేశాలు ప్రజాస్వామ్య విజయాలను జరుపుకుంటూ, దాని ఎదుర్కొనే సవాళ్లను చర్చిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా ఇచ్చే సందేశం ప్రతి దేశ నాయకత్వానికి, పౌర సమాజానికి మార్గదర్శకం అవుతోంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలచే, ప్రజల కోసం, ప్రజలే నడిపించే పాలనా విధానం. ఇందులో ప్రజలకు ప్రతినిధులను ఎన్నుకునే హక్కు ఉంటుంది. సమానత్వం, ప్రాథమిక హక్కులు, చట్ట పాలన, బహుళ పార్టీ వ్యవస్థ, పత్రికా స్వేచ్ఛ, మైనారిటీల రక్షణ వంటి విలువలు దాని పునాది. అమెరికా అధ్యక్షుడు అబ్రహాం లింకన్ చెప్పినట్టుగా "ప్రజల పాలన, ప్రజల కోసం, ప్రజలచే" అనే వాక్యం ప్రజాస్వామ్య సారాంశాన్ని ప్రతిబింబిస్తుంది. అయితే ప్రజాస్వామ్యం సవాళ్లను ఎదుర్కొంటోంది. రాజకీయాల్లో ధనం, బలగాల ప్రభావం పెరగడం, సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడం, అంతర్గత విభేదాలు, మైనారిటీలపై వివక్ష, ప్రతిపక్ష స్వరాన్ని అణచివేయడం వంటి అంశాలు ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తున్నాయి. ఇటీవల గ్లోబల్ డెమోక్రసీ ఇండెక్స్ నివేదికలు కూడా అనేక దేశాల్లో ప్రజాస్వామ్య సూచీలు పడి పోతున్నాయని చూపిస్తున్నాయి. ఉదాహరణకు 2024లో విడుదలైన నివేదిక ప్రకారం 167 దేశాల్లో కేవలం 24 దేశాలు మాత్రమే పూర్తిస్థాయి ప్రజాస్వామ్యం గా కొనసాగుతున్నాయి. మిగతా దేశాలు లోప భూయిష్ట ప్రజాస్వామ్యాలు లేదా మిశ్రమ పాలనలుగా వర్గీకరించ బడ్డాయి. భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం. 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి సార్వభౌమ ప్రజాస్వామ్య గణతంత్రంగా కొనసాగుతోంది. విభిన్న మతాలు, భాషలు, జాతులు కలిసికట్టుగా జీవిస్తూ సాధారణ ఎన్నికల ద్వారా ప్రభుత్వాలను ఎన్నుకోవడం భారత ప్రజాస్వామ్య విశిష్టత. భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో జరిగే సాధారణ ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ప్రక్రియగా గుర్తించబడ్డాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో సుమారు 61 కోట్ల మంది ఓటు హక్కును వినియోగించడం ప్రజాస్వామ్య శక్తిని ప్రతిబింబించింది. ఇదే సమయంలో అవినీతి, కులవివక్ష, రాజకీయాల్లో డబ్బు, బలగాల ప్రాబల్యం ప్రజాస్వామ్యానికి పెద్ద సవాళ్లుగా నిలుస్తున్నాయి. ప్రతి సంవత్సరం అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవాన్ని ఒక ప్రత్యేక అంశం చుట్టూ జరుపు కుంటారు. ఉదాహరణకు "ప్రజాస్వామ్యంలో సాంకేతిక పరిజ్ఞానం పాత్ర", "ప్రజాస్వామ్యం-యువత భాగస్వామ్యం", "ప్రజాస్వామ్యం-సమానత్వం సమావేశం" వంటి అంశాలపై గతంలో దృష్టి సారించారు. డిజిటల్ యుగం లో సమాచార స్వేచ్ఛ, మీడియా బాధ్యత, సైబర్ భద్రత, ఎన్నికల పారదర్శకత వంటి అంశాలు ప్రజాస్వామ్యానికి కొత్త సవాళ్లుగా నిలుస్తున్నాయి. ఈ దినోత్సవం మనం దరికీ ఒక ముఖ్యమైన సందేశాన్ని ఇస్తుంది. ప్రజాస్వామ్యం ఒకసారి సాదిస్తే శాశ్వతంగా నిలిచిపోదు. అది నిరంతరం పరిరక్షించుకోవలసిన విలువ. పౌరులు రాజకీయాల్లో చురుకైన భాగస్వామ్యం కలిగి ఉండాలి.

తమ హక్కులను వినియోగించు కోవడంతో పాటు, తమ బాధ్యతలను నిర్వర్తించాలి. అధికారులను ప్రశ్నించడం, అన్యాయాన్ని ఎదిరించడం, పారదర్శకతను డిమాండ్ చేయడం ప్రజాస్వామ్య బలోపేతానికి అవసరం. ప్రజాస్వామ్యం ప్రతి ఒక్కరి చేతుల్లో ఉన్న శక్తి. ఆ శక్తిని సజీవంగా, నిర్మాణాత్మకంగా వినియోగించి నప్పుడే సమానత్వం, న్యాయం, అభివృద్ధి సాధ్యమవుతుంది. కాబట్టి అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం మనందరినీ ఒకే సందేశంతో ఏకం చేస్తుంది: ప్రజల స్వరమే దేశం భవిష్యత్తు, ప్రజలే అసలైన అధిపతులు.

**రామ కిష్టయ్య సంగన భట్ల, - 9440595494**

# సన్మార్గ మార్గదర్శి కృష్ణ పరమాత్మ

**"వసుదేవ సుతం దేవం కంసచాణూర మర్దనమ్,**
**దేవకీ పరమానందం కృష్ణం వందే జగద్గురుమ్"...**

కృష్ణుని జన్మదినోత్సవ సందర్భ పర్వమగుటచే దీనిని "జన్మాష్టమి" అని, కృష్ణుడు బాల్యంలో గోకులమున పెరిగినందున "గోకులాష్టమి"అని, "కృష్ణ జయంతి", "శ్రీ జయంతి"అని ఈ పర్వదినానికి పేర్లు ఉన్నాయి. ఈనాడు జరిపే పూజా పునస్కా రాలను కృష్ణాష్టమి వ్రతం, కృష్ణ జయంతీ వ్రతం, కృష్ణ జన్మాష్టమి వ్రతము అని పిలుస్తారు. భక్తుల కోర్కెలు తీర్చే క్రమంలో భగవంతు డు రెండు రకాల విధానాలను అనుసరిస్తాడు. సర్వం తానే స్వయంగా నిర్వహించి, తనపై మనకున్న నమ్మకాన్ని పెంచుకోవడం మొదటి పద్ధతి. మన ప్రయత్నంలో రహస్యంగా సహకరించి, మనపై మనకు నమ్మకాన్ని పెంచి విజేతలుగా తీర్చిదిద్దడం రెండో పద్ధతి. ఇందులో మొదటి దాన్ని దైవికం అని, రెండోదాన్ని పౌరుషం అని శాస్త్రం నిర్వచించింది. పరమాత్మ ప్రతి అవతారంలో ఏదో ఒక మార్గాన్నే ఎంచుకున్నాడు. కానీ కృష్ణావతారంలో మాత్రం రెండు విధాలుగానూ మనకు ఆయన దర్శనమిస్తాడు. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణల్లో భాగవతంలోని కృష్ణుడు ఎవరి సహాయాన్నీ కోరలేదు. స్వయంగా తానే అవతార లక్ష్యం దిశగా సాగి పోయాడు. భారతం లోని కృష్ణుడు మాత్రం రెండో పద్ధతి అనుసరించాడు. చేసిందంతా తానే అయినా ఘనతను మాత్రం పూర్తిగా పాండవుల పరం చేశాడు. వారిని విజేతలుగా నిలబెట్టాడు. శ్రీకృష్ణ భగవానుడు ద్వాపర కలియుగ సంధికాలంలో శ్రీముఖ నామ సంవత్సరంలో శ్రావణ మాసంలో బహుళ పక్షంలో రోహిణి నక్షత్రంతో కూడిన అష్టమినాడు రెండు యామముల రాత్రి సమయాన కంసుని కారాగారంలో, దేవకికి 8వ గర్భంగా మేనమామ గండాన జన్మించాడు. కృష్ణాష్టమి ఒక గొప్ప పవిత్ర దినంగా పరిగణించ బడుతుంది. ఉపవాస పూజా జాగరణల ముఖ్య దినాలలో ఒకటి. బాలింతరాళ్ళకు తినిపించే కాయం, నైవేద్యం పెట్టడం అనగానే తల్లులకు ప్రియమై, మాతృ హృదయాలలో మమతను పాంపొందించే పండుగ, కృష్ణుని బాల్యచేష్టలను జ్ఞప్తికి తెస్తుంది. పాపపుణ్యాల వాసనే లేని బ్రహ్మ స్వరూపపు బాలలలో ద్యోతకమయ్యే దివ్యత్వాన్ని తేట పరిచే పర్వం కృష్ణాష్టమి. ఈనాడు బాలకృష్ణుడు పూజలందుకుం టాడు. యోగీశ్వరుడు, లీలా మానుష విగ్రహుడు, రాజకీయ దురంధరుడు, పరమాత్ముడు, గీతా ప్రవక్తయైన కృష్ణుడు నిర్యాణం చెందిన దినమే కలియుగ ప్రారంభ దినంగా పేర్కొంటారు. వర్తమాన కలియుగం క్రీస్తుపూర్వం 3102 ఫిబ్రవరి 20వ తేదీ 2 గంటల 27 నిమిషాల 30 సెకండ్ల కాల మున ప్రారంభమైనదని నిర్ధారించి, ప్రపంచ శాస్త్రజ్ఞుల కన్నా మేధావులమని నిరూపించారు భారత ఖగోళ శాస్త్రవేత్తలు. అంటే 5,126 ఏళ్ల క్రితం కలియుగం ప్రారంభమైనట్టు చెబుతారు. కలియుగం ప్రారంభమైన సమయం నుండి కృష్ణుని జన్మదినోత్సవం ప్రతి ఇంట జరుప బడుతున్నది. మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించ దానికి శ్రీకృష్ణుడిగా జన్మించిన ఉట్ల పండుగ అని కూడా పిలువబడే శ్రీకృష్ణ జన్మాష్టమిని గురించి తొలి తెలుగు వాగ్గేయకారుడు తాళ్ళపాక అన్నమాచార్యుడు... "పైకొని చూడరె వుట్ల పండుగ నేడు ఆకడ గొల్లెతకు ననందము నేడు అదర శ్రావణ బహుళాష్టమి నేడితడు నడిరేయి జనియించి నాడు చూడ గదరే" అని వర్ణించాడు. కృష్ణ చరిత్రకు 8వ సంఖ్య సన్నిహిత సంబంధముంది. ఆయన పుట్టింది 8వ తిథి. దశావతారాలలో 8వ అవతారం. ఆయన వసుదేవుని 8వ సంతానం. ఆయనకు 8 మంది పట్టపు రాణి 8, చే గుణింపబడే పదహారు వేల గోపికల మనోహరుడు. అలాగే అష్ట భార్యల వల్ల ఆయనకు కలిగిన సంతాన 80 మంది. కృష్ణాష్టమి భక్తులకు ఉపవాస దినం. కృష్ణాష్టమి పూజలో భాగంగా గుమ్మం దగ్గరి నుంచి.. పూజ మంటపం వరకు శ్రీ కృష్ణ పాదాలను వేస్తుంటారు. ఇలా చేయడం వల్ల తమ ఇంట్లోకి సుఖ సంతోషాలు ప్రవేశిస్తాయని నమ్ముతారు. బెల్లం కలిపిన వెన్న, పెరుగు, మీగడ, పళ్ళు స్వామికి నివేదించిన ఉయ్యాల కట్టి అందులో కృష్ణ మూర్తిని పరుండ బెట్టి ఊపుతూ వైవిధ్య భరిత పాటలు, కీర్తనలు పాడుతారు. శ్రీకృష్ణ జయంతి వ్రతాచరణ ద్వారా గోదానం చేసిన, కురుక్షేత్రంలో సువర్ణ దానం చేసిన ఫలాలు దక్కగలవని, పుణ్యప్రదమని బ్రహ్మాండ పురాణం వివరిస్తున్నది. మహా భారత యుద్ధాన్ని ముందుండి నడిపిన మార్గదర్శి, దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ అన్న గీతోపదేశంతో మానవాళికి దిశా నిర్దేశం చేసింది కృష్ణ భగవానుడే. శ్రీమత్ మహా భాగవతం జీవిత విలువలను బోధిస్తూ, ఇప్పటికీ మార్గదర్శనం చేయడం ద్వారా శ్రీకృష్ణ మహోన్నత వ్యక్తిత్వానికి దర్పణం పడుతుంది. ద్వాపర యుగంలో ఉద్భవించిన కృష్ణ పరమాత్మ నేటికీ ఆదర్శంగా నిలుస్తుండడం, ఇష్టదైవంగా కొలువు తీరడం విశేషం. కృష్ణాష్టమి నాడు కేవలం భగవానుని పూజించడమే కాదు, అయనలోని కొన్ని అయినా మంచి లక్షణాలని అలవర్చుకోవాలి. ప్రతి విషయం లోనూ స్వార్థం, ఈర్ష్య, అసూయ లను కొంతైన విడనాడి.. మానవ జన్మకు సార్థకతను ఏర్పరచు కోవాలి. శ్రీకృష్ణుడు తన లీలల ద్వారా భక్తులకు జ్ఞానోపదేశం చేశాడు. ఆయన చేసిన అన్ని పనులలోను అర్థం పరమార్థం కనిపిస్తాయి. శ్రీకృష్ణుడు జగద్గురువు."కృష్ణస్తు భగవాన్ స్వయమ్'... కృష్ణుడే పరమ తత్త్వం... చరమ లక్ష్యం... ఆయన గురించి చదవడం, చెప్పడం, పాడడం, వినడం... అన్నీ అపురూపమైన అనుభవాలే. 'నీలో లేని చోద్యాలు ఈ ప్రపంచంలో ఏం ఉంటాయి?' అని అక్రూరుడన్నా... 'అటువైపు కృష్ణుడున్నాడు... ఇటువైపు ఎవరున్నారు' అని సంజయుడు హెచ్చరించినా... అవన్నీ పరమాత్మ విరాట్ రూపాన్ని విశదీకరించే ఉదాహరణలే... క్రియ, బోధ కలగలిసిన అద్భుత తత్త్వం ఆయనది. యుగా వసరాలకు అన్వయించుకో తగ్గ మహాగాథ శ్రీకృష్ణుడిది.

# ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు భారతీయుల వలసలు వలస ప్రభావాలు

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధికార పగ్గాలు చేపట్టినప్పటి నుండి ప్రపంచంలో వివిధ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ముఖ్యంగా విదేశీ వలసలపై విదేశీయులపై కఠినమైన చట్టాల ద్వారా వలసలను నిరోధిస్తున్నారు. అసలు వలసలు అనగా ఏమి వలసలు ఎప్పుడు మొదలయ్యాయి అనేది ప్రస్తుత చర్చనీ అంశాలు. భారతదేశంలో వలసలకు సంబంధించి దాదాపు రెండువేల సంవత్సరాల చరిత్ర ఉన్నది. ఆధునిక భారతదేశ వలసలు సుమారుగా సామ్రాజ్యపతి కనిష్కుని రాజ్యంలో చోటు చేసుకున్నాయి. ఈ వలస సమూహం రోమాని ప్రజలకు చెందినవారు. వీరు ప్రపంచవ్యాప్తంగా జిప్సీలుగా ప్రసిద్ధి చెందినారు. భారత దేశంలోని రాజస్థాన్ రాష్ట్రం వీరికి ప్రసిద్ధి. భారతదేశ నుంచి ఉత్తర దిశకు వలస వెళ్లి చివరకు తూర్పున స్థిర నివాసం ఏర్పరచుకున్నారు. దాదాపు క్రీస్తుపూర్వం 500 సంవత్సరంలో ఒక సమూహం భారతదేశం నుంచి వలసలు వెళ్లడం మనకు ముఖ్యమైన వలసగా గుర్తింపు పొందింది. గొప్ప నా వికాశక్తి కలిగిన చోళులు ప్రస్తుత ఇండోనేషియా, మలేషియాను జయించడం అలాగే వాయువ్య ఆసియా భారత మూలాలు గల సామ్రాజ్యాలు ఈ వలసలకుందికి వస్తాయి. ఏవి ఏమైనా చాలా శతాబ్దాల క్రితం వలస వెళ్లిన వారి వారసులను ప్రవాస భారతీయులుగా గుర్తించడం సరి అయిన విధానం కాదు. అంతే కాకుండా అది సమ్మతం కూడా కాదు. ఎందుకంటే ఈ సమూహాలు శతాబ్దాలుగా స్థానిక ప్రజలతో కలిసిపోయి భారతదేశానికి చెందిన చిన్న చిన్న ఆనవాళ్లను కూడా రూపుమాపుకున్నాయి. కాబట్టి ఈ వ్యక్తులను భారత సంతతి వ్యక్తులుగా పరిగణించకూడదు. ఆధునిక ప్రవాస భారతీయంలో ప్రపంచంలోనే భారతదేశం గత రెండు శతాబ్దాలుగా అత్యధిక భిన్నత్వం సంక్లిష్టమైన చరిత్ర కలిగి ఉంది .ఆరు ఖండాలలో 125 దేశాలలో వ్యాప్తి చెందింది. ప్రస్తుతం 30 మిలియన్ల ప్రజలు ప్రవాస భారతీయులుగా ఉన్నట్లు అంచనా వేయడం జరిగింది. ఈ భిన్నత్వం ప్రవాస భారతీయత ను ఆశ్చర్యపరిచే స్థాయిలో ఉన్న లక్షణాలు కలిగి ఉంది. 1960లో నైపుణ్యం గల శ్రామికులు 1960 దశాబ్దం మధ్య సమయంలో వలస వెళ్లారు. ఇది భారత ప్రవాసంలో మొదటి దశలో జరిగిన వలసగా పేర్కొనవచ్చు. ఈ విధానం 19వ శతాబ్దం ప్రారంభంలో మొదలై బ్రిటీష్ పాలన వరకు కొనసాగింది.

**అమెరికాకు భారతీయుల వలసలు...**1965 వ సంవత్సరంలో అమెరికాకు వలస వెళ్లి భారతీయులకు ఒక మైలురాలుగా మారి ప్రత్యేక వలసవాదానికి దారి చూపింది. 1965 నాటి అమెరికా ప్రెసిడెంట్ అయిన లిండన్ జాన్సన్ అమెరికా సంయుక్త రాష్ట్రాల కాంగ్రెస్ లు కలిసి చారిత్రాత్మకమైన" హార్ట్ సెల్లార్ చట్టం తీసుకువచ్చారు". ఈ చట్టం వల్ల 'రేసిస్ట్ జాన్సన్ రీడ్' చట్టం తొలగించడం దేశాల వారి కేటాయింపులు రద్దు చేయడం వల్ల ఉత్తమ నైపుణ్యత గల భారతీయులతోపాటు ఎక్కువ మంది అమెరికాకు వలసలు వెళ్ళడానికి అవకాశం ఏర్పడింది. అలాగే దీని వల్ల చట్టపరమైన హక్కులు స్థిర నివాస వెలుసుబాట్లు అమెరికాలో ఎక్కువగా అందుబాటులోకి వచ్చాయి. వలసదారులు వారి కుటుంబాలను కూడా తీసుకొని రావడం కలిగింది. అమెరికా సంయుక్త రాష్ట్రాల నూతన



వలసల చట్టాల వల్ల ఎక్కువ నైపుణ్యం గల వారికి తలుపులు తెరవడంతో మోతాదులో భారతీయులు వలస వెళ్లడం జరిగింది. 1968వ సంవత్సరంలో కెనడా నూతన అంశాల విధానం కింద వ్యక్తి జాతి దేశాన్ని ఆధారాలు కాకుండా అర్హతలు విలువలు ఇవ్వడం ద్వారా భారతీయాల వలసలు బాగా అభివృద్ధి చెందాయి. 1990 శతాబ్దంలో అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో సాఫ్ట్వేర్ రంగం అభివృద్ధి చెందడం ఆర్థిక వ్యవస్థ పెరగడం వల్ల ఎక్కువ మంది భారతీయులను ఆకర్షించింది. 1995 వ సంవత్సరం నుండి అమలుపరుస్తున్న 1990 అమెరికా సంయుక్త రాష్ట్రాల వలస విధానం కింద హెచ్1బి తాత్కాలిక వీసాల వల్ల శ్రామికుల వలస కార్యక్రమం మొదలు పెట్టడం వల్ల అమెరికాకు వలస విధానం మరి ఎక్కువైంది. ఈ విధానం వల్ల అమెరికాలోని వివిధ ఉద్యోగాల కోసం వలస వచ్చే వారికి పారి వారి ప్రత్యేక వృత్తులలో కనీసం గ్రాడ్యుయేషన్ అర్హతగా డాక్టర్లు శాస్త్రవేత్తలు ఇంజనీర్లు ఐటీ ప్రభావంతులను అనుమతించారు. హెచ్‌వన్‌బి వీసా పొందిన వారిలో అత్యధికంగా భారతీయులు ఉన్నారు. భారత వలస ప్రభావం వల్ల అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఎక్కువ నైపుణ్యం గల వ్యక్తులను కలిగి ఉంది. అమెరికా సంయుక్త రాష్ట్రాల జనాభా సేకరణ బ్యూరో ప్రకారం అమెరికాలో 75% జాతి వారు కేవలం బ్యాచిలర్ డిగ్రీతో పనిచేస్తున్నట్లు 69% మంది నిర్వహణ నిపుణత వ్యక్తులతో కలిసి పనిచేస్తున్నట్లు అంచనా. అమెరికా సంయుక్త రాష్ట్రాలు యునైటెడ్ కింగ్డమ్ కెనడాల 1.5మిలియన్లు కెనడాలో ఒక మిలియన్ ప్రవాస భారతీయులు ఉన్నట్లు అంచనా. ఇది అర్ధ శతాబ్దంలో 20 శాతం పెరుగుదలకు సమానం. ఈరోజు అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోని మెక్సికో, ఫిలిప్పీన్స్, చైనీల తర్వాత వలస వచ్చిన వారిలో భారతీయులు నాలుగో స్థానంలో ఉన్నారు. 1990 సంవత్సరం నుండి ఆస్ట్రేలియా న్యూజిలాండ్ దేశాలు భారతీయులకు మరొక గమ్యంగా మారాయి. ఈ రెండు దేశాలు ఆంగ్లం మాట్లాడే వారిని ఎక్కువ అర్హతలు గల నిపుణలని గలవాలని ఐటీ పరిశ్రమంలో పనిచేయుటకు ఆకర్షణతో ఎదురు చూస్తున్నాయి. ఆస్ట్రేలియాలో ప్రవాస భారతీయులు నాలుగు లక్షల వరకు ఉన్నట్లు గుర్తించారు. ఇది దాదాపు ఆస్ట్రేలియా జనాభాలో రెండు శాతం. ఇటీవల భారత దేశ ప్రవాసంలో ప్రముఖంగా వినపడబడుతుంది గల్ఫ్ ప్రవాస అభివృద్ధి 1970 శతాబ్దంలో మధ్య తూర్పు ప్రదేశాలలో చమురు బాగా అభివృద్ధి చెందడంతో ఈ ప్రాంతాలపై భారతీయుల వలసలు గురిపడింది. కొద్దిపాటి నైపుణ్యం గల నైపుణ్యం లేని శ్రామికులు ముఖ్యంగా దక్షిణ భారతదేశంలో నుంచి తాత్కాలిక పథకాలలో పరిశ్రమలలోను ఇంటి సేవలోను నిర్మాణ రంగంలోనూ అధిక సంఖ్యలో భారతీయులు గల్ఫ్ దేశాలలో పనిచేస్తున్నారు .19వ శతాబ్దంలోని ఆధునిక మరియు రవాణా సౌకర్యాల వల్ల ఇక్కడ భారతీయులు శాశ్వతంగా కాకుండా తాత్కాలికంగా పనిచేస్తున్నారు.ఈగల్ఫ్ దేశాలు వలసదారులకు పౌరసత్వాన్ని ఇవ్వరు. దీని కింద భారతదేశంలో జన్మించిన వలసదారులు కూడా తిరస్కరిస్తారు. కాబట్టి ఈ దేశాలలో ప్రవాస గల వారు అందరూ రెండవ తరగతి వర్గ స్థితి కింద ప్రకటించబడతారు. ఒకప్పుడు మన ప్రవాసంలో అధిక వృద్ధి చెందిన దిగా గల్ఫ్ ప్రవాసం ఉండేది. ప్రస్తుతం ఇది 5 మిలి యన్ల దగ్గర స్థిరపడింది. అంతర్జాతీయ వలసల వల్ల లాభాలు ఆయన లేక ఇతర పరిణామాలైన ప్రపంచీకరణ వ్యవస్థపై కాకుండా భారతస్వంతవిధానాలు రాజకీయాలపై ఆధారపడి ఉంటాయి.

**పందిరి శ్రీనివాసులు.**
**ఎంఏ (జాగ్రఫీ).(ఉస్మానియా యూనివర్సిటీ)**

# సివిల్ ఇంజనీర్లకు దారి దీపం మోక్షగుండం !

దేశ సమగ్రాభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర వెలకట్టలేనిది. శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలను సకల మానవాళి ఆర్థిక, సామాజిక సంక్షేమాలకు ధారపోసి అపారమైన నిర్మాణాలను నిలబెట్టి జాతికి అంకితం చేస్తారు. భారత దేశానికి అత్యంత గర్వకారణమైన ఇంజనీరు మోక్షగుండా విశ్వదవేశ్వరయ్య జన్మదినం సందర్భంగా ప్రతి ఏట 15 సెప్టెంబర్ రోజున "జాతీయ ఇంజనీర్ల దినోత్సవం (నేషనల్ ఇంజనీర్స్ డే)" పాటించడం కొనసాగుతున్నది. జాతీయ ఇంజనీర్ల దినం వేదికగా జాతి అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్రను వివరించడం, రేపటి తరానికి అవసరమైన కట్టడాల గూర్చి ఆలోచనలు చేయడం, ఉత్తమ ఇంజనీర్లను సన్మానించుకోవడం లాంటి కార్యక్రమాలను చేపట్టవచ్చు.

**ఆదర్శ ఇంజనీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య:**
15 సెప్టెంబర్ 1861న ముద్దనహెల్లి, చికబల్లాపూర్, కర్నాటకలో జన్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిన్నతనం నుంచే చదువుల్లో రాణి స్తూ మద్రాస్ యూనివర్సిటీ నుంచి సివిల్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, 1885లో బొంబాయి ప్రభుత్వ పబ్లిక్ వర్క్స్ విభాగంలో ఏఈగా చేరిపోయి బదిలీ అవుతూ నాసిక్, ధూలే, పూనెల్లో ఉద్యోగం చేశారు. 1896లో పదోన్నతి పొంది ఈఈగా సూర త్, పూనెల్లో సేవలు అందించారు. నీటి పారుదలశాఖ, సాని టరీ విభాగాల్లో బొంబాయిలో పని చేశారు. 1898లో చైనా, జపాన్‌ను సందర్శించి పలు ఆధునిక సివిల్ ఇంజనీరింగ్ మెలకువలు పొందారు. 1909లో బ్రిటీష్ ప్రభుత్వ సర్వీసు నుంచి పదవి విరమణ పొంది, మైసూర్ ప్రభుత్వ సెక్రెటరీగా, దీవాన్ ఆఫ్ మైసూర్‌గా, టాటా స్టీల్ బోర్డ్ డైరెక్టర్‌గా 1955 వరకు అమూల్య సేవలు అందించారు.

**సివిల్ ఇంజనీర్‌గా విశ్వేశ్వరయ్య విశ్వరూపం:**
సివిల్ ఇంజనీరుగా, ఆపదర్థిక వేత్తగా, నీటి యాజ మాన్య నిపుణు డిగా, డ్యాముల నిర్మాతగా, స్టేట్స్‌మెన్‌గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించి దేశాభివృద్ధికి బీజాలు వేశారు. 1912-1918 వరకు 19వ మైసూర్ దివాన్‌గా విధులు నిర్వహించి "ఫాదర్ ఆఫ్ మాడ్రన్ మైసూర్"గా పేరుగాంచారు. మైసుర్‌లో అత్యంత ప్రతిష్టాత్మకమైన "కృష్ణ సాగర్ డ్యామ్"ను నిర్మించారు. 1909లో వరదలను తట్టుకునే విధంగా మూసీనదిపై హుసే న్‌సాగర్ డ్యామ్‌ను నిర్మించడానికి సూచనలు చేశారు. విశాఖ పట్టణం సముద్ర కోతను అడ్డుకోవడానికి, తిరుమల తిరుపతి రోడ్డు నిర్మాణానికి బాటలు వేశారు. నీటిపారుదలశాఖలో తొలి సారి "బ్లాక్ సిస్టమ్"ను ప్రవేశపెట్టారు. 1903లో పూనె వద్ద కడక్‌వాస్లా డ్యామ్‌నకు తొలిసారి ఆటోమాచిక్ గేట్లు, ఫ్లడ్ గేట్లు అమర్చారు.

**మోక్షగుండం ప్రతిభకు భారతరత్న కిరీటం :** 1955లో భారత ప్రభుత్వం చేత "భారతరత్న" పౌర పురస్కారం, కింగ్ జార్జ్ చేతుల మీదుగా "నైట్ వుడ్" బిరుదు, "సర్" బిరుదులను పొందారు. గ్వాలియర్‌లోనడ్యామ్, బీహార్‌లో బ్రిడ్జ్, మైసూర్ సోప్ ఫాక్టరీ, మైసూర్‌సఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, స్టేట్ బ్యాంగ్ ఆఫ్ మైసూర్, బెంగుళూరు యూనివర్సిటీ, బెంగుళూరు పాలిటెక్నిక్, మైసూర్ చాంబర్ ఆప్ కామర్స్, విశ్వేశ్వరయ్య యూనివర్సిటీ ఆఫ్ ఇంజనీరింగ్, బెంగుళూరు ప్రెస్, కన్నడ పరిషత్



లాంటి పలు ప్రధాన సంస్థలను ప్రారంభించడంలో ప్రధాన భూమిక నిర్వహించారు. ఎనిమిది యూని వర్సిటీల నుంచి గౌరవ డాక్టరేట్లు, లండన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీర్స్‌లో సభ్యత్వం, బెందగు ళూరు ఐఐఎస్‌సి ఫెల్లోషిప్, గూగుల్ డూగుల్ గౌరవాలను స్వంతం చేసుకున్నారు. అపార సివిల్ ఇంజనీరింగ్ ప్రతిభను స్వంతం చేసుకున్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య 14 ఏప్రిల్ 1962న తుది శ్వాస విడిచారు. సమయపాలన, అతి సాధారణ జీవితం, అంకితభావం లాంటి సుగుణాలను నిర్వచించి మనందరికీ నేటికీ ఆదర్శ మూర్తిగా మన మనసుల్లో సుస్థిర స్థానం స్థిరపరుచుకున్నారు.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**


## భారతీయ, పాశ్చాత్య ప్రభావ సమ్మిళితమే

# తెలుగు సాహిత్య విమర్శ

### హెచ్‌సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు




**హైదరాబాద్, (నినాదం న్యూస్):** తెలుగు సాహిత్యం, విమర్శలపై పాశ్చాత్య ప్రభావం ఉన్నప్పటికీ సమాంతరంగా భారతీయ ఆలంకారిక సంప్రదాయం కూడా మిళితమై ఉందని హెచ్ సియు తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటే శ్వరరావు వ్యాఖ్యానించారు. ప్రతీవారం విశిష్ట విమర్శ, విమర్శ గ్రంథాలపై అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో అంతర్జాల వేదికగా జరుగుతున్న ప్రసంగ ధారావాహికలో భాగంగా ఆదివారం నాడు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి గారి అధ్యక్షతన ఆచార్య హెచ్.ఎస్. బ్రహ్మానంద గారి తెలుగు సాహిత్య విమర్శ: పాశ్చాత్య ప్రభావం అనే గ్రంథంపై ఆచా ర్య దార్ల వెంకటేశ్వరరావు ప్రసంగించారు. సాహిత్య అకాడమీ పురస్కారం పొందిన బ్రహ్మానంద గారి పుస్తకం తెలుగులో సాహిత్య విమర్శ ఆరంభ, వికాసాల్లో ఆంగ్ల సాహిత్య ప్రభావంతో పాటు భారతీయభాషల్లో సంస్కృతం, అలంకార శాస్త్రాల ప్రభావం కూడా ఉందని వస్తునిష్టతో విశ్లేషించిన ఉత్తమ గ్రం థం అని ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు సోదాహరణంగా వివ రించారు. పరిశోధన, చరిత్రలను కూడా బ్రహ్మానంద సాహిత్య విమర్శలో అంతర్భాగంగానే పరిగణించారనీ ఆయన చెప్పా రు. సిపి బ్రౌన్ చేసిన కృషి తెలుగు పరిశో ధనకు ఎంతో విలువైందనీ, రాబర్ట్ కాల్డ్వెల్ తెలుగు సంస్కృత జన్యం కాదనీ ప్రతిపాదిం చిన ద్రావిడ భాషాజన్య సిద్ధాంతం వంటివి నేటికీ చర్చనీయాం శాలుగానే ఉన్న విషయాన్ని బ్రహ్మానంద తన గ్రంథంలో పేర్కొన్నారని ఆచార్య దార్ల వివరించారు. సాహిత్య చరిత్ర, పరిశోధనలను కూడా సాహిత్య విమర్శలో అంతర్భా గంగానే పరిగణించి, తెలుగు సాహిత్య విమర్శలో పాశ్చాత్య ప్రభావాన్ని వస్తునిష్టతో వివరించారని ఆచార్య దార్ల వ్యాఖ్యా నించారు. తెలుగు



సాహిత్యం, విమర్శలపై కేవలం ఆంగ్ల ప్రభావం అంటే సరిపోదనీ, ఇంగ్లీష్ పై కేవలం ఫ్రెంచి, రష్యా, ఇతర దేశాల సాహిత్య ప్రభావం ఉందనీ, అందువల్ల పాశ్చాత్య ప్రభావం అనడమే సరైనదని ఆచార్య బ్రహ్మానంద ఆ పారిభాషను ప్రయోగించారని ఆచార్య దార్ల వివరించారు. సభాధ్యక్షులు ఆచార్య రాచపాళెం చంద్రశేఖరరెడ్డి మాట్లాడు తూ తెలుగు సాహిత్య విమర్శలో ఈ గ్రంథం విశిష్టమైనదనీ, ఇప్పటి వరకు ఆచార్య హెచ్.ఎస్.బ్రహ్మానంద, ఆయన రచనలపై అరసం ఆధ్వర్యంలో మొదటిసారి సమావేశం జరుగుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో అరసం కార్యదర్శి ఆనంద్, తెలుగు విశ్వవిద్యాలయం పూర్వ ఆచార్యులు డా.భక్త వత్సల రెడ్డి, ఆచార్య అయినవోలు ఉషాదేవి, రచయిత డా.వంకిరెడ్డి రెడ్డప్పరెడ్డి, హెచ్‌సియు తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు, డా.పి.విజయ్ కుమార్, డా.జరుపుల రమేష్, టి.రమణయ్య, గోవింద్, అధిక సంఖ్యలో సాహితీవేత్తలు, పరిశోధకులు, విద్యార్థినీ విద్యార్థులు ఈ సమా వేశంలో పాల్గొన్నారు.

# స్వేచ్ఛ, సమానత్వం, సమన్యాయం పునాదులుగా ప్రజాస్వామ్యం

ప్రజల కొరకు ప్రజల చేత ప్రజల శ్రేయస్సు కోసం నిర్మించుకునే ఆశాసౌధం ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యం అంటేనే సర్వ సమానత్వానికి ప్రతీక. మానవాళి సమగ్రాభివృద్ధి కోరుతూ సమన్యాయం, సమ్మిళిత అభివృద్ధి, ఐక్యతలను సుసాధ్యం చేసేదే ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్య భవన నిర్మాణంలో ప్రతి పౌరుడు ఒక ఇటుక వలె తమ కర్తవ్యాలను నిర్వర్తిస్తూ, ఆ మహావృక్షం నీడ ప్రతి పౌరుడు సమానంగా సేదదీరడం, ఫలాలను అనుభవించడం, ప్రభుత్వ ఏర్పాటులో అందరు తమ తమ ఓటు హక్కుతో భాగస్వాములు కావడం, మానవ హక్కులను స్వేచ్ఛగా అనుభవించడం జరుగు తుంది. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భారత్ నిబ్బరంగా, సుస్థిరంగా కొనసాగు తున్నది, పొరుగు దేశాలకు సగర్వ ఉదాహరణగా 145 కోట్ల నిలువెత్తు ప్రజల జేజేల మధ్య నిలబడి ఉన్నది.

వార్డు సభ్యుల నుంచి పార్లమెంట్ సభ్యుల వరకు రాజకీయ వ్యవస్థలు ఓటు హక్కు ద్వారానే ఎంపిక అవుతున్నారు. భారత దేశ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛగా జరుగుతూనే ఉన్నాయి. ప్రభుత్వ పాలన ప్రజల సౌలభ్యం కోసం శ్రమిస్తాయి. ప్రజాస్వామ్యం వర్ధిల్లిన దేశంలో సమ న్యాయం, సమానత్వం, ఐక్యత, సామాజిక భద్రత, చట్టాలను గౌరవించడం, ఓటు హక్కు, మానవ హక్కుల పరిరక్షణ, పాలనలో జవాబుదారీతనం, పారదర్శకత లాంటి ప్రధాన అంశాలు ఇమిడి ఉంటాయి.

**అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం-2025 ఇతివృత్తం:**
ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్య స్ఫూర్తి క్రమంగా సన్నగిల్లుతున్నది. సైనిక తిరుగుబాట్లు, అసాంఘీక శక్తుల ప్రకంపనలు, ఎన్నికైన ప్రజా ప్రతినిధులను అకారణంగా గద్దెదించడాలు లాంటి అశాంతియుత వాతావరణాలు నెలకొని ఉన్నాయి. ప్రజాస్వామ్య పరిరక్షణ అవసరాలను అవగాహన పరచడానికి యునెస్కో చొరవతో ప్రతి ఏట 15 సెప్టెంబర్‌న "అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెమొక్రసీ)" పాటించడం 2007 నుంచి పాటించడం జరుగుతోంది. ఆదర్శ ప్రజాస్వామ్యంలో అందరికీ సమ గౌరవం,

పరస్పర సహకారం, సమానత్వ భావం అందాలను లక్ష్యంతో నిరంతరం అడుగులు పడుతున్నాయి. ప్రజాస్వామ్య సౌధానికి పిల్లర్లుగా ప్రజలు, ప్రభుత్వం, పౌర సమాజం, అంతర్జాతీయ సహకారం దోహదపడుతున్నాయి. ప్రజాస్వామ్య సురక్షకు స్వేచ్ఛగా, పద్ధతిగా ఎన్నికలు జరగాలి. 2025 అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం ఇతివృత్తంగా "లింగ సమానత్వ సాధన - చర్యల తర్వాత చర్యలు" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినం వేదికగా ప్రజాస్వామ్య వ్యవస్థలను నిలుపుకోవడంతో పాటు బలీయంగా మార్చడం, ప్రజలకు ప్రజాస్వామ్య విలువలను నూరిపోయడం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పలు పథకాలను రూపొందించడం, మీడియా ప్రచారాలు, ఐరాస బోధనలు లాంటివి నిర్వహించాలి.

ప్రజాస్వామ్య పరిరక్షణలో ఏఐ టెక్నాలజీలను కూడా అనుసంధానం చేయడంతో సమానత్వం, సమ్మిళిత అభివృద్ధి, ప్రజాస్వామ్య బలోపేతం నిరంతరం జరుగుతున్నాయి. ప్రజాస్వామ్యం అంటే శాంతి, స్వేచ్ఛలతో మానవ హక్కులను అనుభవించడం అని తెలుసుకోవాలి. నేడు భారత్‌లో జరుగుతున్న అవినీతి కంపులో మునిగిన రాజకీయ వ్యవస్థను రూపుమాపాలంటే ప్రజలు నిస్వార్థంగా, నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి. ఓడే మన ఆయుధమని తెలుసుకొని అవినీతిపరులకు ఓటమి వాతలు పెట్టాలి.

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి, 9949700037**

# అమ్మాయిలు ఈ ఫేస్‌ప్యాక్‌తో మొటిమలు మాయం







**తేనె, కలబంద ఫేస్ ప్యాక్:** తేనెలో యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి, కలబంద చర్మానికి మేలు చేస్తుంది. వీటిని కలిపి పేస్ట్ లా చేసుకుని ముఖానికి పట్టించి, 15-20 నిమిషాల తర్వాత కడిగేసుకోవచ్చు.

ఇలా చేస్తే మీ ఫేస్ మెరిసిపోతుంది.


**ముల్తానీ మిట్టి ఫేస్ ప్యాక్:** ముల్తానీ మిట్టి చర్మంపై ఉన్న అదనపు నూనెను, మురికిని తొలగించి చర్మ రంధ్రాలను శుభ్రపరుస్తుంది. దీనిని రోజ్ వాటర్ లేదా నీటితో కలిపి చర్మానికి పట్టించవచ్చు. ఇది ముఖంపై అప్లై చేస్తే మొటిమలు దూరం అవుతాయి. అలాగే చర్మ సౌందర్యం మెరుగుపడుతుంది.

**శెనగపిండి, పసుపు ఫేస్ ప్యాక్:** శెనగపిండి చర్మాన్ని శుభ్రపరుస్తుంది, పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. వీటిని కొద్దిగా పాలు లేదా పెరుగుతో కలిపి రాసుకుంటే మొటిమల నుండి ఉపశమనం లభిస్తుంది. ఇది తరుచు ముఖానికి పూస్తే మంచి ఫలితం ఉంటుంది.

**నిమ్మరసం, తేనె ఫేస్ ప్యాక్:** నిమ్మరసంలోని విటమిన్ సి మొటిమలను పొడిగా చేస్తుంది, తేనె చర్మాన్ని మృదువుగా ఉంచుతుంది. వీటిని కలిపి మొటిమలున్న చోట అప్లై చేసి, ఆరిన తర్వాత కడిగేయాలి. ఇది మొఖంపై ఉన్న మొటిమలను మాయం చేయడంలో సహాయపడతాయి.

శుద్ధి చేసిన ధాన్యాలు, అధిక చక్కెర ఉన్న ఆహారాలు మొటిమలను పెంచుతాయి. కాబట్టి వాటికి దూరంగా ఉండాలి. ముఖాన్ని రోజూ శుభ్రం చేసుకోవాలి. మేకప్ వేసుకున్నట్లయితే పడుకునే ముందు తప్పనిసరిగా తొలగించాలి. మీ ఫోన్ కవర్‌పై ఉండే బాక్టీరియా మొటిమలను పెంచవచ్చు. కాబట్టి దాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి.

## జుట్టు రాలడానికి కారణం ఏమిటంటే



ఎక్కువసేపు ఒత్తిడికి గురికావడం మానసిక, శారీరక ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. దీనితో పాటు ఇది చర్మం, జుట్టును కూడా ప్రభావితం చేస్తుంది.మంచి మానసిక ఆరోగ్యం, మెరిసే చర్మం, ఒత్తుగా ఉండే జుట్టు కోసం ఒత్తిడిని అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. దీని కోసం కొన్ని పద్ధతులను పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ధ్యానం, శ్వాస వ్యాయామాలు:** రోజుకు 10-15 నిమిషాలు ధ్యానం చేయడం లేదా శ్వాస వ్యాయామాలు చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

**జర్నలింగ్:** మీ మనసులోని ఆలోచనలు, మిమ్మల్ని బాధపెడుతున్న విషయాలను ఒక డైరీలో రాసుకోవడం వల్ల ఒత్తిడి తగ్గుతుంది. అలాగే మీ సమస్యలను స్నేహితులు లేదా సన్నిహితులతో పంచుకోవడం కూడా మంచిది.

**వ్యాయామం:** ప్రతిరోజూ 20-30 నిమిషాలు వ్యాయామం చేయడం లేదా నడవడం వల్ల శరీరంలో 'ఎండార్ఫిన్' అనే సంతోషకరమైన హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి మానసిక స్థితిని మెరుగుపరుస్తాయి.

**సమతుల్య ఆహారం, నిద్ర:** ప్రతిరోజూ 7-8 గంటలు ప్రశాంతంగా నిద్రపోవాలి. దీంతో పాటు సమతుల్య ఆహారం తీసుకోవడం కూడా చాలా అవసరం. ఈ చిన్న మార్పులను జీవనశైలిలో భాగం చేసుకోవడం ద్వారా ఒత్తిడిని నియంత్రించి, జుట్టు రాలడాన్ని తగ్గించుకోవచ్చు. మీరు కూడా ఈ పద్ధతులను అనుసరించి ఆరోగ్యంగా ఉండండి.

## చింత ఆకులతో షుగర్‌కు చెక్

### -కళ్లు చెదిరే ఆరోగ్య ప్రయోజనాలు! తెలిస్తే



చింతపండు, చింతకాయలు మాత్రమే కాదు..చింత ఆకులు కూడా అద్భుతమైన రుచి, ఆరోగ్య ప్రయోజనాలు కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. అవును చింత ఆకులను తినటం వల్ల చెప్పలేనన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. చింతపండు ఆకుల రసం తీసుకోవడం వల్ల రక్తహీనత నయమవుతుంది. దీంతో ఫ్రీ రాడికల్స్ సమస్య కూడా దూరమవుతుందని నిపుణులు చెబుతున్నారు. చింత ఆకుల రసంతో ప్లాస్మోడియం ఫాల్సిపరం అనే సూక్ష్మజీవుల పెరుగుదలను నిరోధించే శక్తి ఉంది. ఈ సూక్ష్మజీవి మలేరియాకు కారణమవుతుంది. చింత ఆకుల రసం తీసుకోవడం వల్ల శరీరంలోని జీర్ణ సమస్యలను తొలగించడానికి సమర్థవంతమైన ఔషధంగా పనిచేస్తుంది. ఇది ఫైబర్ జీర్ణక్రియ ప్రక్రియను బాగా ఉంచుతుంది. తరచుగా ఆకలి సమస్య తగ్గుతుంది.చింత ఆకులలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో విటమిన్ సి లోపం వల్ల కలిగే ఇన్ఫెక్షన్లను నివారించడంలో సహాయపడుతుంది. గాయాలు లేదా చర్మ వ్యాధులపై చింత ఆకుల రసాన్ని పూయడం వల్ల అవి త్వరగా నయం అవుతాయి. దీని యాంటీసెప్టిక్ లక్షణాలు చర్మంపై రక్షణ కవచంగా పనిచేస్తాయి. అంతేకాదు.. మధుమేహం ఉన్నవారు చింత ఆకులను తమ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా శరీరంలోని గ్లూకోజ్ స్థాయిలను నియంత్రించవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. చింత ఆకులు శరీరానికి ఉత్తేజాన్నిచ్చే లక్షణాలను కలిగి ఉంటాయి. రక్తహీనత, అలసట వల్ల కలిగే వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తాయి. ఈ ఆకుల రసం తీసుకోవడం వల్ల పాలిచ్చే తల్లులలో పాల ఉత్పత్తి పెరుగుతుంది. పాల నాణ్యత కూడా మెరుగుపడుతుంది. చింత చెట్టు ఆకులు మూత్రపిండాల ఆరోగ్యానికి కూడా చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ ఆకులు మూత్ర నాళాన్ని శుభ్రంగా ఉంచడంలో సహాయపడతాయి.

## తరుచుగా వచ్చే నోటి పుండుకు ఇదే కారణం..!

### ఈ చిట్కాలు పాటిస్తే ఈజీగా ఉపశమనం..



నోటి పూత దీనినే నోటి పుండు లేదా మౌత్ అల్సర్ అని కూడా అంటూ ఉంటారు.. ఇది నోటి లోపల ఏర్పడే పుండు. ఇది అంత ప్రమాదకరం కానప్పటికీ, అది కలిగించే నొప్పి మాత్రం భరించలేనిదిగా ఉంటుంది. నోటిలోపల చర్మంపై, గొంతులోల, దవడల చర్మంపై, స్కిన్ రాషెస్ కు అవకాశం ఉన్న ఇతర ప్రదేశాల్లో ఈ పుండ్లు ఏర్పాడుతుంటాయి. అయితే, ఇలా నోటి పుండు రావడానికి అనేక కారణాలు ఉంటాయి. అవేంటో ఇక్కడ చూద్దాం.. అన్నం తినేటప్పుడు నాలుక కొరకడం, గాయాలు వల్ల నోటి పూత వస్తుంది. కారం ఎక్కువగా ఉన్న ఆహారాలు తినడం వల్ల నోటి పూత వచ్చే అవకాశం ఉంది. దీంతో పాటు సిట్రస్ పండ్లు తినడం వల్ల కూడా నోటి పూత రిస్క్ పెరుగుతుంది. శరీరానికి కావాల్సిన విటమిన్లు, మినరల్స్ అందకపోవడం వల్ల కూడా నోటి పుండు వస్తుంది. ముఖ్యంగా ఐరన్, జింక్, విటమిన్ బి9, బి12 లోపిస్తే నోటి పూత వస్తుంది.బాడీలో హార్మోన్ల మార్పుల వల్ల కూడా నోటి పూత వస్తుంది. ముఖ్యంగా పీరియడ్స్ టైంలో, గర్భవతిగా ఉన్నప్పుడు హార్మోన్ల అసమతుల్యత ఉంటుంది. దీని వల్ల నోటి పుండు వస్తుంది. ఒత్తిడి పలు సమస్యలకు కారణం అవుతుంది. ఒత్తిడి వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యం దెబ్బతింటుంది. ఒత్తిడి పెరగడం వల్ల నోటి పుండ్లు వస్తాయి. ఒక గ్లాసు వేడి నీటిలో ఒక చెంచా ఉప్పు నీరు కలిపి పుక్కిలించండి. ఇలా ఉప్పు నీటితో పుక్కిలించడం వల్ల నోటి పుండు తగ్గుతుంది.బేకింగ్ సోడాను నీటితో కలిపి పేస్ట్ తయారు చేయాలి. దీన్ని నేరుగా నోటి పుండు ఉన్న దగ్గర అప్లై చేయండి. దీని వల్ల నోటి పూత తగ్గుతుంది. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, నోటి పూత ఉన్న దగ్గర నేరుగా తేనె అప్లై చేయడం వల్ల నోటి పూత తగ్గుతుంది. కొబ్బరినూనెలో కూడా యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. కొబ్బరి నూనెను నోటి పూత ఉన్న దగ్గర అప్లై చేస్తే మంట తగ్గుతుంది.

## ఒక్క అరటిపండుతో గుండె సమస్యలకు చెక్



ఈ మధ్యకాలంలో గుండెపోట్లు ఆందోళన కలిగిస్తున్నాయి. అందుకే గుండె ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పెద్ద పెద్ద మార్పులు చేయాల్సిన అవసరం లేదు.చిన్న చిన్న మార్పులతో కూడా గణనీయమైన ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన గుండెకు అనుకూలమైన ఆహారం సమతుల్య రక్తపోటును నిర్వహించడానికి సహాయపడుతుంది. గుండె వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాకింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ వంటి సాధారణ శారీరక శ్రమ రక్త ప్రసరణను పెంచి గుండెను మరింత బలపరుస్తుంది.రోజులో ముఖ్యంగా ఉదయం 11 గంటలకు అరటిపండు తినడం వల్ల గుండెకు ఎంతో మేలు జరుగుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. మధ్యాహ్న సమయానికి మన శరీరంలో శక్తి తగ్గిపోయినట్లు అనిపించినప్పుడు చాలామంది బిస్కెట్లు, కేకులు లేదా ఇతర చక్కెర పదార్థాలను తింటారు. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరిగి, మళ్లీ త్వరగా తగ్గిపోతాయి. ఈ సమయంలో అరటిపండు తింటే ఈ సమస్య ఉండదని బ్రిటీష్ హార్ట్ ఫౌండేషన్ అధ్యయనంలో తేలింది.

**పొటాషియం:** అరటిపండ్లలో అధిక మొత్తంలో పొటాషియం ఉంటుంది. ఇది శరీరంలో సోడియం స్థాయిలను సమతుల్యం చేస్తుంది. రక్తనాళాలపై ఒత్తిడిని తగ్గించి, రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. తద్వారా గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం తగ్గుతుంది.

**కొలెస్ట్రాల్ కంట్రోల్:** అరటిపండ్లలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఇది గుండె సంబంధిత వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

**స్థిరమైన శక్తి:** చక్కెర స్నాక్స్‌లా కాకుండా, అరటిపండులోని ఫైబర్, సహజ చక్కెరలు నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి. దీనివల్ల రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉంటా యి.

హృదయానికి అనుకూలమైన ఆహార నియమాలు

**పండ్లు, కూరగాయలు:** రోజుకు కనీసం ఐదు రకాల పండ్లు, కూరగాయలు తీసుకోవాలి. వీటిలో ఉండే ఫైబర్, విటమిన్లు గుండె జబ్బుల నుంచి రక్షిస్తాయి.

**తృణధాన్యాలు:** తెల్ల బ్రెడ్‌కు బదులుగా గోధుమ బ్రెడ్, వైట్ రైస్‌కు బదులుగా బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి తృణధాన్యాలు తీసుకోవడం మంచిది.


**చేపలు:** వారానికి రెండుసార్లు చేపలు తినడం గుండె ఆరోగ్యానికి చాలా మంచిది. వీటిలోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ మంటను తగ్గిస్తాయి.

**ఆరోగ్యకరమైన కొవ్వులు:** వెన్న, నెయ్యి బదులుగా ఆలివ్ నూనె, సన్ ఫ్లవర్ నూనెను వాడాలి.

**ఉప్పు, చక్కెర తగ్గించడం:** అధిక ఉప్పు రక్తపోటును పెంచుతుంది. చక్కెర బరువు పెరగడానికి కారణ మవుతుంది. ఈ చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం వల్ల దీర్ఘకాలంలో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచు కోవచ్చు. ఈ జీవనశైలి మార్పులు బరువును అదు పులో ఉంచి, శక్తి స్థాయిలను కూడా పెంచుతాయి.




## వేల కోట్ల నష్టాల్లో ఫ్లిప్‌కార్ట్..!




వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మార్చి 2025తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో రూ.5,189 కోట్ల విస్తృత ఏకీకృత నష్టాన్ని చవిచూసింది. బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ టోఫ్లర్ పంచుకున్న డేటా ప్రకారం.. కంపెనీ గత ఆర్థిక సంవత్సరంలో (24) రూ.4,248.3 కోట్ల నికర నష్టాన్ని నమోదు చేసింది. ఫ్లిప్‌కార్ట్ కార్యకలాపాల ద్వారా ఏకీకృత ఆదాయం 17.3 శాతం పెరిగి 2025 ఆర్థిక సంవత్సరంలో రూ. 82,787.3 కోట్లకు చేరుకుంది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.70,541.9 కోట్లుగా ఉంది. అయితే కంపెనీ ఖర్చులు కూడా దాదాపు అదే వేగంతో పెరిగాయి. ఈ సంవత్సరంలో మొత్తం ఖర్చులు 17.4 శాతం పెరిగి రూ.88,121.4 కోట్లకు చేరుకున్నాయి.స్టాక్-ఇన్-ట్రేడ్ కొనుగోలు అతిపెద్ద వ్యయ డ్రైవర్, ఇది 25లో రూ.87,737.8 కోట్లకు పెరిగింది, ఇది అంతకు ముందు సంవత్సరం రూ.74, 271.2 కోట్లుగా ఉంది. దాని ఆర్థిక వివరాల ప్రకారం.. ఆర్థిక ఖర్చులు కూడా దాదాపు 57 శాతం పెరిగి రూ.454 కోట్లకు చేరుకున్నాయి. ఈ-కామర్స్ మార్కెట్ ప్లేస్‌ను నిర్వహిస్తున్న ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ప్రైవేట్ లిమిటెడ్ ఈ సంవత్సరంలో తన నష్టాలను తగ్గించుకో గలిగింది.2025 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ రూ.1,494.2 కోట్ల నికర నష్టాన్ని నివేదించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2,358.7 కోట్ల నష్టం కంటే తక్కువ. స్వతంత్ర ప్రాతిపదికన దాని నష్టాలు రూ.1,568.6 కోట్లుగా ఉన్నాయి, ఇది గత సంవత్సరం రూ.2, 296.2 కోట్లు గా ఉంది. ఆర్థిక డేటా ప్రకారం.. ఫ్లిప్‌కార్ట్ ఇంటర్నెట్ ఆర్థిక సంవత్సరం 2025లో రూ.20,746 కోట్ల ఆదాయాన్ని నివేదిం చింది, ఇది 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.18,187.7 కోట్ల నుండి 14 శాతం పెరుగుదలను నమోదు చేసింది. మొత్తం ఖర్చులు రూ.22,315 కోట్లుగా నివేదిం చింది. ఏకీకృత ప్రాతిపదికన, కంపెనీ ఆదాయాలు 25లో రూ.20,807.4 కోట్లకు పెరిగాయి. ఇది గత సంవత్సరం రూ.18,241.6 కోట్లుగా ఉంది.

## ఈ కారు మైలేజీ 40కి.మీ

### రానున్న ఐదు బెస్ట్ కార్లు ఇవే!



2030 నాటికి మారుతి అనేక కార్లను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో 5 కార్లు రానున్నాయి. ఒకప్పుడు మారుతి వద్ద తగినంత అమ్మకానికి లేవు.దీని కారణంగా ఈ విభాగంలో తక్కువ అమ్మకాలపై వస్తున్న విమర్శలను మార్చడానికి కంపెనీ ఇప్పుడు ఎస్‌యూవీలను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది.

**మారుతి విక్టోరియస్:**
మారుతి ఇటీవలే తన కొత్త కారు విక్టోరియంను ఆవిష్కరించింది. ఇది గ్రాండ్ విటారా కంటే దిగువన ఉంది. ఇది అరీనా డీలర్‌షిప్‌ల ద్వారా అమ్మకానికి వస్తుందని భావిస్తున్నారు. దీని ధర రూ. 10-18 లక్షల మధ్య ఉంటుంది. ఇది అనేక సాంకేతిక లక్షణాలతో వస్తుంది. ఎంపికలలో లెవల్ 2 పవర్డ్ టెయిల్‌గేట్, డ్యూయల్-పేన్ సన్‌రూఫ్ ఉన్నాయి.

**మారుతి ఇ-విటారా:**
మారుతి తన తొలి ఎలక్ట్రిక్ కారును విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కారు కొన్ని నెలల్లో లాంచ్ కానుంది. మారుతి ఈ కారును హార్ట్‌టెక్ ప్లాట్‌ఫామ్‌పై నిర్మిస్తోంది. ఈ కారు రెండు రకాల బ్యాటరీ ప్యాక్‌లతో ఫాస్ట్ ఛార్జింగ్ టెక్నాలజీకి మద్దతు ఇచ్చేలా రూపొందించింది. ఈ కారు పూర్తిగా ఛార్జ్ చేస్తే 500 కి.మీ వరకు ప్రయాణించగలదని భావిస్తున్నారు. ఈ కారును నెక్సా డీలర్‌షిప్‌ల ద్వారా విక్రయిస్తున్నారు.

**3. 7 సీట్ల గ్రాండ్ విటారా:**
మారుతి తన గ్రాండ్ విటారా కారులో 3 వరుసల సీట్లతో కూడిన 7-సీటర్ కారును పరిచయం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. ఈ కారును మార్కెట్లో టాటా సఫారీ, మహీంద్రా 700 లకు పోటీగా విక్రయిస్తున్నారు. ఈ కారుకు ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని ఆశించవచ్చు. ఈ కారు కుటుంబంతో ప్రయాణించడానికి అనువైన కారు కాబట్టి, చాలా మంది ఈ కారును కొనుగోలు చేస్తున్నారు. ఈ కారుకు ఖచ్చితంగా భారీ స్పందన వస్తుందని ఆశించవచ్చు.

**మారుతి మైక్రో :**
టాటా పంచ్, హ్యుందాయ్ ఎక్స్‌టర్‌లకు పోటీగా మారుతి మైక్రో %ాఖ౨% విభాగంలో కొత్త కారును విడుదల చేయాలని యోచిస్తోంది. దీని ప్రకారం, ఈ కారు 2026 లేదా 2027 ప్రారంభంలో లాంచ్ అవుతుందని తెలుస్తోంది. ప్రస్తుతం అమ్ముడవుతున్న కార్లకంటే ఈ కారు తక్కువ ధరకు అమ్ముడయ్యే అవకాశం ఉంది. అధిక మైలేజ్ కోసం మారుతి అభివృద్ధి చేస్తున్న హైబ్రిడ్ టెక్నాలజీతో ఈ కారు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు తెలుస్తోంది. బలమైన హైబ్రిడ్‌లో ఈ కారు లీటరు పెట్రోల్‌కు 40 కి.మీ మైలేజీని ఇస్తుందని తెలుస్తోంది.

**మారుతి ఫ్రాంక్స్:**
మారుతి భారతదేశంలో ఫ్రాంక్స్ అనే కూపే-శైలి కార్లను విక్రయిస్తుంది. అలాగే ఈ కారు తదుపరి అప్‌డేట్‌గా హైబ్రిడ్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని యోచిస్తోంది. ఈ సందర్భంలో హైబ్రిడ్ ఫ్రాంక్స్ కారును భారతదేశంలోని అనేక ప్రదేశాలలో పరీక్షిస్తున్నారు. ఇది అధిక మైలేజీని అందిస్తుందని భావిస్తున్నారు. ఈ మారుతి డిజైర్ ఎగుమతి కారులో కనిపించే హైబ్రిడ్ టెక్నాలజీని పరిచయం చేస్తుంది. అందువల్ల ఇది మెరుగైన మైలేజీని ఇచ్చే వాహనం అవుతుందని భావిస్తున్నారు. ఈ కారులో ఫ్లెక్స్ ఇంధన సాంకేతికతను తీసుకురావాలని కూడా ప్రణాళికలు ఉన్నాయి. ఇది మాత్రమే కాదు, వచ్చే ఏడాది తన అన్ని మోడళ్లలో ఫ్లెక్స్ ఇంధన కార్లను ప్రవేశపెట్టాలని మారుతి యోచిస్తోంది.

## బంగారం కొంటున్నారా

### 8 క్యారెట్ల గోల్డ్ ట్రెండ్ గురించి తెలుసా..? ఇలా చేస్తే పైసలు సేవ్..



18 క్యారెట్ల బంగారంలో 75శాతం స్వచ్ఛమైన బంగారం ఉంటుంది. మిగిలిన 25శాతం రాగి, వెండి, జింక్ వంటి లోహాలు కలిపి ఉంటాయి. ఈ మిశ్రమం వల్ల బంగారానికి బలం పెరుగుతుంది.స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం చాలా మృదువుగా ఉంటుంది. దానితో సంక్లిష్టమైన డిజైన్‌లు చేయడం కష్టం. కానీ 18 క్యారెట్ల బంగారం గట్టిగా ఉండడం వల్ల నగల వ్యాపారులు సులభంగా, వంగిపోకుండా, విరిగిపోకుండా ఉండే డిజైన్‌లను తయారు చేయవచ్చు.ఇతర లోహాలను కలపడం వల్ల ఆభరణాల రంగు కూడా మారుతుంది. రాగి కలిపినప్పుడు ఎరుపు రంగు వచ్చి రోజ్ గోల్డ్ తయారవుతుంది. వెండి కలిపితే మరింత మెరుపుతో కూడిన లేత రంగు వస్తుంది. ఈ రంగుల వైవిధ్యం వల్ల 18 క్యారెట్ల బంగారం ఆధునిక డిజైన్లకు, ముఖ్యంగా వజ్రాలు, రత్నాలతో కూడిన ఆభరణాలకు సరైన ఎంపికగా మారింది.సాధారణంగా 24 క్యారెట్ల బంగారాన్ని పెట్టుబడి కోసం కడ్డీలు, నాణేల రూపంలో కొనుగోలు చేస్తారు. కానీ రోజువారీగా ధరించడానికి, ముఖ్యంగా ఫ్యాషన్, మన్నిక కోరుకునే వారికి 18 క్యారెట్ల బంగారం ఆదర్శంగా మారింది. ఇది బరువుగా ఉండే వివాహ నెక్లెస్‌ల నుండి తేలికపాటి ఆభరణాల వరకు అన్ని రకాల డిజైన్లలో అందుబాటులో ఉంటుంది."పండుగ సీజన్‌కు ముందు 18 క్యారెట్ల బంగారానికి డిమాండ్ గణనీయంగా పెరిగింది. యువ కస్టమర్లు ఫ్యాషన్, విలువ రెండూ కోరుకుంటున్నారు. కాబట్టి చెవిపోగులు, ఉంగరాలు, గాజులు ఎక్కువగా అమ్ముడవుతున్నాయి" అని ఓ వ్యాపారి అన్నారు.ప్రస్తుతం హాల్‌మార్కింగ్ తప్పనిసరి కావడంతో వినియోగదారులు 18 క్యారెట్ల బంగారానికి సంబంధించిన హాల్‌మార్క్ చూసి దాని స్వచ్ఛతను నిర్ధారించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

## ఈజీగా వస్తుందని గోల్డ్ లోన్ తీసుకుంటున్నారా?

బంగారంపై రుణం తీసుకోవడం అనేది చాలామందికి తమ తక్షణ డబ్బు అవసరాలను తీర్చుకోవడానికి ఒక సులభమైన మార్గం. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన సమాచారం ప్రకారం, ప్రస్తుతం దేశంలో మొత్తం గోల్డ్ లోన్‌ల విలువ రూ.1.7 లక్షల కోట్లకు పైగా ఉంది.గోల్డ్ లోన్‌లకు వడ్డీ రేట్లు తక్కువగా ఉన్నప్పటికీ, దాని వెనుక ఉన్న ప్రమాదం ఎక్కువ అని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**గోల్డ్ లోన్ ఎందుకు సులభంగా కనిపిస్తుంది?**
గోల్డ్ లోన్‌లు సురక్షితమైనవిగా ప్రజలు భావిస్తారు. బ్యాంకులు బంగారాన్ని తాకట్టుగా తీసుకుని, దానికి బదులుగా రుణం ఇస్తాయి. అందుకే బ్యాంకుకు ఎలాంటి నష్టం ఉండదు. మీకు కూడా త్వరగా డబ్బు లభిస్తుంది. అలాగే, వ్యక్తిగత రుణంతో పోలిస్తే వడ్డీ రేట్లు కూడా తక్కువ. కానీ, ఈ రుణం ఒక ఉచ్చుగా మారడానికి అనేక అవకాశాలు ఉన్నాయి.

గోల్డ్ లోన్ వెనుక ఉన్న ప్రమాదం ఏమిటి?
గోల్డ్ లోన్‌ల వడ్డీ రేటు 9% నుంచి 20% వరకు ఉంటుంది. ప్రారంభంలో ఇది తక్కువగా ఉన్నట్లు అనిపించినా, మీరు లోన్‌ను తరచుగా పునరుద్ధరించుకుంటూ పోతే వడ్డీ పెరుగుతూ ఉంటుంది.గోల్డ్ లోన్ తీసుకునేవారు చాలామంది వడ్డీని మాత్రమే చెల్లిస్తూ, అసలు మొత్తాన్నీ అలాగే వదిలేస్తారు. చివరికి రుణం పూర్తిగా చెల్లించేందుకు వారి దగ్గర డబ్బు ఉండదు. దీంతో లోన్‌ను మళ్లీ పునరుద్ధరిస్తారు లేదా అదనపు బంగారాన్ని తాకట్టు పెడతారు.ఈ పద్ధతిలో బ్యాంకుకు ఎలాంటి నష్టం ఉండదు. ఎందుకంటే, బ్యాంకు మీ బంగారాన్ని అమ్మి, దాని ద్వారా వచ్చిన డబ్బును మీ రుణానికి సరిచేసుకుంటుంది. కానీ, మీరు మీ సేవింగ్స్, పెళ్లిలు, ఫంక్షన్ల సమయాల్లో నగలు లేకుండానే ఉండాల్సి వస్తుంది. అందుకే గోల్డ్ లోన్‌ను చివరి అవకాశంగా చూడాలి, కానీ ఒక అలవాటుగా భావించవద్దని నిపుణులు చెప్తున్నారు.

## లక్షల్లో ఆదా.. తక్కువ వడ్డీకే హోమ్ లోన్స్ అందిస్తున్న బ్యాంకులు ఇవే




సొంతిల్లు అనేది చాలా మందికి ఒక పెద్ద కల. హోమ్ లోన్స్ సహాయంతో చాలా మంది ఈ కలను సాకారం చేసుకుంటున్నారు. అయితే లోన్ తీసుకునేటప్పుడు సరైన బ్యాంకుని ఎంచుకోవడం అనేది చాలా ముఖ్యం. ఎందుకంటే ఇది ఈ ఎంఐ, మొత్తం లోన్ భారంపై ప్రభావం చూపు తుంది. ముఖ్యంగా తక్కువ వడ్డీ రేటును అందించే బ్యాంకుల గురించి తెలుసు కోవడం చాలా అవసరం. మీరు రూ. 50 లక్షల హోమ్ లోన్‌ను 20 ఏళ్ల కాలానికి తీసుకోవాలనుకుంటే.. తక్కువ వడ్డీ రేట్లను అందిస్తున్న కొన్ని బ్యాంకుల జాబితా ఇక్కడ ఉంది. ఈ జాబితా ప్రకారం.. కొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రైవేట్ రంగ బ్యాంకుల కంటే తక్కువ వడ్డీని వసూలు చేస్తున్నాయి.

**తక్కువ వడ్డీకే హోమ్ లోన్స్ ఇచ్చే బ్యాంకులు**

**కెనరా బ్యాంక్:** ప్రస్తుతం ప్రభుత్వ రంగ బ్యాంకులలో కెనరా బ్యాంక్ అత్యంత తక్కువ వడ్డీ రేట్లను అందిస్తోంది. ఇక్కడ వడ్డీ రేటు 7.3శాతం నుండి ప్రారంభమవుతుంది. రూ. 50 లక్షల రుణానికి 20 ఏళ్ల కాలానికి ఈఎంఐ సుమారుగా రూ. 39,670 ఉంటుంది.

**యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:** కెనరా బ్యాంక్ మాదిరిగానే యూనియన్ బ్యాంక్ కూడా 7.3శాతం వడ్డీ రేటుతో హోమ్ లోన్స్ అందిస్తోంది. 20 ఏళ్ల లోన్‌కు ఈఎంఐ దాదాపు రూ. 39,670 ఉంటుంది.

**బ్యాంక్ ఆఫ్ బరోడా:** బ్యాంక్ ఆఫ్ బరోడా 7.45శాతం వడ్డీ రేటుతో రుణాలను ఇస్తుంది. దీని ప్రకారం రూ. 50 లక్షల రుణానికి ఈఎంఐ రూ. 40,127గా ఉంటుంది. ఇది కూడా ఒక మంచి ఎంపిక.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా:** ఎస్బీఐ 7.5శాతం వడ్డీ రేటుతో హోమ్ లోన్స్ అందిస్తుంది. ఈ వడ్డీ రేటుతో 20 ఏళ్ల రుణానికి ఈఎంఐ రూ. 40,280 అవుతుంది. ఎస్బీఐ ఒక నమ్మకమైన, సరసమైన ఎంపిక.

**పంజాబ్ నేషనల్ బ్యాంక్:** పంజాబ్ నేషనల్ బ్యాంక్ కూడా ఎస్బీఐ మాదిరిగానే 7.5శాతం వడ్డీ రేటును అందిస్తుంది. ఇక్కడ కూడా ఈఎంఐ రూ. 40,280 ఉంటుంది.

**ప్రైవేట్ రంగ బ్యాంకులు**
ప్రభుత్వ బ్యాంకుల తర్వాత కొన్ని ప్రైవేట్ బ్యాంకులు కూడా కొంచెం అటూ ఇటుగా హోమ్ లోన్స్ అందిస్తున్నాయి. వాటి వడ్డీ రేట్లు కొంచెం ఎక్కువ ఉండవచ్చు. కానీ వాటి సేవలు మెరుగ్గా ఉండే అవకాశం ఉంది.

**ఐసీఐసీఐ :** ఈ ప్రైవేట్ బ్యాంకు 7.7శాతం వడ్డీ రేటుతో హోమ్ లోన్స్ ఇస్తుంది. 20 సంవత్సరాల కాలానికి ఈఎంఐ రూ. 40,893గా ఉంటుంది.

**హెచ్‌డీఎఫ్‌సీ :** హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ లో వడ్డీ రేటు 7.9శాతం నుండి ప్రారంభమవుతుంది. రూ. 50 లక్షల రుణానికి ఈఎంఐ రూ. 41,511గా ఉంటుంది.

**కోటక్ మహీంద్రా బ్యాంక్:** కోటక్ మహీంద్రా బ్యాంక్ 7.99శాతం వడ్డీ రేటును అందిస్తోంది. ఇక్కడ ఈఎంఐ రూ. 41,791గా ఉంటుంది.

**యాక్సిస్ బ్యాంక్:** యాక్సిస్ బ్యాంక్ 8.35శాతం వడ్డీ రేటుతో గృహ రుణాలను అందిస్తుంది. ఈ వడ్డీ రేటుతో ఈఎంఐ రూ. 42,918 అవుతుంది. హోమ్ లోన్ తీసుకునే ముందు మీరు కోరుకున్న బ్యాంకు యొక్క తాజా వడ్డీ రేట్లను, నిబంధనలను ఒకటికి రెండు సార్లు సరి చూసుకోవడం మంచిది. అలాగే మొత్తం రుణ భారంపై వడ్డీ రేటు ప్రభావాన్ని అంచనా వేయడానికి ఈఎంఐ కాలిక్యులేటర్ ఉపయోగించడం చాలా బెటర్. మీ అవసరాలకు, ఆర్థిక స్థితికి ఏ బ్యాంక్ ఉత్తమమో తెలుసుకోవడానికి మీరు వివిధ బ్యాంకుల మధ్య పోల్చి చూసుకోవచ్చు.

## సేవా భావనతో భాజపా కదలిక



**జిన్నారం (నినాదం):** గుమ్మడిదల మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర భాజపా పార్టీ పిలుపు మేరకు సేవాపక్షం పక్వాడ వర్క్షాప్ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ గుమ్మడిదల మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య విశిష్ట అతిథిగా రాష్ట్ర సీనియర్ నాయకులు అండూర్ నర్సింగరావు హాజరై యొక్క కార్యక్రమాన్ని కొనసాగించారు. మండల అధ్యక్షులు ఐలేష్ మాట్లాడుతూ... సేవే మా సంకల్పం, సేవా పథకాలపై శిక్షణ శిబిరం ఏర్పాటు, ప్రజాసేవలో ముందడుగు సేవా పక్షం వర్క్ షాప్, సేవతో సమాజ మార్పు, సేవా భావనతో భాజాప కదలిక, పార్టీ తలపెట్టిన సంక్షేమ పథకాలు కానీ పార్టీ ఎజెండా భావిస్తూ పార్టీ ఇచ్చిన పిలుపును ఏదైనా మండలంలోని శక్తి కేంద్రాల ఇన్చార్జితతో మమేకమై బూత్ అధ్యక్షులను కలుపుకుంటూ పార్టీని ఇంకా ప్రతిష్టంగా కొనసాగిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, రవీందర్ రెడ్డి అంజిరెడ్డి సృజన లక్ష్మీ అనిల్ రెడ్డి సంజీవ ముత్యాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కాలనీల సమస్యలను పరిష్కరిస్తా..

### కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, సెప్టెంబర్ 14( నినాదం):** అల్వాల్ డివిజన్ లో మేలుకొని ఉన్న సమస్యలను పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటున్నట్లు కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డితెలిపారు. అల్వాల్ డివిసన్ పార్టీ కార్యాలయంలో బి ఆర్ ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఆమె అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కార్యకర్తల అభిప్రాయాలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పార్టీని క్షేత్రస్థాయి లో టిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కాలనీ సమస్యలపై పరిష్కార దిశగా ముందుండాలని సమస్యలపై తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కార దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, సూర్య ప్రకాశ్ రెడ్డి, రాపర్తి చంద్రశేఖర్, లింగారెడ్డి, యాదగిరి గౌడ్, ప్రేమ్ కుమార్, జార్జ్, సాజిద్, రహమత్ ఖాన్, ఆరిఫ్ హనుమంతు ,చంద్రమౌళి, మహేష్, లోకేష్, సతీష్, వాణి, నందిని, మాధవి, ముత్తు, లక్ష్మి ,కార్యకర్తలు టిఆర్ఎస్ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈద్ మిలాద్ ఉన్ నబీ పురస్కరించుకుని బైక్ ర్యాలీ



**పటాన్‌చెరు. సెప్టెంబర్. 14( నినాదం):** సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీలో ఈద్ మిలాద్ ఉన్ నబి పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యువ నాయకులు నందారం భరత్ గౌడ్ నందారం సందీప్ గౌడ్ నాయకులు, పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి అనేది ప్రొఫెట్ మహమ్మద్ జన్మదినోత్సవాన్ని జరుపుకునే ప్రత్యేక ఉత్సవం. ఇది శాంతి, ప్రేమ, మానవత్వం మరియు పరస్పర గౌరవానికి సంకేతంగా భావించబడుతుందని అన్నారు. అన్ని మతాలు, వర్ణాలు, సమాజాల ప్రజలు పరస్పర సహనం, ఐక్యత, సమానత్వం మరియు స్నేహపూర్వక వాతావరణంలో కలిసి జీవించాల్సిన అవసరం గురించి స్పష్టంగా అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రతి వ్యక్తికి మతం, వర్ణం, భాషను మించి సమాన హక్కులు కలిగి ఉండాలని, పరస్పర గౌరవంతో సమాజంలో శాంతియుత వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని ఆయన గుర్తుచేశారు. అనంతరం నందారం భరత్ గౌడ్ నందారం సందీప్ గౌడ్ ర్యాలీలో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# జవహర్‌నగర్‌ను అభివృద్ధిలో అద్భుతంగా తీర్చిదిద్దా..

### కాఫీ విత్ బిఆర్ఎస్ కార్యకర్తల కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 14 (నినాదం):** బిఆర్ఎస్ ప్రభుత్వం డంపింగ్ దుర్వాసనను తగ్గిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మరో చెత్తగుట్టను తెస్తూ జవహర్ నగర్ ప్రజలను ఉక్కిరి బిక్కిరి చేస్తుందని కొత్తగా నిర్మితమవుతున్న పవర్ ప్లాంట్ తో ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా పోతుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు కష్టాలు తప్పితే చేసింది ఏమీ లేదంటూ మాజీ మంత్రి ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దుయ్యబట్టారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఐదవ డివిజన్ సత్యనారాయణపురం కాలనీలో బి ఆర్ఎస్ నాయకులు దిలీప్, జక్కుల భాస్కర్ పటేల్ ఆధ్వర్యంలో కాఫీ విత్ బిఆర్ఎస్ కార్యకర్త కార్యక్రమంలో భాగంగా మలి తొలి దశ ఉద్యమకారుడు రమేష్ ఇంట్లో ఆదివారం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాజీ మేయర్ మేకల కావ్య సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణను సాధించడంలో ఉద్యమకారుల పాత్ర కీలకమని వారికి 150 ఇండ్లు అందజేసిన ఘనత బి ఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని గుర్తు చేశారు.



డంపింగ్ జలాలను 250 కోట్లతో లిచట్ ట్రీట్మెంట్ శుద్ధి చేసి మంచినీటిగా మార్చి ప్రజలకు ఆరోగ్యవంతమైన వాతావరణం కల్పించామని తెలిపారు. జవహర్ నగర్ నాకు గుండెకాయ అని అభివృద్ధిలో అద్భుతంగా తీర్చిదిద్దానని రూపాయకే మిషన్ భగీరథ మంచినీటిని జీవో నెంబర్ 58 ,59 తో పేదలకు యాజమాన్య హక్కులు కల్పించామని అన్నారు. కాపీ విత్ బి ఆర్ ఎస్ కార్యకర్త కార్యక్రమం గొప్పగా ఉందని ప్రతి ఆదివారం ఉద్యమకారుడు ఇంట్లో పెట్టాలని



కార్యకర్తలకు సూచించారు. జవహర్ నగర్ ప్రజలు ఇంతటి స్థాయిలో నిలపారని ఎప్పటికీ వారి రుణం మర్చిపోలేనని జీవితాంతం సేవ చేస్తారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు సంగీత రాజశేఖర్, సతీష్ ,బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల ముదిరాజ్, నాయకులు పాల్, విక్రమ్, నరేష్, అశోక్, సంధ్య ,లక్ష్మీ ,నాగరాణి, జనలక్ష్మి, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రేమ, దయ నీతివంతమైన జీవితమే ఉత్తమం





### మిలాద్ ఉన్ నభీ పండుగ సందర్భంగా జెఎంసి ముస్లిం పెద్దల బోధన

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 14 (నినాదం):** ఎవరైతే మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సూచించిన విధంగా ధయా, ధర్మబద్ధమైన జీవితాన్ని అనుసరిస్తారో వారే అత్యంత ఉత్తమమైన జీవితాన్ని చవిచూస్తారని జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ పాషామియా తోపాటు ముస్లిం నిర్వాహక పెద్దలైన ఎం.డి.నూరుద్దీన్ షారుఖ్, కమాలీ హుసేన్, ఎం.డి. అహ్మద్ పాషా, ఎం.డి. మథీన్, ఎస్.సైయద్ మిలాద్ ఉన్ నభీ ర్యాలీ సందర్భంగా ఉపదేశించారు. సెప్టెంబర్-5 న మహ్మద్ ప్రవక్త జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించుకోవల్సిన మిలాద్ ఉన్ నభీ ర్యాలీని అనివార్య కారణాల వలన వాయిదా వేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. ఆరోజు వినాయ చవితి నిమజ్జన కార్యక్రమాలు ఉన్నందున మత సామరస్యాన్ని, శాంతి భద్రతలను పరిగణనలోకి తీసుకుని, తిరిగి సెప్టెంబర్-14 న నిర్వహించుకోవాలని తీర్మానం చేసుకున్నట్లు నిర్వహకులు వెల్లడించారు. అందులో బాగంగానే మేడ్చల్, మల్కాజిగిరి, కాప్రా, జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో గల పలు రహదారుల గుండా ఆదివారం రోజు సాగిన ర్యాలీలో అల్లాహు అక్బర్ నామస్మరణతో మిలాద్ ఉన్ నబీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రదర్శనకు పలు బస్తీలకు చెందిన ముస్లిం పెద్దలు, యువకులు బారీగా తరలివచ్చారు. మహాప్రవక్త వారి పుట్టిన రోజు సందర్భంగా ధాన గుణాన్ని ప్రదర్శిస్తారో వారికి సల్లల్లాహు అలైహి వసల్లం కరుణ, కటాక్షం లబిస్తుందని అన్నారు. మిలాద్ షరీఫ్ ను గౌరవించడమంటే? ఇస్లాం ధర్మాన్ని పరిరక్షించుకోవడమేనని అన్నారు. ఇలాంటి భాధ్యత యుతమైన ధర్మాన్ని ఎవరయితే అనుసరిస్తారో వారికి స్వర్గ ప్రాప్తి లభిస్తుందని తెలియజేశారు. ర్యాలీ అనంతరం బాలాజీనగర్ అంబేద్కర్ బస్టాండ్ సెంటర్లో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. టి.కాలేషా, ఎం.డి.ముబషీర్ అలియాస్ అబ్బు, ఎండి అజీముద్దీన్, ఎండి జావీద్, సోహెల్, ఎండి రఫీక్, ఎండి ఫైజల్, ఎండి సాదిక్, ఎండి జలాల్, షేక్ ఇమ్రాన్, ఎండి షాకీర్, షేక్ ఖలీల్, యాకూబ్, ఎండి కాజా మొయినుద్దీన్, ఎండి హమీద్, అమీర్, తదితరులు ఈపై కార్యక్రమంలో పాల్గొన్నవారిలో ఉన్నారు. ఈపై కార్యక్రమం ప్రశాంతంగా జరుపుకోవడానికి సహకరించిన స్థానిక పోలీసు అధికారులకు, పోలీసులకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఈద్ మిలాద్ ఉన్ నబీ పర్వదినం పురస్కరించుకుని ర్యాలీ



**పటాన్‌చెరు. సెప్టెంబర్. 14( నినాదం):** సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు పట్టణంలో ఈద్ మిలాద్ ఉన్ నబి పురస్కరించుకుని ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో బిఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్, మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబి అనేది ప్రొఫెట్ మహమ్మద్ జన్మదినోత్సవాన్ని జరుపుకునే ప్రత్యేక ఉత్సవం. ఇది శాంతి, ప్రేమ, మానవత్వం మరియు పరస్పర గౌరవానికి సంకేతంగా భావించబడుతుందని అన్నారు. అన్ని మతాలు, వర్ణాలు, సమాజాల ప్రజలు పరస్పర సహనం, ఐక్యత, సమానత్వం మరియు స్నేహపూర్వక వాతావరణంలో కలిసి జీవించాల్సిన అవసరం గురించి స్పష్టంగా అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రతి వ్యక్తికి మతం, వర్ణం, భాషను మించి సమాన హక్కులు కలిగి ఉండాలని, పరస్పర గౌరవంతో సమాజంలో శాంతియుత వాతావరణాన్ని అభివృద్ధి చేయాలని ఆయన గుర్తుచేశారు. అనంతరం ప్రిథ్వీరాజ్ ర్యాలీలో పాల్గొన్న వారందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

### ఈటల రాజేందర్‌ను కలిసిన కురుమ సంఘం సభ్యులు



**నాచారం, సెప్టెంబర్ 14 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో సంఘం సభ్యులు ఎంపీ ఈటల రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. బెల్లం బక్కయ్య, సూర్ణం రాజేష్, కంది రాము, బండ రాము, నాగ మల్లేష్, నర్సింలు, బెల్లం రాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డు నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తిచేయాలి

### బిజెపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ లో 3 కోట్ల రూపాయల నిధులతో నూతనంగా మంజూరైన జీడిమెట్ల పైప్ లైన్ రోడ్- శ్రీ రామ్ కాలనీ(గాయత్రి నగర్) మీదుగా కుత్బుల్లాపూర్-సుచిత్ర లింక్ రోడ్ ను కాలనీ వాసులతో కలిసి భరత్ సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో పాపయ్య దొర,సతీష్ చంద్ర,నిఖిల్ రాజు,వెంకటేశ్వర్ రావు,ఆంజనేయులు,రవీందర్,సాయి కిరణ్,నీలా కుమార్,శ్రీనివాస్, వెంకట్ గౌడ్,నర్సింహా,సునీల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన కార్పొరేటర్ ప్రభుదాస్



**నాచారం, సెప్టెంబర్ 14 (నినాదం):** మీర్పేట్ - హెచ్‌బి కాలనీ డివిజన్ బీకె నగర్ కాలనీలో సంక్షేమ సంఘ నాయకులతో కలిసి మొక్కలు నాటిన కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి లు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, బీఆర్ఎస్ పార్టీ నాయకులు చారి, బాలయ్య గౌడ్ మరియు కాలనీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సమాజంలో సోదరభావాన్ని పెంపొందిస్తాయి

### జెఎంసి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

**జవహర్‌నగర్, సెప్టెంబర్ 14 (నినాదం):** పండుగలు సమాజంలో సోదర భావాన్ని పెంపొందిస్తాయని సర్వమత సారం ఒక్కటేనని ప్రజలందరూ సోదర భావంతో కుల మతాలకు అతీతంగా కలిసి జీవించాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ తెలిపారు. ఆదివారం మిలాద్ ఉన్ నబి పండుగ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు బడి మసీదు నుండి నిర్వహించిన ర్యాలీని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ మానవులందరూ సమానులను కుల మతాలకు అతీతంగా ప్రజలు జీవించాలని మనం భారతీయులమని శాంతి సౌభ్రాతృత్వం ప్రేమ అనురాగాలకు నిలయమైన సర్వమత భారతను ప్రతి ఒక్కరు గౌరవించాలని పేర్కొన్నారు. సమాజంలో మంచి పౌరులుగా జీవించినప్పుడే



రాష్ట్రానికి తద్వారా దేశానికి పేరు ప్రఖ్యాతలు వస్తాయని భారత్ ప్రపంచంలోనే సర్వసత్తాత గణతంత్ర లౌకిక రాజ్యమని ఈ దేశ ప్రతిష్టలు ప్రతి ఒక్కరు కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు కొయ్యాల అజయ్ కుమార్, సోమే చారి, ముస్లిం యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అన్నపూర్ణ కాలనీలో పర్యటించిన నెమలి అనిల్ కుమార్

**నాచారం, సెప్టెంబర్ 14 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ లోని అన్నపూర్ణ ఈస్ట్ కాలనీలో గ్రేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పర్యటించి కాలనీలో జరుగుతున్న బాక్స్ డ్రైయిన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ కాలనీ ఈస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు నెమలి అనిల్ కుమార్ ని కలిసి చట్నీ బౌల్ హోటల్ పక్కన మెయిన్ రోడ్ నుండి స్ట్రీట్ నెంబర్ 6 మీదుగా తమ కాలనీకి అప్రోచ్ రోడ్డును మంజూరు చేపించాల్సిందిగా కోరడం జరిగింది. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో త్వరలో అప్రోచ్ రోడ్డును అధికారులతో మాట్లాడి మంజూరు చేపించే విధంగా కృషి చేస్తామని నెమలి అనిల్ కుమార్ బరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పి ఎస్ ఎన్ చౌదరి, అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు



కటర్ల శేఖర్ బాబు, భాను చందర్ రెడ్డి, ఎండి నధీమ్, విలయత్ ఖాన్, లక్ష్మీపతి, ప్రదీప్, రఘు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పాత్లావత్ పూర్యనాయక్ సేవలు చిరస్మరణీయం



**మహేశ్వరం, సెప్టెంబర్ 14 (నినాదం):** రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం గోవిందాయ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన నాయకుడు పాత్లావత్ పూర్యనాయక్ పాత్ర చిరస్మరణీయమని భగవాన్ ఫౌండేషన్ ఛైర్మన్ దుదూ చౌహాన్, మాజీ జెడ్పిటిసి దశరథ్ నాయక్, గిరిజన రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ రామావాత్ తులసి రామ్ నాయక్ కొనియాడారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలో గోవిందాయపల్లి ఆవరణలో పాత్లావత్ పూర్య నాయక్ ప్రథమ వర్ధంతి వేడుకలను పురస్కరించుకుని భార్య జ్యోతి, కుమారులు ఆకాష్, అఖిల్, పాత్లావత్ రూప్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ రాము, కోట, లక్ష్మణ్, అఖిల, భీచ్య, థావుర్యా నాయక్, పవన్, సభావత్ హాథిరం, లక్ష్మి రెడ్డి నాయక్,పండునాయక్‌ల ఆధ్వర్యంలో నాయకుల, బంధువు, మిత్రుల, కుటుంబ సభ్యుల సమేతంగా హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ.. నాయక్ పరిపూర్ణ నాయకుడని ఏ పరిస్థితుల్లోనైనా తన ధైర్య సాహసాన్ని కోలుకోలేదని ఆయన ఏదైనా నిర్ణయం తీసుకుంటే ఆ నిర్ణయానికి దృఢంగా నిలబడ్డారన్నారు. నాయక్ పాలనలో సురక్షితం కోసం ప్రజలు భావించారన్నారు. ఆయన ఆశయాల సేవలను గిరిజన సోదరులు రాబోయే తరాలకు గుర్తింపు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నాయకులు సికిందర్ నాయక్, సేవ, సాయి లాల్, బన్సీలాల్, సందీప్ నాయక్, సురేష్ నాయక్, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టు సింగ్ బంధువులు స్నేహితులు మిత్రులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చండీశ్వర్ నగర్ కాలనీ కమాన్ ప్రారంభం

**కీసర, సెప్టెంబర్ 14, (నినాదం) :** కీసర మండలం, నాగారం మున్సిపల్ సమీపంలో ఉన్న శ్రీచండీశ్వర్ నగర్ కాలనీ కమాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాగారం మున్సిపల్ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్, కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ పాషా, నేతాజీ నగర్ కమిటీ సభ్యులు అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ వాసులందరికీ శ్రీ చండీశ్వర్ నగర్ ప్రెసిడెంట్ మెరుగు శ్రీనివాస్ రెడ్డి, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 గాజులరామారం డివిజన్ రోడమేస్త్రి నగర్, సుభాష్ చంద్రబోస్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ మహమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని ముస్లిం సోదరులు నిర్వహించిన మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, దయ, ఐక్యత వంటి విలువలను స్మరించుకుంటూ ముందుకెళ్లాలని ముస్లిం సోదరులను కోరారు. తెలంగాణ రాష్ట్ర ముస్లిం సోదర, సోదరీమణులకు, ప్రజలకు మిలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహంగీర్ భాయ్, మహమ్మద్ అబ్దుల్ సలీం, మహమ్మద్ ఫెరోజ్ ఖాన్, సయ్యద్ ఇమ్రాన్, సయ్యద్ గౌస్ ఖాద్రి,మహమ్మద్ యునుస్ ఖాన్, ఎస్ కె నాయబ్రసూల్, షబ్బీర్, హాజీ అలీ కమిటీ మహ్మద్ రషీద్ సాహబ్ పాటు ముస్లిం సోదరులు,నాయకులు పాల్గొన్నారు.



### మిలాద్ ఉన్ నబీ ర్యాలీలో పాల్గొన్న సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం):** ముస్లింల ఆరాధ్య దైవం మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు ( మిలాద్ ఉన్ నబీ) సందర్భంగా ముస్లిం సోదరులు సమిష్టిగా నిర్వహించే ప్రత్యేక ర్యాలీలో టీపిసి మాజీ ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు సొంటి రెడ్డి పున్నారెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులందరికీ మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మిలాద్ ఉన్ నబీ అనేది ప్రవక్త మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించే పవిత్ర వేడుక అని పేర్కొన్నారు. ఈ సందర్భంలో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారని అయన వివరించారు. ప్రవక్త బోధించిన మానవతా విలువలు, సత్యం, శాంతి, దయ, సమానత్వాన్ని గుర్తు చేశారు.

## అమనగల్‌లో 150 కేజీల బెల్లం, పట్టిక స్వాధీనం



**మహేశ్వరం, సెప్టెంబర్ 14 (నినాదం):** అమంగల్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో పోలీసులు, ఎస్ఎటిఎఫ్ సంయుక్త బృందం పెద్ద ఎత్తున సారా తయారీకి వినియోగించబోయే బెల్లం, పట్టికను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపింది. ఆదివారం ఉదయం 9 గంటల ప్రాంతంలో హైదరాబాద్ నుండి అమంగల్‌కు నల్లబెల్లం, పట్టిక సంచులు వస్తున్నాయన్న విశ్వసనీయ సమాచారం పోలీసులు అందుకున్నారు. వెంటనే ఎస్ హెచ్ ఓ అమనగల్ బృందం, ఎస్ టి ఎఫ్ బి టీమ్ సిబ్బంది కలిసి అమంగల్ బస్ స్టాప్ వద్ద ముఠా వేశారు. కొంతసేపటికే తెల్లని మూడు సంచుల్లో ఒక్కో సంచిలో 50 కేజీల చొప్పున, మొత్తం 150 కేజీల బెల్లం , పట్టికను తీసుకుని అనుమానాస్పదంగా నిలబడి ఉన్న ఒక మహిళను అదుపులోకి తీసుకున్నారు. అరెస్టైన మహిళను ఎల్లమ్మగా గుర్తించారు. ఆమె నాగర్‌కర్నూల్ జిల్లా అమ్రాబాద్ మండలంలోని ఎస్‌టి కాలనీ గ్రామానికి చెందినది. మొత్తం మూడు సంచులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దసరా పండుగను ఆసరాగా చేసుకొని సారా తయారీ కోసం నల్ల బెల్లం, బెల్లం పొడి, విప్పపువ్వు వంటి పదార్థాలను ఎవరైనా ఇంట్లో గాని, షాప్‌లో గాని నిల్వ చేస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. అలాగే ఫామ్ హౌసులు, ఫంక్షన్ హాళ్లలో మద్యం అనుమతి తప్పనిసరి అని, అనుమతి లేకుండా జరిగితే చట్టరీత్యా చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## సీనియర్ నాయకులు కర్ర శ్రీహరి పార్థివ దేహానికి
# నివాళులర్పించిన మంత్రులు



**హుస్నాబాద్ సెప్టెంబర్ 14 (నినాదం) :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు కర్ర శ్రీహరి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మంత్రులు పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అనంతరం కర్ర శ్రీహరి కుమారులను వారి సతీమణి ని పరామర్శించారు..వారికి దైర్యం చెప్పారు.కర్ర శ్రీహరి తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిరంతరం ప్రజల కోసమే పరితపించారని.. ఒక నిబద్ధత గల రాజకీయ నాయకులు గా ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉంటారని మంత్రులు గుర్తు చేసుకున్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయుడికి ఆత్మీయ సన్మానం

### మర్రి అవినాష్ ను సన్మానించిన మూకాస రాష్ట్ర నేత పొనగంటి మల్లయ్య



**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** తెలుగు ఉపాధ్యాయుడిగా ఉత్తమ బోధనలు అందించినందుకు జమ్మికుంట పట్టణానికి చెందిన మర్రి అవినాష్ ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పొన్నగంటి మల్లయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు తెలుగు భాష ను బోధించడంతోపాటు వారికి అర్థమయ్యే విధంగా తెలుగు భాష పరిజ్ఞానాన్ని అందించిన మున్నూరు కాపు ముద్దుబిడ్డ మర్రి అవినాష్ ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ తెలుగు ఉపాధ్యాయుడిగా గుర్తించి వారిని ప్రశంసాపత్రం తో సత్కరించడం సంతోషంగా ఉందని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమంలో ఎప్పుడు ముందు వరుసలో ఉండే అవినాష్ భవిష్యత్తులో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించాలని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొన్నగంటి రవి విష్ణు సతీష్ ఏ బూసి ఓదెలు పొన్నగంటి రాజు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# యువత అన్ని రంగాల్లో ముందుండాలి

### చెల్పూర్ గౌడ యువత అధ్యక్షుడిగా పంజాల గణేష్



**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** హుజురాబాద్ మండలం చెల్పూరు గ్రామ గౌడ యూత్ అధ్యక్షుడిగా పంజాల గణేష్ ఉపాధ్యక్షుడిగా మోడం శివప్రసాద్ ప్రధాన కార్యదర్శిగా పంజాల అరవింద్ ను ఎన్నుకున్నారు. ఆదివారం చెల్పూర్ గ్రామ ఎల్లమ్మ ఆలయం వద్ద ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి సంబంధించిన గౌడ కుల యువకులు తమ ఐకమత్యాన్ని చాటుతూ సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు కోసం యూత్ కమిటీ ఎన్నికలు నిర్వహించుకోగా ఈ ఎన్నికల్లో యూత్ అధ్యక్షుడిగా పంజాల గణేష్ ఉపాధ్యక్షుడిగా మోడెమ్ శివ ప్రసాద్ ప్రధాన కార్యదర్శి గా పంజాల అరవింద్ కోశాధికారిగా పంజాల శివ కుమార్ ఎన్నికయ్యారు. ఇట్టి కార్యక్రమానికి ఎన్నికల పరిశీలకులుగా గుడెల్లి రమేష్ నగునూరి అనిల్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి చెల్పూర్ గ్రామానికి చెందిన యువకులు పాల్గొన్నారు.

### స్టడీ టూర్ కు బయలుదేరిన
# జమ్మికుంట మార్కెట్ పాలకవర్గం




**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వ్యవసాయ మార్కెట్ గా పేరు పొందిన జమ్మికుంట మార్కెట్ పాలకవర్గం ఆదివారం స్టడీ టూర్ కు బయలుదేరి వెళ్లారు. ఆదివారం స్థానిక పత్తి మార్కెట్ యార్డు నుండి చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో 17 మంది డైరెక్టర్లు కార్యాలయ సిబ్బందితో కలిసి స్టడీ టూర్ కు బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ జిల్లాలోని ప్రధాన నగరాలలో ఉన్నటువంటి మార్కెట్ యార్డులను సందర్శించి అక్కడ క్రయవిక్రయాలు జరుగుతున్న తీరును పరిశీలించడంతోపాటు అక్కడి రైతుల ను కలసి వారి దిగుబడి విషయాల పట్ల అవగాహన కల్పించడం కోసం ఈ విజ్ఞాన విహార యాత్రకు బయలుదేరడం జరిగిందని తెలిపారు. నాలుగు రోజులపాటు ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ యాత్రలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు సిబ్బంది ఉన్నారు.

## ఉరేసుకొని విద్యార్థిని ఆత్మహత్య



**మల్యాల, సెప్టెంబర్ 14 (నినాదం):** మండలంలోని రామన్నపేట గ్రామానికి చెందిన ఒడిగ హారిక (17 )అనే విద్యార్థిని రేసుకొని ఆత్మహత్య చేసుకుంది .మల్యాల ఎస్ఐ నరేష్ తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేట కు చెందిన ఒడిగ గంగాధర్ లారీ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఇతనికి ఇద్దరు కూతుర్లు చిన్న కూతురు హారిక ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నది గత కొద్దిరోజులుగా కడుపునొప్పితో బాధపడుతున్నదని ఆదివారం మధ్యాహ్నం 2: 30 సమయంలో ఇంట్లో బెడ్రూంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిందని ఎస్ఐ వివరించారు. మృతురాలి తల్లి వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బైకును ఢీకొట్టిన లారీ, వ్యక్తి దుర్మరణం



**చేవెళ్ళ సెప్టెంబర్ 14( నినాదం):** బైకును ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి అక్కడికక్కడే దుర్మరణం చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం ఆదివారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి గ్రామానికి చెందిన వడ్డే మల్లేష్ వయసు 32 సంవత్సరాలు, తన హొండా షైన్ బైక్ బి ఆర్ ఎన్ టి ఎస్ 07HY 3664 పై సమయం అందాజా 2.50 నిమిషాలకు చేవెల్లకు వచ్చి కూరగాయలకు తీసు కుని చేవెళ్ల పట్టణ పరిధిలోని ఫరా ఇంజనీరింగ్ కాలేజీ సమీపంలో అందాజా 03.30 నిమిషాలకు సమయం లో వెనక వైపు నుంచి వస్తున్న లారీ,బి ఆర్ నెంబర్ ఎన్ఎల్ 01 ఏబి0793 నంబర్ గల లారీ ఢీకొనడంతో బైకుపై వెళ్తున్న వడ్డే మల్లేష్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి భార్య వడ్డే సరిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# నేషనల్ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డులు సాధించిన పారమిత విద్యార్థులు




**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు కు చెందిన 9వ తరగతి విద్యార్థులు కె.లక్షిత్, ఎ.వికాస్ తమ శాస్త్రీయ వినూత్న ఆవిష్కరణలకు గాను నేషనల్ స్పార్క్ ఇన్నోవేషన్ అవార్డు 2025 పొందారని ప్రధానోపాధ్యాయులు గోపీ కృష్ణ తెలిపారు.వీరు తమ గైడ్ టీచర్ లలిత్ మోహన్ సాహుతో కలిసి 2025 సెప్టెంబర్ 12న హైదరాబాద్ సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ సిసిఎమ్ బి లోని పి.ఎం.భార్గవ ఆడిటోరియంలో డాక్టర్ కె.వి.రావు సైంటిఫిక్ సొసైటీ నిర్వహించిన వార్షిక అవార్డు కార్యక్రమంలో కె. లక్షిత్, ఎ.వికాస్ లను 10 వేల రూపాయల నగదు బహుమతి,ప్రసంసా పత్రాలు, అవార్డులతో సత్కరించారు.సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఐఐసీఎస్సీ బెంగళూరులోని సివిల్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ మాధవి లతా, సిఎస్ఐఆర్ సెంటర్ ఫర్ సెల్యులర్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, హైదరాబాద్ డైరెక్టర్ వినయ్ కె.నండికూరి ప్రధాన అతిథులుగా విచ్చేసి విద్యార్థులను సర్టిఫికేట్, ట్రోఫీ, మెడల్, పది వేల రూపాయల నగదు బహుమతితో సత్కరించారు. విద్యార్థులు తమ ఆవిష్కరణ గణిత పరమైన జ్యామితీయ మార్గాల నమూనా ను డాక్టర్ కె.వి.రావు శాస్త్రీయ సంఘం హైదరాబాద్‌లో నిర్వహించిన స్పార్క్ ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇనుగంటి .ప్రసాద రావు, డైరెక్టర్లు ప్రసూన, అనుకర్ రావు, రష్మిత, వియయం ప్రసాద్, వినోద్ రావు, హనుమంత రావు, ప్రిన్సిపాల్ గోపీకృష్ణ, కోఆర్డినేటర్లు రవీంద్ర పాత్రో , గైడ్ నాగరాజు టీచర్ లలిత్ మోహన్ సాహు, ఉపాధ్యాయులు అభినందించారు.

### కాళేశ్వరి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ఘనంగా ఇంజనీర్స్ డే




**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** భారతరత్న మోక్ష గుండం విశ్వేశ్వరయ్య 164 వ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లాలోని ప్రముఖ ఇంజనీర్ కొల అన్నారెడ్డి నీ ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కాళేశ్వరి లయన్స్ క్లబ్ అధ్యక్షులు సిద్ది సరిత మోక్షగుండం విశ్వేశ్వరయ్య చేసిన సేవల గురించి వివరించారు, ఈ కార్యక్రమంలో గర్రెపల్లి రాణి, రాచమల్ల గాయత్రి, రాగి వందన, బుర్ల రాధ, బొడ్ల రజిని,కస్తూరి భారతి, స్వాతి, రజని లక్ష్మి, మేతుకు మంజుల, ముని పల్లి పనిత, కొండ రాధిక, కొండూరి రాధిక, చింతల లావణ్య, కంది జ్యోతి, క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# పెండింగ్ రియంబర్స్‌మెంట్..
# స్కాలర్ షిప్ నిధులను విడుదల చేయాలి

### రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ డిమాండ్



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ.80 కోట్ల బీఏస్ పథకం నిధులతో పాటు,ఈ ఏడాది రూ.130 కోట్లు కూడా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయలేదు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ అని అన్నారు. ఆదివారం రోజున స్థానిక పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ పాల్గొన్ని మాట్లాడుతూ,రాష్ట్రంలో బెస్ట్ అవైలబుల్ స్కూల్ పథకానికి నిధులను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్. స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ ఇవ్వకుండా విద్యకు దూరం చేయవద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర విద్య శాఖ మంత్రి నియామకం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు, నుండి ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని . దీనివల్ల నిరుపేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. బెస్ట్ అవైలబుల్ స్కూళ్ళ బాస్ పెండింగ్ నిధుల విడుదల చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 150 బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు ప్రవేట్ స్కూళ్లలో విద్య కోసం నిర్వహిస్తుండడం ప్రభుత్వానికి తెలిసిందే కాదా అని ప్రశ్నించారు. ప్రైవేట్ స్కూళ్లలో మొత్తం 25,000 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు, ఇందులో 18,000 మంది ఎస్సీ కేటగిరికి, 7,000 మంది ఎస్టీ విద్యార్థులు చదువుతున్నారని సమాచారం ఉంది. ఈ పథకం కింద చదువుకుంటున్న విద్యార్థులందరూ నిరుపేద ప్రజలకు సంబంధించిన విద్యార్థులు ఎంతోమంది పేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు భవిష్యత్తును ఇచ్చే ఈ పథకాన్ని నీరుగార్చకుండా కొనసాగించాలని కోరారు. కాలేజ్ విద్యార్థుల చదువుల కోసం పెండింగ్ లో ఉన్న వెంటనే పెండింగ్ బకాయిలతో పాటు, రాష్ట్రంలో విద్యాసంస్థలకు మొదటి టర్మ్ స్కాలర్షిప్ నిధులను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్,రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మొగురం మీరియా, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు కాశిపాక అజేయ్, మంచిర్యాల జిల్లా అధ్యాక్షురాలు జగజపుల లలిత, ముత్యం అశోక్ రెడ్డి,వరంగల్ జిల్లా అధ్యక్షుడు రాజారామ్ రెడ్డి,పార్టీ నాయకులు గందే కోమురయ్య ముదిరాజ్, బాల కవిత.తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి రోలర్ స్కేటింగ్ పోటీలను ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** క్రీడల వలన విద్యార్థులకు ఎన్నో లాభాలు కలుగుతాయని ముఖ్యంగా వారికి ఎదురవుతున్నటువంటి ఒత్తిడి నుండి ఉపశమనం పొందడమే కాకుండా మానసిక ఉల్లాసం పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వివిఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా రోలర్స్కేటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి రోలర్ స్కేటింగ్ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులకు వివిధ క్రీడల పట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిలో నైపుణ్యం పొందే విధంగా ప్రోత్సాహాన్ని అందించి ముందంజలో నిలిపే ప్రయత్నం చేయాలని చెప్పారు. నేటి కాలంలో క్రీడల్లో పాల్గొనడమే కాకుండా అందులో విజయం సాధించడం ఒక గొప్ప విషయంగా మారినదని కావున తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు ఇష్టమైనటువంటి క్రీడలలో నిపుణులచే శిక్షణ ఇప్పించి వివిధ స్థాయిలో నిర్వహింపబడేటువంటి పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించడంతో వారిలో దాగి ఉన్నటువంటి ప్రతిభ వెలికి తీయగలుగుతామని మరియు చదువు పట్ల శ్రద్ధ పెంపొందించే విధంగా సఫలీకృతులం అవుతామని అభిప్రాయపడ్డారు.రోలర్ స్కేటింగ్ చాలా క్రేజ్ ఉన్న క్రీడ అని ముఖ్యంగా అగ్రదేశాలైన అమెరికా, బ్రిటన్, జర్మనీలో ఈ క్రీడకు చాలి ప్రాముఖ్యత ఉన్నదని మనదేశంలో సైతం ఈ క్రీడను చాలా మంది ఎంపిక చేసుకున్నారని చెప్పారు. రూరల్ స్కేటింగ్ అద్భుతమైన క్రీడగా అభివర్ణిస్తూ వివిధ రకాల క్రీడలు రోలర్ స్కేటింగ్ లో ఉన్నాయని వాటన్నింటి పట్ల పట్టు సాధించిన వారికి తప్పనిసరిగా రోలర్ స్కేటింగ్ లో ఎటువంటి భయం లేకుండా విజయాలను చాలా సులభంగా సాధించ గలుగుతారని అభిప్రాయపడ్డారు.పోటీల ప్రారంభోత్సవానికి ముందు క్రీడాకారులను పరిచయం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా అధ్యక్షులు గట్టు అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఈ పోటీలు రెండు రోజులపాటు 5, 7, 9,11,14 సంవత్సరాల విభాగాలలో నిర్వహించడం జరుగుతుందని తెలుపుతూ, ఈ పోటీలలో ఎంపికైన క్రీడాకారులకు త్వరలో హైదరాబాద్లో నిర్వహించ బోయే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని చెప్పారు. క్రీడారంగా అభివృద్ధికి నరేందర్ రెడ్డి చేస్తున్న కృషిని ప్రశంసించారు. క్రీడారంగా అభివృద్ధికై అన్ని విధాలుగా సౌకర్యాలు అందిస్తున్న వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఏ.విజయభాస్కర్ , జిల్లా శాఖ అధ్యక్షులు గట్టు అనిల్ కుమార్ గౌడ్ , ఉపాధ్యక్షులు వీరన్న , ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బావాజాలాన్ని గ్రామ, గ్రామాన
# గడప.. గడపకు తీసుకువెళ్తాం

**బీసీలందరు కులగనున చేయాల్సిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి కులగణన చేసింది**

**రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు**




**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** కరీంనగర్ పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా బీసీ రాజ్యాధికార సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవిలు హాజరై, బీసీ లను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలో బీసీ రాజ్యాధికార సభ కోసం సమావేశం ఏర్పాటు చేశామని.. దీని ముఖ్యదేశం గత 75 సంవత్సరాలుగా బీసీలు ఎంతో నష్టపోతున్నారని ఇకనైనా మేల్కొని బీసీలు నష్టపోకుండా వారి హక్కులను సాధించే దిశగా పోరాటం చేయాలని.. వారు ఆత్మను నేత భావాన్ని వదిలి చైతన్యంతో పోరాడావలసిన ఆవశ్యకత ఉందన్నారు. ఇప్పటికే బీసీల లో చైతన్యం నింపడం కోసం. వివిధ పుస్తకాలు ఆర్టికల్స్ ను రాసినట్టు గుర్తు చేశారు. అదేవిధంగా గ్రామ గ్రామాన గడపగడపన బీసీ బావాజాలాన్ని తీసుకువెళ్లినట్టు తెలిపారు. గతంలో హైదరాబాదులో తాజ్ కృష్ణ హోటల్లో బీసీలందరూ కలిసి ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసుకొని.. ప్రభుత్వానికి కులగనున చేయాల్సిందిగా డిమాండ్ చేయడంతో ప్రభుత్వం దిగివచ్చి కులగలను చేసిందని.. అదేవిధంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు పోరాటం చేయాలన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్రం 9వ షెడ్యూల్లో పొం దుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు తో పాటు, బిసి ఇంటలెక్చువల్ ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఉరుమల్ల విశ్వం, ఎమ్మెల్సీ కంటెస్టెడ్ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ, బీసీ నాయకులు సబ్బని వెంకట్, కరీంనగర్ జిల్లా బిసిఐఎఫ్ నాయకులు ఇప్పనపెల్లి సాంబాన్, మాజీ జెడ్పీటీసీ చొప్ప దండి తో పాటు, బిసి మేధావులు అధిక మొత్తం లో పాల్గొన్నారు.

### సమీకృత మార్కెట్ సదుపాయాలను
## పరిశీలించిన సుడా చైర్మన్



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** పద్మనగర్ లో ఇటీవల ప్రారంభించిన సమీకృత వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి కోరారు. అన్ని వసతులతో విశాలంగా ఉన్నటువంటి మార్కెట్ ను ప్రజలు సందర్శించి అన్ని రకాల వెజ్ నాన్ వెజ్ కొనుగోలు కు ఉపయోగించుకోవాలని రోడ్ల పై కొనుగోలు చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యతో పాటు వాహనాల పార్కింగ్ తదితర ఇబ్బందులు తలెత్తుతాయని సమీకృత మార్కెట్ లో అమ్మేవాళ్లకు, కొనుగోలు చేసే వారికి పార్కింగ్ తో పాటు విశాలమైన ఫ్లాట్ ఫామ్స్, మరుగు దొడ్లు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కూరగాయల వ్యాపారులు,నాన్ వెజ్ వ్యాపారులు రోడ్డు మీద కాకుండా సమీకృత మార్కెట్లో అమ్మాలని నరేందర్ రెడ్డి సూచించారు.

# సెప్టెంబర్ 17న ప్రతి బూత్‌లో జాతీయ జెండా ఎగరాలి

**బీజేపీ ఇల్లంతకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి**



**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించు కుని సెప్టెంబర్ 17న మండలంలోని ప్రతి బూత్ లో జాతీయ జెండా ఎగరాలని ఇల్లంతకుంట మండల బిజెపి అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పా టు చేసిన సమావేశానికి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు మొదలుకొని అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అలాగే లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వరకు 15 రోజుల పాటు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన దినోత్స వాన్ని ఘనంగా నిర్వహించాలని ప్రతి బూత్ లో జాతీయ జెండా ఎగరాలని తెలిపారు. సేవ పక్షం 2025 లో భాగంగా సెప్టెంబర్ 17 భారత ప్రధాని నరేంద్ర మోడీ 75 సంవత్సరాల పుట్టిన రోజు సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహిం చడం జరుగుతుందని తెలిపారు. అలాగే విశ్వకర్మ జయంతి సెప్టెంబర్ 25న పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రధాని ఆదేశాల మేరకు అమ్మ పేరుతో ఒక మొక్క నాటే కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త చేపట్టాలని సూచించారు. స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రధాన క్రీడా మైదానాలలో లేదా దేవాలయాలలో స్వయంగా కార్యకర్తలు అందరి కలిసి శుభ్రపరిచే కార్యక్రమాలు చేయాలని కోరారు. గాంధీ జయంతి సందర్భంగా ఖాది వస్తువులపై ప్రచారం నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా పక్షం మండల కన్వీనర్ గుత్తికొండ రాంబాబు కొత్త శ్రీనివాస్ నల్ల లింగారెడ్డి అభ్యర్థి రెడ్డి తడి గొప్పుల రమేష్ రావుల విజయ్ బాబు మురారి గోపాల్ మండల కో కన్వీనర్ తాళ్ల పాపిరెడ్డి మట్టా పవన్ రెడ్డి ఇంగిలే రమేష్ జంగం సమ్మయ్య గురుకుట్ల సంజీవ్ వడ్లకొండ జలపతి పాల్గొన్నారు.

## సమస్యల శాశ్వత పరిష్కారానికి కృషి

### పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చే ప్రతి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు నిత్యం కృషి చేస్తున్నానని, దసలవారీగా ప్రతి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతానని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. ఆదివారం జగద్గిరిగుట్ట సగర సంఘం సభ్యులు స్థానికంగా నెలకొన్న పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగద్గిరిగుట్ట సగర సంఘం అభివృద్ధికి నిరంతరం శక్తివంచనతో కృషి చేస్తున్నానని, అందరి సమిష్టి కృషితో సగర సంఘం అభివృద్ధికి పాటుపడాలని తెలియచేసారు. మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఏ చిన్న సమస్య అయిన తన దృష్టికి తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివేకానంద నగర్ డివిజన్ నాయకులు జి సంజీవరెడ్డి, నాయినేని చంద్రకాంతరావు, జగద్గిరిగుట్ట సగర సంగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## సొసైటీ ఛైర్మన్ బుర్ర నరసింహారెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే



**కోదాడ, సెప్టెంబర్ 14(నినాదం):** సహకార సంఘాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరం తరం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు అన్నారు. ఆదివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అనంతగిరి మండలం గొండ్రియాల సొసైటీ చైర్మన్ గా ఎన్నికై బాధ్యతలు చేపట్టిన బుర్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యే సన్మానించారు. రైతులకు సహ కార సంఘాల ద్వారా రుణాలను అందజేస్తూ ఆర్థిక చే యూతను అందించాలని కోరారు. గత ప్రభుత్వాల హయాంలో సహకార సంఘాలు నిర్వీర్యమై ఉన్నాయ న్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు పురుగుమందులు అందజేచేయడమే కాక రైతులు తమ పంటను నిల్వ చేసుకునేందుకు సహకార సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బడెజ్ట్ కేటాయిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాసరెడ్డి,సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు,బాబు నాయక్,మాగి యాకోబు,షేక్ నాగుల్ మీరా,సీఈఓ మట్టపల్లి రమేష్,పర్సనల్ ఇంచార్జ్ కమిటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# లోక్-అదాలత్‌లో 1466 కేసుల రాజీ

## జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** జాతీయ మెగా లోక్-అదాలత్ లో భాగంగా, భూపాలపల్లి జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 1466 కేసులను పరిష్కరించినట్లు జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తెలిపారు. ఐ.పి.సి, బి ఎన్ ఎస్ కేసులు 355, సైబర్ క్రైమ్ 15, డి.డి, ఎం వీ యాక్ట్1096, కేసులు ఉన్నాయ న్నారు. ఈ కేసుల్లో ఇరు వర్గాలను రాజీ కుదిర్చి సమస్యలను సత్వర పరిష్కారం చేయడం జరిగిందన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం చేయడం లోక్-అదాలత్ ప్రధాన ఫలితమని తెలిపారు. 15 సైబర్ క్రైమ్ కేసులలో రూ.



88వేల మొత్తాన్ని తిరిగి సైబర్ బాధితుల ఖాతాల్లో జమ చేయడానికి సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపించామన్నారు. లోక్-అదాలత్ అనేది క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అద్భుతమైన వేదికనీ చిన్న గొడవలు, వివాదాలు కోర్టుల్లో సంవత్సరాల తరబడి నిలవకుండా, ఇరు వర్గాలు రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. రాజీ మార్గమే రాజమార్గం అనే భావన ప్రతి ఒక్కరికి ఉండాలని అన్నారు. లోక్-అదాలత్ లో కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, సైబర్ క్రైమ్ యూనిట్‌ను సిబ్బందిని ఎస్పీ అభినందించారు. లోక్-అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని ఎస్పీ కోరారు.

# నాగేశ్వర్‌ను అభినందించిన ఆర్టీసీ ఎండీ సజ్జనార్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం)** హైదరాబాద్‌లోని బాల్ లింగంపల్లి ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్ర, గ్రామీణ స్థాయి బస్సు ఆఫీసర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రీజనల్ వారీగా వారి సలహాలు, సూచనలు, సమస్యలను ఆర్టీసీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి. సజ్జనార్ తెలుసుకున్నారు. వనపర్తి డిపో నుండి చీకిరాల నాగేశ్వర్, విశ్వనా థ్, టి. శ్రీని వాసులు, జిపి. గౌడ్ ల సలహాలు, సూచనలు విన్న సంస్థ ఎండి సజ్జనార్ కోడేరు మండలం రాజాపూర్ గ్రామానికి చెందిన చికిరాల నాగేశ్వర్, కోడేరుకు చెందిన ఎండి. ఖాజ లను అభినందించారు.

# స్పందించి... యూరియా బస్తాలు తెప్పించి



**కోదాడ, సెప్టెంబర్ 14 (నినాదం):** రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత ఏర్పడిన సంగతి తెలిసింది. దీంతో రైతులు యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖానాపురం పిఎసిఎస్ పరిధిలో ఉన్న రైతుల ఇబ్బందులను కాంగ్రెస్ పార్టీ ఖానాపురం గ్రామ శాఖ అధ్యక్షులు కనగాల వీరయ్య, వెంకట్రాపురం కాంగ్రెస్ నాయకులు వేదాంతరావు కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి, రైతులకు 500 యురియా బస్తాలను తెప్పించారు. సకాలంలో స్పందించిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డికి, శ్రీనివాస్ రెడ్డికి రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...యూరియా సరఫరా విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య ధోరణికి రాష్ట్ర ప్రభుత్వాన్ని నిందించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు . సాగు ప్రారంభం నుంచి రాష్ట్రానికి అవసరమైన యూరియా కోటాను సరఫరా చేయకుండా కేంద్రం తీవ్ర నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని విమర్శించారు. యూరియా సరఫరాపై రాష్ట్ర మంత్రులు , ఎంపీలు పలుమార్లు కేంద్రానికి నివేదించినప్పటికీ పట్టింపు లేకుండా వ్యవహరించడం రైతులపై వారికున్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు.

## రెడ్డి కాలనీలో సమస్యలను

# పరిష్కరించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ సెప్టెంబర్ 14( నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీ 20వ వార్డు కి వెళ్లే ప్రధాన రహదారి నుండి కాలనీకి వెళ్లే రోడ్ల వద్ద వర్షాల కారణంగా గుంతలు పడి వాహనదారులు మరియు పాదచారులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగానే వెంటనే వారు స్పందించి మట్టి పోయించి మరమ్మతులు చేయించారు. అదేవిధంగా ఆ లింకు రోడ్లన్నింటిని కూడా సిసి రోడ్లు వేయాలని కోరగా మెయిన్ రోడ్డు మీద ఉన్న వరద కాలువ



నిర్మాణం పూర్తికాగానే లింకు రోడ్లన్నింటికీ సిసి వేయించి మెయిన్ రోడ్డుకు సమాంతరంగా ఉండేలా చేస్తానని వారు హామీ ఇవ్వడం జరిగింది మేము ఏది అడిగినా కాదనకుండా వెంటనే పనులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నటువంటి ఎమ్మెల్యే కి అభినందనలు తెలియజేస్తున్నాము అదేవిధంగా ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నటువంటి రెడ్డి కాలనీ రామాలయం వద్ద పాత ట్రాన్స్ఫార్మర్ మార్పిడి విషయం ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళగానే రెండు వారాల్లోనే అక్కడి నుండి ఆ ట్రాన్స్ఫార్మర్ తీసి వేయించడం జరిగింది ప్రజలకు అవసరం అనుకున్న ఏ పనినైనా అడగానే వెంటనే ఆ సమస్య తీరేలా మా 20 ప్రజలకు సహకరిస్తున్నటువంటి శాతం సభ్యులు భక్తుల లక్ష్మారెడ్డి గారికి మా వార్డు ప్రజల తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అని స్థానిక మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి వెంకటరెడ్డి మందడి రవీందర్ రెడ్డి ఓరుగంటి శివ సముద్రాల మదన్ రాజా ఐ మొబైల్ శ్రీనివాస్ నంద్యాల కరుణాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## మృతుల కుటుంబాలను

# పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం)** వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం మృతుల కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వనపర్తి పట్టణంలోని 7వ వార్డుకు చెందిన కురుమూర్తి హార్ట్ స్ట్రోక్ తో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం వారి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం తాడిపర్తిలో తన మేనమామ వెంకట్రామ్ రెడ్డి అల్లుడు నాగేశ్వర్ రెడ్డి మృతి చెందాడు. ఈ క్రమంలో ఆదివారం ఎమ్మెల్యే మృతుడి నివాసంలో కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొంతకాలంగా అనారోగ్యంతో చికిత్స పొందుతూ మృతి చెందాడని కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించారు. కుటుంబంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని భార్య కవిత తో పాటు కుమారులు పవన్ కుమార్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డిలకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మాజీ కౌన్సిలర్ నక్క రాములు, గోపాల్ పేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యశీలారెడ్డి, రేవల్లి మండల నాయకులు వాడాల పర్వతాలు, లోకారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సురేస్ గౌడ్, నాయకులు లక్కాకుల సతీష్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ కౌన్సిలర్ బ్రహ్మంచారి పాల్గొన్నారు.

## నిషేధిత వస్తువులు విక్రయిస్తే కఠిన చర్యలు

### -కాటారం డిఎస్పి సూర్యనారాయణ



**మహాదేవపూర్ సెప్టెంబర్ 14, (నినాదం):** నిషేధిత వస్తువులు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తప్పవని కాటారం డిఎస్పి సూర్య నారాయణ అన్నారు. ఆదివారం జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పలిమెల మండల కేంద్రంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో తనిఖీలు నిర్వహించారు. నిషేధిత వస్తువులైన గుడుంబా గుట్కా గంజాయి లాంటి పదార్థాలు విక్రయించిన వినియోగించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నెంబర్ ప్లేట్లు లేని వాహనాలకు జరిమానా, 15 లీటర్ల గుడుంబాను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా కొత్తవారు కనిపిస్తే సమాచారం అందించాలని, యువత బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం మండలంలోని గుత్తి కోయగూడెంను సందర్శించి వారి వివరాలను తెలుసుకొని గుర్తుతెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే తమకు సమాచారం అందించాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి గొడవలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. మహాదేవపూర్ సీఐ వెంకటేశ్వర్లు, పలిమెల, మహాదేవపూర్, కాళేశ్వరం ఎస్ఐలు రమేష్, పవన్ కుమార్, తమాషా రెడ్డి తో పాటు టిజీఎస్పి, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

## కోదాడ అవోపా సేవలు అభినందనీయం

### -అవోపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మలిపెద్ది శంకర్



**కోదాడ, సెప్టెంబర్ 14(నినాదం):** కోదాడ ఆవోప చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయ మని తెలంగాణ రాష్ట్ర అవోపా అధ్యక్షుడు మలిపెద్ది శంకర్, సూర్యాపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు లు పేర్కొన్నారు. అవోపా కోదాడ 21వ వార్షికోత్సవ వేడుకల సందర్భంగా ఆదివారం స్థానిక గుడి గుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు. అన్ని దానాల కెల్లా విద్యా దానం గొప్పద న్నారు. కోదాడ అవోపా వారు పేద ఆర్యవైశ్య విద్యార్థులకు రెండు లక్షల రూపాయల స్కాలర్షిప్లను, వైశ్య వృద్ధ మహిళలకు పెన్షన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు

# పంపిణీ చేసిన ఎమ్మెల్యే పద్మావతి



**కోదాడ, సెప్టెంబర్ 14 (నినాదం):** వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఆదివారం కోదాడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజ కవర్గ వ్యాప్తంగా మంజూరైన 267 (87 లక్షల 78,500) చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అం దించారు. కాంగ్రెస్ పార్టీ క్రియాశీలక సభ్యత్వం తీసుకొని మరణించిన అభ్యర్థులకు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... ఒక రూపాయి అవినీతి లేకుండా నేరుగా లబ్ధి దారులకు చెక్కులను పంపిణీ చేయడం జరు గుతుంద న్నారు... అవినీతి రహిత ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభు త్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని ప్ర వేశపెట్టి అమలు పరుస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చి న హామీలను నెరవేరుస్తుందన్నారు. .ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి, మోతే మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, చిలు కూరు మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మునగాల మండల అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, నియోజకవర్గ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

## సిరి మువ్వ నాట్యాలయ సిరి వెన్నెలకు జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి




**మిర్యాలగూడ సెప్టెంబర్ 14 (నినాదం):** మిర్యాలగూడ పట్టణంలోని సిరిమువ్వ నాట్యాలయంలో చిన్నారులు కలకొండ రాము నాట్య గురువు దగ్గర కూచిపూడి లో నృత్యం నేర్చుకొని ఎంతోమంది విద్యార్థులు అవార్డులను సంపాదించారు. శనివారం సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ ఎన్టీఆర్ ఆర్డిటోరియంలో శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ట్రస్ట్ మరియు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ వారు హైదరాబాదులో సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి కూచిపూడి నృత్యం పోటీలలో మిర్యాలగూడకు చెందిన శ్రీపాద శ్రీ వెన్నెలకు జూనియర్ కేటగిరీలో జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. నాట్య గురువు కలకొండ రాము మాట్లాడుతూ శ్రీపాద సిరివెన్నెల 2023 నుండి 2025 వరకు హైదరాబాద్ తిరుపతి గుంటూరు నల్గొండ మరియు వివిధ ప్రాంతాలలో ఎన్నో బహుమతులను సాధించడం జరిగిందని వారి తల్లిదండ్రుల ప్రోత్సాహం వల్లనే ఐదు సంవత్సరాలుగా నేర్చుకోవడం చదువులో కూడా బాగా రాణిస్తుందని ఇంకా మంచి పర్ఫామెన్స్ ఇస్తూ ఇంకా ఎన్నో అవార్డులు సాధించాలని వారు కోరారు.

## మాజీ మంత్రికి దేవాలయ కమిటీ ఆహ్వానం



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం)** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని శ్రీశ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆదివారం తన నివాసంలో కలసి ఈ నెల 17న జరిగే విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం నిర్వహించే ఈ యజ్ఞంలో పాల్గొంటానని చెప్పారు. ఆహ్వానం పలికిన వారిలో గోవర్ధన చారి, గన్నోజు మోహన్, చెన్నయ్య చారి, కపిలవాయి ప్రసాద్, నవీన్, అజయ్, బీఆర్ఎస్ నాయకులు నందిమల్ల అశోక్, చిట్యాల రాము, నాగన్న యాదవ్ ఉన్నారు.

## ఉచిత గుండె వైద్య శిబిరం



**నూతనకల్ సెప్టెంబర్ 14(నినాదం):** మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం సమత ఫారా మెడికల్ కాలేజీ ఆవరణంలో 80 మందికి ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. డాక్టర్ అనిల్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగింది. శిబిరంలో గుండెనొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఛాతి బరువు ఉండటం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, చెమటలు పట్టడం,బ్లడ్ షుగర్, మొదలగు సమస్యలకు వైద్య చికిత్సలను ప్రజలకు అందిస్తూ తగిన ఆరోగ్య నియమాలు కూడా తెలపడం జరిగిందన్నారు. ఈ శిబిరానికి ఆర్థిక సహకారం అందించిన వెంకటేశ్వర్లుకు క్లబ్ తరపున అభినందనలు తెలిపారు. జోన్ చైర్ పర్సన్ లక్ష్మారెడ్డి, కృష్ణయ్య,రామకృష్ణారెడ్డి, రవీందర్,నాగుల్ మీరా, వెంకట్ రెడ్డి, వీరన్న,మధురమ మాత క్లీనిక్ డయాగ్నస్టిక్స్ పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి యువతి మృతి

**మునుగోడు సెప్టెంబర్ 14 (నినాదం):** మునుగోడు మండలం చల్మెడ గ్రామనికి చెందిన, కొంక భవాని, తండ్రి రాజయ్య, వయసు: 25 సంవత్సరాలు, కులం : ముదిరాజ్ పదవ తరగతి వరకు చదువుకొని, చదువు మానేసి ప్రస్తుతం ఆమె తల్లిదండ్రులతో పాటు వ్యవసాయ పనికి వెళ్తుంది. అయితే తేది 08.09.2025 సోమవారం, రోజున సదరు భవాని ని ఆమె తల్లి వ్యవసాయ భావికి రమ్మని చెప్పారు. భవాని మాత్రం రానని చెప్పింది. ఆమె తల్లి మందలిం చడముతో మనస్థాపనికి గురైన భవాని, గడ్డి మందు త్రాగి, మూడు రోజులు పాటు జ్వరంతో బాధపడుచుండగా, తేది 11.09.2025 గురువారం రోజు, చికిత్స గురించి నల్గొండలోని సుదీక్ష హాస్పిటల్‌కు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ, తేది 14.09.2025 ఆదివారం రోజు తెల్లవారుజామున 04:30 గంటల సమయంలో మరణించినది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బాల్య వివాహాలు

# ఆడపిల్లల జీవితాలకు పెద్ద ముప్పు




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం)** బాల్య వివాహాలు ఆడపిల్లల జీవితాలకు పెద్ద ముప్పుగా మారాయని రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ అన్నారు. ఆర్ డి ఎస్ ఆధ్వర్యంలో యాక్సిస్ టు జస్టిస్ ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని సెయింట్ థామస్ చర్చి, యంబి చర్చి, టౌన్ చర్చిల్లో జరిగిన కార్యక్రమాల్లో వారు పాల్గొని బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ వరల్డ్ తరపున బాల్య వివాహాలను అంతం చేసేందుకు మూడు రోజులపాటు గ్లోబల్ ఇంటర్ ఫెయిత్ వీకెండ్ నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. బాల్యవివాహాలు పిల్లలకు ప్రపంచవ్యాప్తంగా అతి పెద్ద వైఫల్యాలను కలిగించే సమస్యగా మారిందని ఆమె గుర్తు చేశారు. బాల్య వివాహాలతో బాలి కలు సర్వం కోల్పోతూ శారీరకంగా ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. బాల్య వివాహాలతో అమ్మాయిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయి కుటుంబ భారం మోయలేక సతమతమవుతున్నా రని పేర్కొన్నారు. చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడంతో ఆడపిల్లలు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని, కొన్ని సందర్భాల్లో వారి ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి నెలపొందని చెప్పారు. బాల్య వివాహం అనేది వారి భవిష్యత్తుని నాశనం చేసే పరిస్థితి నెలపొందని, బాల విహాలను అరికట్టేందుకు అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని ఆమె కోరారు. జిల్లా ఏ టు జె ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ ఎడ్విన్ థా మస్, సోషల్ మొబిలైజర్స్ కన్నన్ కుమార్, రాజశేఖర్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

## వనమహోత్సవంలో భాగంగా

# మొక్కలు నాటిన ముస్లిం పెద్దలు

**మిర్యాలగూడ సెప్టెంబర్ 14(నినాదం):** మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీ శివారులోని మస్జీద్ అరాఫత్ పర్యవేక్షణలో ఉన్న ఈద్ గాహ్ లో రాష్ట్ర ప్రభుత్వ వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం ముస్లింలు మొక్కలు నాటారు. మస్జీద్ కమిటీ బాధ్యులు సుమారు 250 మొక్కలు కొనుగోలు చేసి నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా గతంలో సుమారు 2000 మొక్కలు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నాటడం జరిగిందన్నారు. నాటిన మొక్కలు సంరక్షణ బాధ్యత చేపట్టామని, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించామని వారు తెలిపారు. కార్యక్రమంలో మస్జీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి. హఫీజుద్దీన్, ఎండి. మహబూబ్ అలీ బాబా, ఖుర్బాన్ అలీ, సోని సమద్, ఎండి. మొయినుద్దీన్, జమాత్ పాషా భాయ్, ఖాజా నాజీముద్దీన్, ఎండి. అస్లాం, ఎండి. నాహిద్, ఎండి. ముజీబ్, పర్వేజ్, జహంగీర్ అలీ, ఖాజా హామీదుద్దీన్, లల్లు, వెంకన్న పాల్గొన్నారు.




## జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే మేఘారెడ్డి




**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం)** వనపర్తి జిల్లా రేవల్లి మండలం గౌరీదేవిపల్లి గ్రామానికి చెందిన శివారెడ్డి, లక్ష్మి కీర్తిల కూతురు పుట్టినరోజు వేడుకలు ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎఆర్ బంకెట్ హాల్లో జరిగాయి. ఈ పుట్టినరోజు వేడుకలకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై చిన్నారి హన్వికను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చిన్నారి హన్విక తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో పాటు ఆయన ఫోటోలు దిగి కాసేపు సందడి చేశారు. పిల్లల జీవితాల్లో ఇలాంటి వేడుకలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని హన్విక పుట్టినరోజు నిర్వహించిన వారి తల్లిదండ్రులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం) :** వనపర్తి పట్టణంలోని ఆర్ జి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన మునీర్ కూతురు వివాహానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో ఫోటోలు దిగారు. అనంతరం పెద్దమందడి మండలం జగత్పల్లి గ్రామానికి చెందిన శేషు, శారదల కుమార్తె చిన్నారి కీర్తన పుష్పాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారి కీర్తనను దీవించారు. అనంతరం జగత్పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు గట్టు యాదవ్ ఇంట్లో కూర్చుని పలు అంశాలపై నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ, పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అఖీకా వేడుకల్లో చిన్నారిని ఆశీర్వదించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం) :** వనపర్తి పట్టణ బీఆర్ ఎస్ మైనార్టీ అధ్యక్షులు జోహెబ్ హుస్సేన్ కూతురు అఖీకా వేడుక లు దాచా లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిం చారు. ఈ వేడుకలకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సింగిరెడ్డి వాసంతీ దంపతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారికి అక్షింతలు వేసి వారు ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట బీఆర్ఎస్ నాయకులు పలుస రమేష్ గౌడ్, గులాం హుస్సేన్, లక్ష్మీనారా యణ, డానియల్, ఉగ్గం తిరుమల్, తోట శీను, వజ్రాల రమేష్, స్టార్ రహీం, సమద్, మంద రాము, శ్రీనివాస్ గౌడ్, బండారు కృష్ణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ప్రజల మనిషి..పేదల నాయకుడు దామోదర్ రెడ్డి



**నూతనకల్, సెప్టెంబర్ 14(నినాదం):** మండల కేంద్రంలో ఆదివారం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా బీసీ గర్ల్స్ హాస్టల్ విద్యార్థులకు బ్రెడ్,పండ్లు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి దామోదర్ రెడ్డి ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైదులు యాదవ్, గంగయ్య, మరికంటి అశోక్,సాయి,గణేష్ యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక



**మంథని సెప్టెంబర్ 14( నినాదం):** మంథని రెడ్డి సేవ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా మందల సత్యనారాయణ రెడ్డి, అధ్యక్షుడిగా ముస్కుల సురేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కర్క కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా యేలుక సత్యనారాయణ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ముసిపట్ల రమణారెడ్డి, కోశాధికారిగా మూల శేఖర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా లంబు ప్రభాకర్ రెడ్డి, గంట్ల పురేందర్ రెడ్డి, బిల్లా రమణ రెడ్డి, మాసిరెడ్డి రాజిరెడ్డి, మారం సత్యనారాయణరెడ్డి, లెక్కల కిషన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు అధికారిగా చందుపట్ల సుధాకర్ రెడ్డి వ్యవహరించగా, సహాయకులుగా బెల్లంకొండ గిరిధర్ రెడ్డి, గీట్ల భరత్ రెడ్డి వ్యవహరించారు. రెడ్డి సేవా సంక్షేమం సంఘం సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన కార్యవర్గం తెలిపారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి రెడ్డి సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

## అందుబాటులో యూరియా... ఆందోళన వద్దు

### ఏడిఏ అంజనీ మిశ్రా



**మంథని సెప్టెంబర్ 14 (నినాదం):** అందుబాటులో యూరియా నిల్వలు ఉన్నాయని రైతులు ఆందోళన చెంద వద్దని మంథని ఏడిఏ అంజని మిశ్రా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని మండలంలోని గ్రామాల్లో అందుబాటులో ఉన్న డిసిఎంఎస్, ఏఆర్ఎస్కే ద్వారా వంద మెట్రిక్ టన్నులు అనగా 2,250 బస్తాల యూరియా పంపిణీకి సిద్ధంగా ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందకూడదని ఆమె సూచించారు. రైతులు క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించి యూరియా పొందాలని ఆమె కోరారు.

## క్రీడా స్థలాన్ని పరిశీలించిన మంత్రి



**ధర్మారం సెప్టెంబర్ 14 ( నినాదం) :** రాష్ట్ర ఎస్సీ ఎస్టీ వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ ఈరోజు మండల అభివృద్ధి అధికారి కార్యాలయం ముందు గల ఖాళీ స్థలాన్ని స్టేడియం గా మార్చాలని పరిశీలించారు .ముందుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కార్తు సూర్యనారాయణ ఇంటికి వెళ్లి తేనీరును తాగి యోగక్షేమాలను తెలుసుకున్న తర్వాత ధర్మపురికి బయలుదేరారు. మంత్రి వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రూపుల నాయక్ కాదే సూర్యనారాయణ, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలి



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 14 (నినాదం) :** భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని 22వ వార్డు అధ్యక్షుడు గోనె అశోక్ అన్నారు. ఆదివారం 1 వ వార్షికోత్సవం సందర్భంగా కమిటీ సభ్యులతో కలిసి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, ఆంజనేయులు, జనార్దన్, సైదులు, సందీప్, భాను, ఉదయ్, మహేష్ ,విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అనుభవం లేని వ్యక్తికి నాగవరం సీఈవోగా బాధ్యతలు!

### ఇక్కడ పనిచేస్తున్న సీఈఓ కు వేతనం ఇవ్వకుండా బదిలీ

### బదిలీని నిలిపివేస్తూ స్టేటస్ కో ఉత్తర్వులు తెచ్చుకున్న రవీందర్



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం)** వనపర్తి జిల్లా కేంద్రంలోని నాగవరం పిఏసిఎస్ లో సీఈవో కె.రవీందర్, సొసైటీ అధ్యక్షుడు బి. మధుసూదన్ రెడ్డి మధ్య ఆధిపత్య పోరు ఐదేళ్లుగా కొనసాగుతున్నది. నాగవరం పిఏసిఎస్ లో కే.రవీందర్ సీఈవోగా పనిచేస్తున్నారు.ఆయన 1988లో ఉద్యోగంలో చేరారు. అప్పటినుండి సొసైటీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారు. నాగవరం సింగిల్ విండో ఎన్నికల్లో అధ్యక్షుడిగా గెలుపొందిన బి.మధుసూదన్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సీఈవో రవీందర్, అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి మధ్య వివాదం ముదురుతూ వచ్చింది.సొసైటీలో సీఈవో గా పనిచేస్తున్న కే.రవీందర్ నిధుల దుర్వినియోగం చేశాడనే అభియోగంతో ఆయనను సీఈవోగా సస్పెండ్ చేశారు.అతని స్థానంలో ఇదే సొసైటీలో స్టాఫ్ అసిస్టెంట్ (కంప్యూటర్ ఆపరేటర్) గా పనిచేస్తున్న, అనుభవం లేని కె.కృష్ణయ్యను సీఈవోగా బాధ్యతలతో పాటు చెక్ పవర్ అందించారు.వెంటనే రవీందర్ కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకున్నారు. సీఈఓ రవీందర్ కు రావలసిన పెండింగ్ వేతనాలు చెల్లిస్తూ సీఈవోగా అతన్ని విధుల్లోకి తీసుకొని చెక్ పవర్ ఇవ్వాలని కోర్టు ఆదేశించింది.కోర్టు ఆదేశాలతో సీఈవోగా రవీందర్ ను విధుల్లోకి తీసుకున్నారు. కానీ ఆయనకు చెక్ పవర్, వేతనాలు నేటికీ ఇవ్వలేదు. పని విభజన చేయలేదు.కానీ సీఈఓ రవీందర్ ను విధుల్లోకి తీసుకున్న కృష్ణయ్యనే సీఈఓ గా పని చేయించుకుంటూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.ఇటీవల సీఈఓ లను ప్రభుత్వం బదిలీ చేసింది.రవీందర్ ను నాగవరం పిఏసిఎస్ నుండి చిన్నచింతకుంట మండలం ముచ్చింతల పిఏసిఎస్ కు బదిలీ చేశారు.ఆయన బదిలీ కాకుండా మళ్లీ కోర్టుకు వెళ్లారు.దీంతో కోర్టు స్టేటస్కో ఉత్తర్వులు ఇచ్చింది .సీఈఓ లను బదిలీ చేసిన నేపథ్యంలో ఘనపురం పిఏసిఎస్ లో స్టాఫ్ అసిస్టెంట్ (కంప్యూటర్ ఆపరేటర్) గా పనిచేస్తున్న విజయ్ కుమార్ ను నాగవరం పిఏసిఎస్ సీఈవోగా బదిలీ చేశారు.ఆయన ఈనెల 6న బాధ్యతలు చేపట్టారు.ఎటువంటి అనుభవం లేని అతనికి సీఈఓ గా చెక్ పవర్ ఇస్తూ బాధ్యతలు అప్పగించారు.నాగవరం పిఏసిఎస్ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఇక్కడ సీఈఓ గా పెట్టుకున్న కే.కృష్ణయ్య ను ఘణపురం పిఏసిఎస్ కు బదిలీ చేశారు.37 సంవత్సరాల అనుభవం ఉన్న సీఈవో రవీందర్ పై కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ఈ వ్యవహారాన్ని అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి నడుపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.సొసైటీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి సీఈవో రవీందర్ మధ్య నడుస్తున్న వివాదంతో రైతులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొందని విమర్శలున్నాయి.ఈ విషయంపై సీఈఓ రవీందర్ ను వివరణ కోరగా ప్రభుత్వ ఆదేశాలను గౌరవిస్తానని కానీ నాకు రావలసిన రూ.32 లక్షలు చెల్లిస్తే బదిలీ అయి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు.నాకు రావలసిన వేతనాలు ఇవ్వకుండా ఇక్కడి నుండి బదిలీ కావాలని ఒత్తిడి చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన పూర్వ విద్యార్థులు



**మంథని, సెప్టెంబర్ 14( నినాదం):** రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు గీట్ల భరత్ రెడ్డిని అయన శిష్యులు సాధన ఉన్నత పాఠశాల 1995- 96 పూర్వ విద్యార్థులు అభినందించారు. ఆదివారం మంథని పట్టణంలోని ఆయన ఇంటికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం ఆయన ఆశీస్సులను అందుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ గీట్ల భరత్ రెడ్డి సార్ కు కెరియర్ పరంగా తామే మొదటి బ్యాచ్ అని, వారు అందించిన విద్య జ్ఞానం వల్లనే తాము జీవితంలో నిలదొక్కుకొని సమాజంలో ఉన్నత స్థాయిలో నిలబడుతున్నామన్నారు. ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులుగా తీర్చిదించిన ఘనత భరత్ రెడ్డి సార్ కే దక్కుతుందన్నారు. ఏ గ్రామంలో పనిచేసిన, ఏ పాఠశాలలో పని చేసిన ఆయన విభిన్న శైలి తో విద్యార్థులకు విద్య బోధన చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతాడని అన్నారు. సార్ మరిన్ని అవార్డులు అందుకోవాలని, ఉన్నత పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. సన్మాన గ్రహీత భరత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తన బాధ్యతను మరింత పెంచింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధన ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు రేగళ్ల వినయ్, రావి శ్రీనివాస్, నాగుల రాజేందర్, ఓల్లాల శ్రీధర్, మార్పాక చంద్ర శేఖర్, పెంద్రి సుధాకర్ రెడ్డి, పెండ్యాల రాజేశ్వర్, కుక్కడపు రాము, కుక్కడపు రేఖారాణి, పెద్దిరాజు నాగేందర్,అబ్బిడి సంపత్ రెడ్డి, కొమురవేల్లి శ్రీధర్, ఉమారాణి, కౌసల్యా, నగరాణి, మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కట్టుకున్న భార్యను కడతేర్చిన కసాయి

### పన్నూరులో పట్ట పగలు దారుణ హత్య



**మంథని సెప్టెంబర్ 14 (నినాదం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని వకీలుపల్లి లో ఆదివారం పట్ట పగలు జరిగిన దారుణ హత్య స్థానికులను కలిచివేసింది. స్థానికుల కథనం ప్రకారం.. పూసాల రమాదేవి (35) అనే మహిళను ఆమె భర్త పూసాల కృపాకర్ కత్తి తో దారుణంగా హత్య చేశాడు. ఘటనను గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా రామగిరి ఎస్ఐ శ్రీనివాస్ ఘటన స్థలానికి విచారణ చేపట్టారు. అనంతరం రమాదేవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు.దీంతో పోలీసులు అతడి కోసం ఆరా తీస్తున్నారు . కుటుంబ కలహాలే హత్యకు ప్రధాన కారణమని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. ఈ దారుణ ఘటనతో వకీలు పల్లి కాలనీలో తీవ్ర విషాదం నెలకొంది. రమాదేవి మరణవార్త తెలిసిన బంధువులు, గ్రామస్థులు కన్నీటి పర్యంతమయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ఘనంగా మిలాద్ ఉన్ నబి వేడుకలు



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (నినాదం):** వనపర్తి జిల్లా కేంద్రంలో ఆదివారం మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. కుల మతాలకతీతంగా ప్రజలు, నాయకులు ఈ ర్యాలీలో పాల్గొని మతసామరస్యాన్ని చాటారు. పట్టణంలోని గాంధీ నగర్ 19 వార్డులో నిర్వహించిన ర్యాలీలో మాజీ కౌన్సిలర్ చంద్రకళ ఎల్ఐసి కృష్ణ యాదవ్, బీఆర్ఎస్ సోషల్ మీడియా నాయకులు సునీల్ వాల్మీకి, ముస్లిం మైనార్టీ నాయకులు జమీర్, ఆఫ్రిద్, సాజిద్, వాజిద్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు మిలాద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలుపుకున్నారు

## యువతకు కాంగ్రెస్ పార్టీలో పెద్దపీట : ఎమ్మెల్సీ దండే విఠల్



**కాగజ్ నగర్ నినాదం :** కాగజ్ నగర్ పట్టణం లోని ఎమ్మెల్సీ నివాసంలో కాంగ్రెస్ పార్టీలో పట్టణానికి చెందిన మున్సిపల్ వార్డు నుండి యువకులు చేరికైనారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దండేవిఠల్ మాట్లాడుతూ మున్సిపల్ వార్డులో కానీ గ్రామపంచాయతీలో కానీ చురుగ్గా పనిచేసే యువకులకు కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందన్నారు రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో ఆయా వార్డులో గాని గ్రామపంచాయతీలో గాని అవగాహన ఉన్న చదువుకున్న వ్యక్తులకే పెద్ద పీట వేస్తామని అన్నారు ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై కాగజ్ నగర్ పట్టణాలోని ఓల్డ్ కాలనీకి చెందిన చిమ్మని రమేష్ ఆయన జన్మదిన సందర్భంగా ఈరోజు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకం ఉంచి నా జన్మదినాన్ని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ కుటుంబాలకి ఆహ్వానించడం నాకు ఎంతో చాలా సంతోషకరమని రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడానికి నా సహాయశక్తుల కృషి చేస్తానని రమేష్ తెలిపారు ఈ కార్యక్రమంలో తాజా మాజీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పొంగిన ప్రాణహిత... నీట మునిగిన పంటలు



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 14(నినాదం):** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహిత నది ఉప్పొంగింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్రలోని పలు ప్రాంతాలలో ప్రాజెక్టు ల గేట్లు ఎత్తివేయడంతో ప్రాణహితలోకి నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతోసిర్పూర్ నియోజకవర్గం లోనీ ప్రాణహిత పరివాహ ప్రాంతంలోని పంటలు నీట మునిగాయి. అదేవిధంగా సిర్పూర్(టి) మండలంలోని వెంకట్రావ్ పేట్ వంతెనపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. ప్రాణహిత, వార్ధా నదులు ఉప్పొంగడంతో నదీ పరివాహక ప్రాంతాల్లోని పంటలు నీటమునిగాయి. నెల వ్యవధిలో వరుసగా వరద నీరు చేలల్లో కి చేరడంతో తీవ్రంగా నష్టపోయినట్టు రైతులు తెలిపారు. ఈ నదుల పరివాహ ప్రాంతంలో దాదాపు 10 గ్రామాల రైతులకు చెందిన వందల ఎకరాలు నీటిలో మునిగి పంటలు నష్టపోయారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే సర్వే చేసి తమకు న్యాయం చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



# ఓ యువతా మేలుకో... మాదకద్రవ్యాన్ని మానుకో

### యువత పెడదారులు పట్టకూడదు

### మాదక ద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన ర్యాలీకి అందరూ తరలి రండి

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 14(నినాదం):** పెద్దపల్లి నియోజకవర్గ కేంద్రంలో మంగళ వారం రోజున మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవగాహనను కల్పిస్తూపెద్దపల్లియూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్దపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి మొదలై జెండా చౌరస్తా మీదుగా స్థానిక ఎం.బి గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నామని, దానికి అనుగుణంగా ముందస్తుగా మాదకద్రవ్యా ల వ్యతిరేకత పై అవగాహన ర్యాలీ కరపత్రాన్ని ఆ దివారం సాయంత్రం పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మం డలం శివపల్లి గ్రామంలోని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నివాసంలో యూత్ కాంగ్రెస్ జిల్లా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకుల తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ,దేశంలో ఉన్న యువత పెడదారులు పట్టకుండా మాదకద్రవ్యానికి దూరంగా ఉం డాలని అన్నారు. మాదకద్రవ్యరహిత సమాజాన్ని మనమందరం కలిసి నిర్మిద్దామని అలాగే తెలం గాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ఇతరత్ర మాదకద్రవ్యాలపై ఉక్కు పాదం మోపి పటిష్టమైన కార్యచరణను చేపడు తున్నారని తెలిపారు. పెద్దపల్లి యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల వ్యతిరేకత పై అవ గాహనను కల్పిస్తూ ర్యాలీ నిర్వహించి యువత ను మేల్కొలిపే చర్యలు అభినందనీయమని అ న్నారు. మంగళవారం నిర్వహించే ఈ ర్యాలీ లో అధిక సంఖ్యలో యువత ప్రజలందరూ పాల్గొని చక్కని సందేశాన్ని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంకూరి అవినాష్, పెద్దపల్లి నియోజ కవర్గ అధ్యక్షులు ముత్యాల నరేష్, మండల అధ్యక్షులు ఒజె అజయ్, రాహుల్, జడల రాజు, సోన్నాయి టికం శివరామకృష్ణ, కోలిపాక శ్రవణ్, తిరుమలేశ్, రాకేష్, మాజీ కౌన్సిలర్ నూగిల్లా మల్లయ్య, యూ త్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఎంపీకి కృతజ్ఞతలు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (కాటారం) (నినాదం):** పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ప్రత్యేక శ్రద్ధ తీసుకుని మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ కల్పించగలిగారని గడ్డం యూవసేన కాటారం మండల అధ్యక్షుడు జాగిరి నరేష్ గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఎంపీ వంశీకృష్ణ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇది మంచిర్యాల ప్రాంత ప్రజలకు చారిత్రాత్మకమైన, అత్యంత అవసరమైన సౌకర్యంగా నిలుస్తుందన్నారు. వివేక్ వెంకటస్వామి ఎంపీగా ఉన్న సమయంలో, తెలంగాణ ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించాలన్న దృఢ సంకల్పంతో అనేక కొత్త రైలు ప్రారంభం అయ్యేలా కృషి చేశారన్నారు. కొత్త రైలు సేవలు, కొత్త స్టాపులు కల్పించడం ద్వారా ప్రజల రోజువారీ ప్రయాణం మరింత సులభతరం అయ్యిందన్నారు. వివేక్ ప్రారంభించిన రైల్వే అభివృద్ధి యాత్రను వంశీ మరింత ముందుకు తీసుకెళుతూ, ప్రాంతీయ అభివృద్ధి పట్ల తమ అంకితభావాన్ని మరోసారి రుజువు చేశారని తెలిపారు. నేడు మంచిర్యాలలో తొలిసారిగా జరుగుతున్న వందే భారత్ రైలు హాల్టింగ్ కార్యక్రమానికి పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, మంత్రి డా. వివేక్ వెంకటస్వామి హాజరవుతున్నారని కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ చారిత్రాత్మక వేడుకను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## చేయూత వికలాంగుల పెన్షన్లు వెంటనే పెంచాలి: మేడి శంకర్ మాదిగ



**మునుగోడు సెప్టెంబర్ 14 (నినాదం):** మహా జననేత, వృద్ధుల,వితంతువుల, ఒంటరి మహిళల పెద్దదిక్కు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, పిలుపుమేరకు చేయూత పెన్షన్దారుల 2000 పెన్షన్ను 4000 కు పెంచాలని, వికలాంగుల పెన్షన్లు 4000 నుండి 6000 కు పెంచాలని, నరాలు చచ్చి బడిన కదలలేని వికలాంగులకు నెలకు 15000/- వేల పెన్షన్ ఇవ్వాలని ఆయన కోరారు. అలాగే ఇప్పటివరకు అర్హుల పెన్షన్ రానటువంటి వాళ్లకు కూడా వెంటనే పెన్షన్స్ మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ,15వ తేది సోమవారం జరిగే ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి, మునుగోడు నియోజకవర్గ కేంద్రం నుండి చేయూత పెన్షన్దారులు, వికలాంగులు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, ఎమ్మార్వో ఆఫీస్ ముట్టడి ని విజయవంతం చేయాలని, ఎం ఆర్ పి ఎస్ మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకులు దుబ్బ భాస్కర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు పందుల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు బోయపర్తి యాదయ్య మాదిగ, పట్టణ ప్రధాన కార్యదర్శి నరేష్ మాదిగ, మునుగోడు పట్టణ ఎస్సీ కొత్త కాలనీ వృద్ధులు, వితంతువులు, వికలాంగులు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు విఫలం




**మునుగోడు సెప్టెంబర్ 14 (నినాదం):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా స్థాయి విద్య వైజ్ఞానిక శిక్షణ తరగతులు మునుగోడు నియోజకవర్గం చండూర్ మండల పరిధిలోని శీలా అనసూయ ఫంక్షన్ హాల్ లో ప్రారంభం కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, టి పి టి ఎల్ రాష్ట్ర అధ్యక్షులు విజయకుమార్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులను మధ్యలో ఆపేసేందుకు కంకణం కట్టుకున్నాయని అన్నారు. విద్య రంగాన్ని, మతోన్మాద కాషాయి కరణ చేయడం కోసం. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని బలవంతంగా అన్ని రాష్ట్రాలపై రుద్దడం జరుగుతుందని, అన్నారు. విద్యారంగంలోకి మూఢ నమ్మకాలు మత విద్వేషా లు రెచ్చగొట్టే విధంగా, బిజెపి విద్యారంగంలో ఇలాంటి సంస్కరణలు తీసుకురావడం జరుగు తుందని ఆయన అన్నారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి. ములకలపల్లి రాములు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చున్న తర్వాత కనీసం తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని యమించలేదని, అసమర్ధ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ హాస్టల్లో ఉండే పేద మధ్య తరగతి విద్యార్థులకు గత 8 నెలలుగా, విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ చార్జీలు విడుదల చేయకుండా ఉన్నారని, అలాం టప్పుడు చార్జీలు విడుదల చేయకుండా ఉంటే పేద మధ్యతరగతి విద్యార్థులు ఆకలితో ఏ విధంగా విద్యను అభ్యసిస్తారో తెలంగాణ రాష్ట్రం లో ఉన్న మంత్రులు సమాధానం చెప్పాలని, ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఉన్న ఎమ్మెల్యేలు, మంత్రుల జీతాలు కనీసం ఒక నెల అయినా బకాయిలో ఉన్నాయ అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ కోసం ఈ నెల 15 నుంచి ప్రైవేట్ కళాశాల యజమాన్యం సమ్మెకు పోవడం కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థతకు నిదర్శనమని, ఆయన తెలిపారు. తక్షణమే విద్యారంగం సమస్య ల పరిష్కారం కోసం. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చేపట్టిన పోరాటాలలో, విద్యార్థులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారం నరేష్, కంభంపాటి శంకర్రావు, కమిటీ సభ్యులు సోషల్ మీడియా బాధ్యులు భరత్, కోర్ర సైదా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు సీతామాధవి



**మునుగోడు సెప్టెంబర్ 14 (నినాదం)**ములుగు నియోజకవర్గం.మర్రిగూడ ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న, కొండూరు గ్రామానికి చెందిన విద్యార్థిని సీతా మాధవి రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు కోచ్ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 35వ సబ్ జూనియర్ బాలికల టోర్నమెంట్ నిర్వహించామన్నారు. 25 నుండి 28 వరకు నిజామాబాద్ జిల్లా ముప్కల్ లో జరిగే టోర్నమెంట్ కు సీతామాధవి ప్రిపేర్ అవుతున్నట్లు ఆయన తెలిపారు. బాలికలు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించి మంచి విజయాలు సొంతం చేసుకోవాలని, నిరూపించారు. సీతా మాధవి. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో విజయం సాధించాలని, మనం ఆల్ ది బెస్ట్ చెబుదాం.తల్లిదండ్రులు జంగయ్య, పార్వతమ్మ, సంతోషం వ్యక్తం చేశారు.

## ప్రజా సేవే లక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 14 (నినాదం) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతి నిధులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పలు వినతులు, ఆహ్వానాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజ కవర్గ ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యతగా నియోజకవర్గంలోని ప్రజలందరికీ ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కూడా ప్రజా సంక్షేమమే పరమావధిగా పనిచేస్తామని ఎమ్మెల్యే వివరించారు.




# సిద్దిపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

**నాడు విజయ గాధల అభివృద్ధి పేటగా సిద్దిపేట**

**నేడు అర్ధంతరాంగ అభివృద్ధి ఆగిన సిద్దిపేట**

**సిద్దిపేట అభివృద్ధి పై జరుగుతున్న అక్కసు ఆందోళన గురి చేస్తుంది.**

**సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్టల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం) :** సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగి న జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్నారు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతు.. జర్నలిస్టు లకు కరోనా సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారని, జర్నలిస్టు లు బయటకు కనబడేంత లోపట ఉండ దని వారికి చాలా కష్టాలు ఉంటాయని అన్నారు.. ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టు లకు అన్ని విధాల సహాయం చేసామని, కరోనా సమయంలో నేను ఆరోగ్య శాఖ మంత్రి గా ఉండి అనేక మంది జర్నలిస్టులను కాపాడుకున్నామని గుర్తు చేశారు.. బి.ఆర్.ఎస్ అధికా రంలో ఉన్నప్పుడు మన సిద్దిపేట కు చాలా రాష్ట్రంల నుండి సిద్దిపేటను చూడడానికి వచ్చారని.. సిద్దిపేట దేశా నికి ఆదర్శం గా నిలుపుకున్నామని చెప్పారు.. సిద్దిపేట ఎన్నో రాష్ట్రాల వారు ఇక్కడి వచ్చి చూసి నేర్చుకొని వెళ్లారు.. సిద్దిపేట అభివృద్ధి పాఠం..ప్రగతి కి ప్రయోగ శాల అని మెచ్చుకున్నారన్నా రు.. భారతదేశంలో ని చాలా మంది ఇతర దేశాల వారు ఇబ్రహింపూర్ గ్రామానికి కు వచ్చి చూసారన్నారు.. భారతదేశంలో ఉండే బ్రిటిష్ అంబాసి డర్ వచ్చి చెత్త కాంపోస్ట్ తయారి విధా నాన్ని చూశారని ఎంతో మంది సిద్దిపేట భేష్...!! అన్నారు.. అయిల్ ఫామ్ తోటలు అంటే తెలియని వారికి అ పంటను పరిచయం చేసి అత్యదికంగా దిగుబడి వచ్చేలా చేసామని.. కానీ నాడు విజయ గాధల సిద్దిపేట ను మీరు ఎంతో అద్భుతం గా వ్రాసారు అలాంటి సిద్దిపేట నేడి అభివృద్ధి పనులు ఆగిపో యి వెక్కినరించే విధంగా మారిందని అభివృద్ధి ని అర్థంతరంగా ఆగిన సిద్దిపేట గా అయిందని ఆవేదన వ్యక్తం చేసారు. ఈరోజు చూస్తే అభివృద్ధి మొత్తం ఆగిపో యింది.అన్నారు సిద్దిపే టకు మంజూరు అయిన వెటర్నరీ కళా శాల ను కొడంగల్ కు తరలించుక పో యాడు.అన్నారు సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కొరకు నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్ధాంతరం గా అపారన్నారు.. చిన్నకోడుర్ ఫోర్ లైన్ రోడ్ మధ్యలోనే అగిపోయినాయి. రెండు సంవత్సరాల లో అవుటర్ రింగ్ రోడ్డులో ఉండే గుంతలను కూడా పూడ్చలేదన్నా రు.. శిల్పా రామం శిలా పలకానికే పరిమితం అయిందన్నారు.. అ రోజు విజయాలను వార్తలుగా రాశారు ఇప్పుడు సిద్దిపేట అభివృద్ధి కష్టాల పై కూడా సిద్దిపేట జర్నలిస్ట్ లుగా బాధ్యత గా అలోచించండి. రెండు సంవత్సరాల లో ఒక్క రూపాయి కూడా రాలేదు.. ఒక్క పని కూడా జరగలేదన్నారు. పాతవి ఆపారు.. కొత్త పనులు ఒక్కటి తేలేదని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ , పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

## అబ్దుల్ అఖిల్ మృతి పట్ల ఈటెల దిగ్భ్రాంతి

**నేడు చల్లూరుకు ఈటెల రాజేందర్ రాక**




**జమ్మికుంట, సెప్టెంబర్ 14 (నినాదం) :** వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు అబ్దుల్ అఖిల్ ఆదివారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో తనతోపాటు ఉన్నాడని ఆయన మరణం తీరని లోటు అని పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఈటల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం అబ్దుల్ అఖిల్ అంత్యక్రియలకు ఈటల రాజేందర్ హాజరు అవుతారని ఆయన కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపారు.

# వైద్యశాల సీల్ ఓపెన్ చేసినందుకు రూ. 5లక్షలు ఫైన్

**రూల్స్ బ్రేక్ చేసి డాక్టర్, బిల్డింగ్ ఓనర్ కలిసి సీజ్ ఓపెన్ చేసిన వైనం.**



**చేవెళ్ల సెప్టెంబర్ 14(నినాదం):** అధికారులు సీజ్ చేసిన ప్రజా వైద్యశాల (నర్సింగ్ హెూమ్ ) ను రూల్స్ బ్రేక్ చేసి డాక్టర్. విజయ్ బిల్డింగ్ ఓనర్ మల్గారి వెంకటేశ్వర్ రెడ్డి అలియాస్ మల్గారి రమణారెడ్డి తో కొల్యూటై సీజ్ ఓపెన్ చేసినందుకు క్లినికల్ ఎస్టాబ్లెస్మెంట్ యాక్ట్ 2010 ప్రకారం రూ. 5లక్షలు పెనాల్టీ విధించారు. జిల్లా వైద్యాధికారుల ఆదేశాల మేరకు ఈ ఫైన్ విధించామని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ప్రకటన విడుదల చేశారు. మే 29న ఆపరేషన్ వికటించి కేసనం గ్రామానికి చెందిన కళ్లెంల నర్సింలు చనిపోయారని కుమారుడు కళ్లెంలో శ్రీకాంత్ స్థానిక పిఎస్ లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. జిల్లా వైద్యాధికారులు మే 30న ప్రజా వైద్య శాలను సీజ్ చేశారు. అయితే డాక్టర్ విజయ్ బిల్డింగ్ ఓనర్ మల్కారి వెంకటేశ్వర్ రెడ్డి అలియాస్ రమణారెడ్డితో కలిసి సీజ్ ఓపెన్ చేసి ప్రజా వైద్యశాలను ఇల్లీగల్ గా రన్ చేస్తున్న విషయాన్ని దేశ్ముఖ శేషవరావు తండ్రి రఘునాథరావు 22ఆగష్టు 2025న జిల్లా వైద్యాధికారికి ఫిర్యాదు చేశారు. అధికారులు సెప్టెంబర్ 9న ప్రజా వైద్యశాలను రెండవ సారి సీజ్ చేశారు. ప్రజారోగ్యంతో ఆటలాడుతూ రూల్స్ బ్రేక్ చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. అయితే బిల్డింగ్ ఓనర్ చేవెళ్ల మాజీ ఎంపీపీ మల్గా రి విజయలక్ష్మి వెంకటేశ్వర్ రెడ్డి కావడంతో స్థానికంగా చర్చనీ అంశంగా మారింది.



## జాతీయ లోక్ అదాలత్ విజయవంతం

**పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్**



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ విజయవంతంగా ముగి సింది. ఈ లోక్ అదాలత్‌లో మొత్తం 3130 కేసులు పరిష్కారమయ్యాయని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, ఐపీఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరి ష్కారమైన కేసుల్లో పెండింగ్‌లో ఉన్న 568 కేసులతో పాటు, 210 ఈ పెట్టి కేసులను, 2149 డ్రంక్ అండ్ డ్రైవ్ ఇతర మోటార్ వెహికల్ చట్ట ఉల్లంఘన కేసులను పరిష్కరించారు., సైబర్ నేరాల కు సంబంధించిన కేసుల్లో బాధితుల ఖాతాల్లో నిలిపివేసిన రూ. 25,79,883ను 103 కేసుల ద్వారా బాధితులకు కోర్టుల సమక్షంలో తిరిగి ఇప్పించడం జరిగిందని కమిషనర్ వివరిం చారు. ఈ లోక్ అదాలత్ నిర్వహణలో సహకరించిన న్యాయమూ ర్తులకు , పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు , న్యాయవాదులకు, కోర్టు సిబ్బందికి, ప్రజలకు, కక్షిదారులకు కమీషనర్ కృతజ్ఞతలు తెలిపారు.

## క్రీడలకు నిలయంగా మారిన కరీంనగర్

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్, సెప్టెంబర్ 14(నినాదం) :** సౌత్ ఇండియా కరాటే ఓపెన్ ఛాంపియన్షిప్ పోటీలను నేడు కరీంనగర్ పట్టణం లోని రేకుర్తి లో గల సాయి లక్ష్మి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కరీంనగర్ అన్ని క్రీడలకు నిలయంగా మారిందన్నారు . పిల్లలు మొబైల్ లకు దూరంగా ఉండి క్రీడలకు దగ్గర అవడం ద్వారా వారిలో ఫిజికల్ ఫిట్నెస్ తో పాటు మెంటల్ ఫిటెన్స్ అద్భుతంగా ఉండి చదువుల్లో చక్కగా రాణిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా టోర్నమెంట్ నిర్వాహకులు ఆర్ ప్రసన్న కృష్ణను అభినందించారు. కార్యక్రమా నంతరం ఎమ్మెల్యే గంగులను టోర్నమెంట్ నిరాకులు ఘనంగా సన్మానిం చారు. ఈ టోర్నమెంట్ లో సుమారు 500 మంది క్రీడాకారులు వివిధ రాష్ట్రాల నుండి వచ్చి పాల్గొనానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎస్ కెఐ ఇండియా చీఫ్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మంతెన కిరణ్, సీనియర్ కరాటే మాస్టర్ వసంత్ కుమార్, గౌరు రాజిరెడ్డి,మొండయ్య, సురభి వేణుగోపాల్, మాదు గుల ప్రవీణ్, పెద్ది సందీప్, పెద్ది అనుదీప్, దేవేందర్,రాకేష్ వినోద్ లు పాల్గొన్నారు.

NINADAM CINEMA


## మా ప్రేమ అప్పటి నుంచే మొదలవుతుంది..

**అనన్య పాండే**



బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్య పాండే బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఇండస్ట్రీని షేక్ చేస్తోంది. ఇటీవల 'కేసరి చాప్టర్-2' చిత్రంతో హిట్ అందుకుంది. ప్రస్తుతం అనన్య పాండే 'తు మేరీ మైన్ తేరా మైన్ తేరా తుమేరీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో కార్తీక్ ఆర్యన్‌ను జోడీగా నటిస్తోంది. సమీర్ విద్వాన్స్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ మూవీని ధర్మా ప్రొడక్షన్ బ్యానర్‌పై కరణ్ జోహార్, అదార్ పూనవల్లా నిర్మిస్తున్నారు. ఇందులో నీనా గుప్తా కీలక పాత్రలో కనిపించనుంది. ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ ఇటీవల పూర్తి చేయగా.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఈక్రమంలో.. తాజాగా, అనన్య పాండే ఇన్‌స్టాగ్రామ్ ద్వారా 'తు మేరీ మైన్ తేరా మైన్ తేరా తుమేరీ' అప్డేట్ ఇచ్చింది. ఈ సినిమా ఈ ఏడాది చివరి రోజున డిసెంబర్ 31న రాబోతున్నట్లు వెల్లడించింది. అలాగే కార్తీక్ ఆర్యన్‌తో ఉన్న ఫొటో షేర్ చేస్తూ.. "ఈ సంవత్సరం మీ చివరి రోజును మాతో గడిపేందుకు సిద్ధంగా ఉండండి. సంవత్సరం ముగుస్తోంది.. మా ప్రేమ మొదలవుతుంది. 'తు మేరీ మైన్ తేరా మైన్ తేరా తుమేరీ' 31-12-2025 మీ ముందుకు రాబోతుంది" అనే క్యాప్షన్ జత చేసింది. ఇందుకు సంబంధించిన పోస్ట్ నెట్టింట వైరల్ అవుతుండగా.. అది చూసిన నెటిజన్లు సూపర్ ఎగ్జైటెడ్.. బ్లాక్ బస్టర్ లోడింగ్ అని కామెంట్లు చేస్తున్నారు.

## 'ఓజీ' సినిమా బిగ్ అప్డేట్ ఇచ్చిన మేకర్స్..




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న సినిమా 'ఓజీ'. సుజిత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఈమూవీలో పవన్ కళ్యాణ్ సరసన ప్రియాంక అరుళ్ మోహన్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. ఇమ్రాన్ హాష్మీ, శ్రియా రెడ్డి, ప్రకాష్ రాజ్, అర్జున్ దాస్, షాన్ కక్కర్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నాడు. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న థియేటర్స్ విడుదల కాబోతుంది. దీంతో ప్రమోషన్స్ జోరు పెంచిన మూవీ మేకర్స్ వరుస అప్డేట్స్ ఇస్తూ అంచనాలను మరింత పెంచుతున్నారు. తాజాగా, 'ఓజీ' సినిమాకు సంబంధించిన అప్డేట్ ఇస్తూ చిత్రబృందం ఈ చిన్న క్లిప్‌ను షేర్ చేశారు. ఈ చిత్రానికి సంబంధించిన బ్లాక్ బస్టర్ సాంగ్ సెప్టెంబర్ 15న సాయంత్రం 4:50 గంటలకు రాబోతున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా ఓ రోడ్‌పై కారు వెళ్లగా.. వెంటనే రెండు గన్స్ పట్టుకుని ఉండగా.. అందులో బుల్లెట్లకు బదులుగా గులాభీ పువ్వులు ఉంటాయి. గన్స్ అండ్ రోజెస్‌తో అత్యంత క్రూరంగా, ప్రేమగా ఈ సాంగ్ ఉండబోతున్నట్లు చిత్రబృందం చెప్పకనే చెప్పింది. ఈ పోస్టర్ చూసిన నెటిజన్లు గూస్ బంప్స్‌ను తెప్పిస్తోందని కామెంట్లు పెడుతున్నారు.

## సుధీర్ బాబు 'జటాధర' సినిమా కోసం రంగంలోకి బాలీవుడ్ బ్యూటీ



టాలీవుడ్ హీరో సుధీర్ బాబు గత ఏడాది 'హరోం హర' సినిమాతో ప్రేక్షకులను అలరించారు. కానీ హిట్ అందుకోలేకపోయారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'జటాధర'. ఈ చిత్రానికి వెంకటేష్ కళ్యాణ్ అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహిస్తుండగా.. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పణలో రాబోతుంది. డివోషనల్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతుండగా.. ఇందులో బాలీవుడ్ స్టార్ బ్యూటీ సోనాక్షి సిన్హా హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే దివ్య ఖోస్లా, శిల్పా శిరోద్కర్ కీలక పాత్రలో నటిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే ఇందులోంచి వచ్చిన పోస్టర్స్, టీజర్, గ్లింప్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. తాజాగా, ఈ సినిమాకు సంబంధించిన ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ యంగ్ బ్యూటీ శ్రేయా శర్మ ఐటమ్ సాంగ్‌లో సుధీర్ బాబు సరసన చిందులేయబోతున్నట్లు సమాచారం. మూవీ మేకర్స్ శ్రేయాను సంప్రదించగా.. అందుకు ఆమె గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాక్. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన పోస్టులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.


## ఆ సమయంలో మానసికంగా దెబ్బతిన్నా..

**ఇలియానా ఎమోషనల్ కామెంట్స్**




గోవా బ్యూటీ ఇలియానా ఒకప్పుడు స్టార్ హీరోల సరసన నటించి ఇండస్ట్రీని షేక్ చేసింది. 'పోకిరి'తో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న ఆమె తెలుగు, హిందీ చిత్రాల్లో నటించి తన అందం, అభినయంతో ఊహించని ఫేమ్ తెచ్చుకుని కొద్ది కాలంపాటు స్టార్ హీరోయిన్‌గా రాణించింది. ఇక కెరీర్ పీక్స్‌లో ఉండగానే..అమెరికా నటుడు మైఖేల్ డోలన్‌ను సీక్రెట్‌గా పెళ్లి చేసుకుంది. ఈ విషయాన్ని రహస్యంగా ఉంచిన ఆమె తన మొదటి బిడ్డకు 2023లో జన్మనిచ్చి అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. ఈక్రమంలోనే అంతా తన భర్త గురించి ప్రశ్నించడంతో అతని ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసి అధికారికంగా ప్రకటించింది. ఇక మొదటి బిడ్డ పుట్టిన తర్వాత నుంచి సినిమాలకు దూరంగా ఉంటుంది. సోషల్ మీడియాలో మాత్రం ఫుల్ యాక్టివ్‌గా ఉంటూ తన జీవితానికి సంబంధించిన విషయాలు ప్రేక్షకులతో పంచుకుంటుంది. ఇక ఇటీవల ఇలియానా తను రెండో సారి తల్లి కాబోతున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది జూలైలో రెండో బిడ్డను కూడా కనేసింది. ప్రస్తుతం పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ నిత్యం వార్తల్లో నిలుస్తోంది. సినిమాల్లోకి రీఎంట్రీ ఇవ్వడంపై, తనకు ప్రసవం సమయంలో ఎదురైన సందర్భాలను పంచుకుంటుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో భాగంగా ఇలియానా ఎమోషనల్ కామెంట్స్ చేసింది. "మొదటి సారి బిడ్డకు జన్మనిచ్చిన సమయంలో చాలా జాగ్రత్తగా చూసుకున్నాను. అలాగే ఒంటరిగా బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడుకున్నాను. కానీ రెండోసారి కేవలం బిడ్డనే కాదు.. నాతో పాటు మరో ఇద్దరు చిన్న పిల్లల బాధ్యత నాదే. ఇలాంటి సందర్భాల్లో మనం శారీరకంగా.. బలాన్ని తిరిగి పొందడానికి ప్రయత్నించాలి. ఆ సమయంలో మానసికంగా పూర్తిగా గందరగోళంగా అనిపించింది.

## 'మిరాయ్' సినిమాలో మనోజ్ నటన చూసి : ఆర్జీవీ షాకింగ్ ట్వీట్



టాలీవుడ్ యంగ్ హీరో తేజ సజ్జా కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్‌లో వచ్చిన లేటెస్ట్ మూవీ 'మిరాయ్' పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజ విశ్వప్రసాద్ నిర్మించిన ఈ చిత్రంలో మంచు మనోజ్, శ్రియా శరణ్ కీలక పాత్రలో కనిపించారు. ఈ సినిమాలో తేజ సజ్జా సరసన రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. 'మిరాయ్' మూవీ పాన్ ఇండియా రేంజ్‌లో సెప్టెంబర్ 12న థియేటర్స్‌లో విడుదలై బ్లాక్ బస్టర్ హిట్ టాక్‌తో దూసుకుపోతోంది. అంతేకాకుండా భారీ కలెక్షన్లు రాబడుతూ రికార్డులు క్రియేట్ చేస్తోంది. ఈ నేపథ్యంలో.. ఆర్జీవీ ఓ పోస్ట్ పెట్టారు. చూసిన తర్వాత, చివరిసారిగా ఇంత గ్రాండ్ గా ఎప్పుడు అనిపించిందో నాకు గుర్తులేదు, 400 కోట్లకు పైగా ఖర్చు చేసిన సినిమాల్లో కూడా ఇంతలా చూపించలేదు. మనోజ్ నిన్ను విలన్ గా మిస్ కాస్ట్ చేశారని అనుకున్నాను. నీ అద్భుతమైన నటన చూసి నన్ను నేను చెంపదెబ్బ కొట్టుకున్నాను. తేజ సజ్జా నువ్వు ఇంత పెద్ద ఎత్తున యాక్షన్ చేయడానికి చాలా చిన్నవాడివిగా కనిపిస్తావేమో అనుకున్నాను. విజువల్స్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్, స్క్రీన్ ప్లే నిర్మాణం చాలా బాగుంది. మిరాయ్ విజయం అంటే అది నువ్వు కన్న అద్భుతమైన కలలా అనిపిస్తోంది. ఇది హీరోయిజంతో కలిపిన దృశ్య రంగులో చల్లబడిన పురాణం. ఇది దాని ఆశయాన్ని ముఖ్యంగా దాని అద్భుతమైన కథన వాస్తవికతలో సాధిస్తుంది. అన్ని విభాగాలపై మీకు ఉన్న పట్టుకు ధన్యవాదాలు కార్తీక్. విశ్వప్రసాద్ సినిమా కుటుంబ నేపథ్యం నుండి రాకపోయినా, మీ వ్యక్తిగత అభిరుచి అటువంటి ప్రాజెక్ట్‌ను పెంచి, పరిశ్రమ నిపుణుల హెచ్చరికలన్నింటినీ ఉల్లంఘించారు. మీరు మీపై నమ్మకం ఉంచారని నిరూపించారు. ఒక చిత్ర బృందం సినిమా చేసేది లాభం గురించి మాత్రమే కాదు, జీవితాంతం గుర్తుండిపోయే జ్ఞాపకాలను సృష్టించడానికి కూడా అని నేను నమ్ముతున్నాను.

## అభిమాని టాలెంట్‌కు ఫిదా అయిపోయిన రాఘవ లారెన్స్..



తమిళ హీరో, కొరియోగ్రాఫర్ రాఘవ లారెన్స్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఓ వైపు హీరోగానే కాకుండా సేవా కార్యక్రమాలతో దేవుడిలా మారిపోతున్నాడు. నటనతో ప్రేక్షకుల హృదయాలు గెలుచుకోవడంతో పాటు తన సామాజిక కార్యక్రమాలతో ఎంతోమంది ప్రశంసలు పొందుతూ రియల్ హీరో అనిపించుకుంటున్నాడు. చారిటబుల్ ట్రస్ట్ తో పాటు ఎంతోమంది స్టూడెంట్స్‌కు అండగా నిలుస్తున్నాడు. ఇటీవల తన సొంత ఇంటిని పాఠశాలగా మార్చి అందె ఇంట్లోకి వెళ్లి గొప్ప మనసు చాటుకున్నాడు. తాజాగా, ఓ అభిమాని టాలెంట్ చూసి ఫిదా అయిపోయిన రాఘవ తనపై నోట్ల వర్షం కురిపించాడు. తన డ్యాన్స్‌తో మెప్పించిన వ్యక్తిని ఆకాశానికెత్తేశాడు. ఓ వీడియోను షేర్ చేస్తూ "అందరికీ హాయ్.. నా దివ్యాంగుల అబ్బాయిలతో నేను ఇప్పటివరకు పంచుకున్న అద్భుతమైన ప్రయాణం మీ అందరికీ తెలుసు.ల నేను నృత్యకారుడిగా ఉన్న రోజుల్లో, ప్రేక్షకులు తరచుగా రూ . 1 నోట్స్‌ను పిన్ చేసి, వాటిని నాపై దండలుగా ఉంచేవారు. ఇది కృతజ్ఞతా చిహ్నంగా ఉండేది. నా అబ్బాయిల కోసం అదే ఆనందాన్ని తిరిగి సృష్టించాలనుకున్నాను. ఆశ్చర్యకరంగా, నేను వారి ప్రతిభకు ప్రశంస చిహ్నంగా మాత్రమే కాకుండా, వారిని ప్రోత్సహించడానికి కూడా నోట్స్‌తో వారిపై వర్షం కురిపించాను. మీ ఈవెంట్‌లు లేదా ఫంక్షన్లలో ప్రదర్శన ఇవ్వడానికి వారికి అవకాశం ఇవ్వాలని నేను మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. వారి ప్రదర్శన దీన్ని చూసే ప్రతి ఒక్కరినీ ప్రేరేపిస్తుందని, ఆనందాన్ని కలిగిస్తుందని నేను ఖచ్చితంగా అనుకుంటున్నాను. నా అబ్బాయిలతో నేను పంచుకునే బంధం నిజంగా ప్రత్యేకమైనది. ఇది ఎల్లప్పుడూ నా హృదయంలో ఒక ముఖ్యమైన స్థానాన్ని కలిగి ఉంటుంది" అని రాసుకొచ్చాడు. ఇక ఈ పోస్ట్ చూసిన నెటిజన్లు షాక్ అవుతూ లారెన్స్‌ను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787